


న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 21 | సంచిక : 60 వెల : 4 బుధవారం 25 ఫిబ్రవరి 2026 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

## 5 నిముషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం

**అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి**

**పకడ్బందీగా పరీక్షల నిర్వహణ**

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్**



**హైదరాబాద్,ఫిబ్రవరి24:** రాష్ట్రంలో జరుగనున్న ఇంటర్ మీడియట్, ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రరీక్ష ప్రారంభం తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు అనుమతినిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పీ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ,

మిగతా2లో...



## సిఎం రేవంత్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

**ఆరోగ్య, బీమా పథకాలపై హర్షం**

**సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు**

**హైదరాబాద్,ఫిబ్రవరి24 :** ఉద్యోగులకు ప్రమాద బీమా, ఆరోగ్య పథకాలను ప్రకటించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇనర్ణయం తమకెంతో భరోసా నింపిందని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో టీజీవో, టీఎన్జీవో, రెవెన్యూ, ఉపాధ్యాయ, పెన్షనర్ల తదితర సంఘాల నాయకులు, ఉద్యోగులు కలిసారు. తమ చిరకాల వాంఛను నెరవేర్చారంటూ ముఖ్యమంత్రికి ఉద్యోగ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని ప్రశంసలు

మిగతా2లో...

## జిహెచ్ఎంసిలోనూ పాగా వేస్తాం

**- ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకు వెళతాం**

**- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి**



**హైదరాబాద్,ఫిబ్రవరి24 :** జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళతామని అన్నారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతోనే కరీంనగర్‌లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పాతబస్తీలోని భాగ్యలక్ష్మి ఆలయం వద్ద మొక్కులు తీర్చుకునేందుకే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి ఆలయానికి వచ్చినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భాగ్యలక్ష్మి ఆలయం ఎంతో పవర్‌ఫుల్ అని, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో ఈ ఆలయాన్నీ గో÷–డలెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మి అమ్మవారు రక్షణగా నిలుస్తున్నారని

మిగతా2లో...

## భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

**అమెరికాకు తలొగ్గిన ప్రధాని మోదీ**

**మరోమారు విమర్శలు గుప్పించిన రాహుల్**



**భోపాల్,ఫిబ్రవరి24 :** భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారం

మిగతా2లో...

## మీ అరచాకాలను ఇక సహించేది లేదు

**- మా నేతలను జైలులో పెడితే భయపడబోం**

**- నీకూ అదే గతి పట్టక తప్పదు రేవంత్**

**- బాల్క సుమన్‌ను జైలులో పరామర్శించిన కెటిఆర్**



**ఆదిలాబాద్,ఫిబ్రవరి24 :** ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోమని కేటీఆర్ చెప్పారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో

మిగతా2లో...

## త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

● ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి నడిపించాలన్నదే మా అజెండా ● తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ - ప్యూర్ - రేర్' ● 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు




**హైదరాబాద్,ఫిబ్రవరి24 :** తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో.. త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని మరింత పరుగులు పెట్టించేలా, పెట్టుబడిదారులకు పూర్తి స్థాయిలో భరోసా కల్పించేలా,

మిగతా2లో...

## మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

**డిజిపి ఎదుట లొంగిన ప్రధాన నేతలు**

**లొంగిన వారిలో దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, జగన్, గంగన్న**

**40 ఏళ్ల అజ్ఞాతానికి వీడ్కోలు పలికిన మావోలు**

**వారిపై ఉన్న రివార్డును అందిస్తామన్న డిజిపి**

**కేవలం ఇక 11 మంది మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని వెల్లడి**




**హైదరాబాద్,ఫిబ్రవరి24 :** తెలంగాణలో నలుగురు మావోయిస్టు అగ్రనేతలు మంగళవారం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా లొంగిపోయారు. వీరిలో పొలిట్ బ్యూరో సభ్యుడు (పీబీఎం) తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ అలియాస్ కుమ్మ దాదా, సెంట్రల్ కమిటీ సభ్యుడు (సీసీఎం) మల్లారాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్ అలియాస్ రంగారం, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్‌సీఎం) నూనె నరసింహా రెడ్డి అలియాస్ గంగన్న అలియాస్ రన్నా దాదా ఉన్నారు. 40 ఏళ్లకు పైగా అజ్ఞాతంలో పనిచేసిన

మిగతా2లో...

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

**భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు**

**పరీక్షా కేంద్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు**



**హైదరాబాద్,ఫిబ్రవరి24 :** ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25, బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 1495పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఫస్టియర్‌లో 489126 మంది, సెకండియర్‌లో 507949 మంది కలిపి మొత్తం 997075 మంది పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థుల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని పేర్కొన్నారు.

## కేరళ..ఇక నుంచి కేరళం

**- కేంద్ర కేబినేట్ తీర్మానం**




**కేరళ,ఫిబ్రవరి24 :** కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మారుస్తూ కేంద్ర క్యాబినెట్ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇకపై రాష్ట్రాన్ని 'కేరళం' అని పిలిచేలా సంబంధిత బిల్లుకు కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మలయాళీ రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాజా నిర్ణయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. తమ రాష్ట్రం పేరును మార్చాలనే ప్రతిపాదనలు మలయాళీ ప్రజల నుంచి ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. కేరళను మలయాళంలో 'కేరళం' అని పిలుస్తారని.. ఆ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ 2023లో ప్రవేశపెట్టిన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం

మిగతా2లో...

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# 5 నిముషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ , ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, ఈ పరీక్షల నిర్వహణలో ఏవిధమైన అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈసారి పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని , గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై మరింత విజిలెన్స్ గా ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్‌ల సౌకర్యాలు కల్పించడంతో పాటు సి.సి టీవీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రంలో ఒక ఏ.ఎన్.ఎం , ఫస్ట్ ఎయిడ్ కిట్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకూడదని అన్ని కేంద్రాలలో బెంచీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యా శాఖ అధికారులు కాకుండా ఇతర శాఖల అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఈ సారి ఇంటర్ పరీక్షలకు 4,89,055 మంది ఫస్ట్ ఇయర్ కు 4,53,832 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ కు హాజరవుతున్నారని అదేవిధంగా 5,28,239 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు ఇతర ఎలక్ట్రానిక్‌గాజడెట్‌లను అనుమతించడం లేదని కేవలం పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్‌కు మాత్రమే ఎమ్జర్గ÷న్సీ పరిస్థితులలో ఉపయోగించడానికి సెల్ ఫోన్ ను అనుమతిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద మొదటి సారిగా క్లోక్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏపరీక్షా కేంద్రంలో నైనా ఏవిధమైన అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై కఠిన చర్యలు చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ప్రతీ పరీక్ష ప్రశ్న పత్రానికి ప్రత్యేకంగా ఖి.ఖీ కోడ్, సీరియల్ నెంబర్ ఉంటుందని పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేయాలని స్పష్టం చేసారు. మొదటి సారిగా విద్యార్థుల హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా పంపడమే కాకుండా వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్లను ఆదేశించారు.

# మీ అరచాకాలను ఇక సహించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు. కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 22 చోట్లకుగానూ 14 స్థానాల్లో గెలుపుతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో మాత్రమే గెలిచినా అధికార దాహంతో ప్రజాతీర్పును అపహాస్యం చేసింది. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారులు వారికి తొత్తులుగా మారి ప్రజాతీర్పును ఎగతాళి చేశారు' అని మండిపడ్డారు. 'మరికొన్ని మున్సిపాలిటీల లోనూ ఇదే రీతిన వ్యవహరించారు. మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి స్పందించలేదు. దేశ చరిత్రలో ఇంత ఘోరమైన రాజకీయం లేదు. బాల్క సుమన్‌ను ఇక్కడ జైలులో ఉంచి వారి డ్యూటీకి ఆటంకం కలిగించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులను బూతులు తిట్టినా కేసు పెట్టలేదు. బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను తిట్టినా కేసులు పెట్టలేదు. అధికార పార్టీ ప్రజాతీర్పును అపహాస్యం చేస్తుంటే.. ప్రశ్నించిన మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. మూడు కోట్ల ఆఫర్ ఇచ్చినా మా కౌన్సిలర్లు లొంగలేదు. సీపీఐ కౌన్సిలర్లు సైతం నిబద్ధతతో ఉన్నారు. పొత్తుధర్మాన్ని పాటిస్తున్నారని కేటీఆర్ చెప్పారు. 'బాల్క సుమన్‌ను జైలులో పెట్టారు. ఆయనకు జైలు కొత్త కాదు. ఆరు నెలలు వివిధ సందర్భాల్లో జైలులో ఉన్నారు. జైలులో పెడితే భయపడతారనుకుంటే పొరపాటే. రేవంత్ రెడ్డికి మళ్ళీ చిప్పకూడు తినే సమయం వస్తుంది. పోలీసులను బూతులు తిడితే కేసులు పెట్టని డీజీపీ బీఆర్ఎస్ నేతలపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తిరిగి రాష్ట్రంలో గులాబి జెండా ఎగురుతుంది.

# త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

(మొదటి పేజీ తరువాయి)

ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అందరితో చర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫ్యాప్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విజన్ 2047' ను రూపొందించిందన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణను, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి 'క్యూర్ - ప్యూర్ - రేర్' అనే త్రిముఖ వ్యూహానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నామ న్నారు. నగరం నుంచి గ్రామం వరకు ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ అజెండా అని స్పష్టం చేశారు.

# మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

ఈ అగ్రనేతలు లొంగుబాటు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయినట్లు పోలీసులు ప్రకటించారు. ఈ నలుగురి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీలో అగ్రస్థాయి బాధ్యతలు నిర్వహించిన ఇద్దరు కీలక నేతలు జనజీవన స్రవంతిలోకి వచ్చినట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందిన ఇంకా 11 మంది అజ్ఞాతంలో ఉన్నారని అన్నారు. వారు కూడా త్వరలో జనజీవనంలోకి రావాలని డీజీపీ కోరారు. ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి అడవుల్లో లేరని, బయట ఎక్కడో షెల్టర్ తీసుకున్నట్లు గుర్తించామన్నారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీపై రూ.25 లక్షలు, మల్లారాజి రెడ్డిపై రూ.25 లక్షలు, బడే చొక్కారావు, నూనె నరసింహా రెడ్డిలపై రూ.20 లక్షల చొప్పున నగదు రివార్డు మొత్తాన్ని వారికి అందజేస్తామని ప్రకటించారు. 2019లో తెలంగాణలో మావోయిస్టులు రిక్రూట్‌మెంట్ జరిగిందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. 1982లో సీపీఐ (ఎంఎల్) పీపుల్స్ వార్‌లో చేరిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ దండకారణ్యంలో ఆయుధ దళ కార్యకలాపాలు నిర్వహించారు. 1984-89 మధ్య సిరోంచా, పెరిమిలి ప్రాంతాల్లో దళ కమాండర్‌గా పనిచేశారు. 1989లో డివిజనల్ కమిటీ సభ్యుడిగా, 2001లో సెంట్రల్ కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా, 2017లో సీఎంసీ ఇన్‌ఛార్జ్‌గా, తర్వాత పొలిట్ బ్యూరో సభ్యుడిగా(పీబీఎం) ఎదిగారు. 1970లలో ఉద్యమంలోకి వచ్చిన మల్లారాజి రెడ్డి..1980లలో డివిజనల్ కమిటీ, రాష్ట్ర కమిటీ స్థాయికి ఎదిగారు. 1990లో సీసీఎంగా నియమితులయ్యారు. మహారాష్ట్ర, దండకారణ్య ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2007లో పీబీ సభ్యత్వం, 2010-16 మధ్య ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దు స్పెషల్ జోనల్ కమిటీ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. 1996లో ఆర్ఎస్‌యూ ద్వారా పార్టీలో చేరి 1999-2000లో ఏటూరునాగారం-మహాదేవపూర్ ప్రాంతాల్లో పార్టీ సభ్యుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ, ఇతర ప్రాంతీయ కమిటీలలో కీలక బాధ్యతలు చేపట్టారు. నూనె నరసింహా రెడ్డి కూడా రాష్ట్ర కమిటీ స్థాయిలో కీలక పాత్ర పోషించారు. మావోయిస్టు అగ్రనేతలు నలుగురు నేడు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయిన సంగతి తెలిసిందే. దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి(పొలిట్ బ్యూరో కమిటీ మెంబెర్).. మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ (సెంట్రమ్ కమిటీ మెంబెర్).. బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్(తెలంగాణ స్టేట్ సెక్రటరీ).. నూనె నరసింహారెడ్డి అలియాస్ గంగన్న సన్ను దాదా (స్టేట్ కమిటీ మెంబర్) పోలీసుల ముందు లొంగిపోయారు. పోలీసులు ఈ నలుగురినీ మంగళవారం మీడియా ముందుకు తీసుకువచ్చారు.

# శశికళ కొత్త పార్టీ ప్రారంభం.. పేరును త్వరలో ప్రకటిస్తానని వెల్లడి

**చెన్నై,ఫిబ్రవరి24:** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత జయలలిత సన్నిహితురాలు, అన్నాడీఎంకే బహిష్కృత నేత శశికళ కీలక ప్రకటన చేశారు. తమిళనాట కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. జయలలిత జయంతి సందర్భంగా రామనాథపురంలో మంగళవారంనాడు జరిగిన కార్యక్రమంలో కొత్త పార్టీ ప్రకటన చేశారు. కొత్త రాజకీయ చరిత్రను మనం చూడబోతున్నామని, కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ద్రవిడ ఉద్యమం స్ఫూర్తితో అన్నాదురై, పురట్చి తలైవర్ ఎంజీఆర్, పురట్చి తలైవి అమ్మ అడుగుజాడల్లో పార్టీని ముందుకు తీసుకువెళ్తామని చెప్పారు. పేదలు, బడుగు వర్గాలు, సామాన్య ప్రజానీకం కోసం పార్టీ పాటుపడుతుందని, శత్రువులు, ద్రోహులను ఏరివేస్తామని శశికళ తెలిపారు. పార్టీ జెండాను ఈ సందర్భంగా శశికళ ఆవిష్కరించారు. నలుపు, తెలుపు, ఎరుపు రంగులు కలిగి, అన్నాదురై, ఎంజీఆర్, జయలలిత చిత్తరువులతో ఈ జెండా రూపొందింది. పార్టీ పేరును త్వరలోనే ప్రకటిస్తామని శశికళ తెలిపారు. 2016లో జయలలిత మరణాంతరం జరిగిన సంఘటనలను శశికళ గుర్తుచేసుకుంటూ, అప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా తనను ముఖ్యమంత్రి కావాలని కోరారని చెప్పారు. 'చిన్నమ్మా... మీరు తప్పనిసరిగా ముఖ్యమంత్రి కావాలి అని వాళ్లంతా నాతో అన్నారు' అని తెలిపారు. అయితే ఆ సమయంలో తాను వ్యక్తిగత పనులు ఉండటంతో అందుకు నిరాకరించానని, ఓ పన్నీరు సెల్వం ముఖ్యమంత్రిగా కొనసాగారని తెలిపారు. ఆ తదుపరి క్రమంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శశికళను అన్నాడీఎంకే పార్టీ నుంచి బహిష్కరించారు. కాగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది ప్రథమార్ధంలో జరగాల్సి ఉన్నాయి.

# హైదరాబాద్‌లో నకిలీ టీ పౌడర్ అమ్మకాలు

• తయారీదారును పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్,ఫిబ్రవరి24:**
హైదరాబాద్‌లో కల్తీ టీ పౌడర్ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. టాస్క్‌ఫోర్స్, వెస్ట్ జోన్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి నిందితుడైన ఫతేనగర్ నివాసి జగన్నాథ్ బిష్ణోయ్‌ను అరెస్ట్ చేశారు. కోకోపీట్, బెల్లం నీరు, సింథటిక్ ఫుడ్ కలర్స్‌తో కల్తీ టీ పొడిని జగన్నాథ్ తయారు చేస్తున్నాడు. ఒక కిలో టీ పౌడర్ తయారీ కోసం 50 గ్రా. కోకోపీట్ మిశ్రమం ఉపయోగిస్తున్నాడు. అలాగే సన్‌సెట్ ఎల్లో, టార్ట్రాజిన్ రంగులను వినియోగిస్తున్నాడు. దాడులకు పాల్పడిన పోలీసులు నిందితుడి వద్ద నుంచి 120 కిలోల కలర్ మిక్స్‌డ్ టీ పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు . అలాగే 30 కిలోల నేచురల్ టీ పౌడర్, 138 కిలోల కోకోపీట్ మిక్స్, 800 గ్రా. సన్‌సెట్ కలర్, 700 గ్రా. టార్ట్రాజిన్ స్వాధీనం చేసుకున్నారు. జగన్నాథ్ ఈ కల్తీ టీ పౌడర్‌ను స్థానిక టీ స్టాల్స్, డీలర్లకు అధిక ధరకు సరఫరా చేస్తున్నాడు.

# భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

(మొదటి పేజీ తరువాయి)

నాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు. 'వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది. పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణెళి గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించ కుండా మోదీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాలనుకున్నారంటూ అబద్దాలు చెప్పారు. దానికి బదులుగా అమెరికాతో డీల్‌కు రెడీగా ఉన్నట్టు ఆయన సూటిగా చెప్పి ఉండవచ్చు. మోదీ కళ్లలో భయం స్పష్టంగా కనిపించింది' అని రాహుల్ అన్నారు.అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో ఆదేశంతో ట్రేడ్ ఒప్పందాలను వదులుకోవాలని ఇతర దేశాలు నిర్ణయం తీసుకుంటే, మోదీ మాత్రం మౌనంగా ఉండిపోయారని రాహుల్ విమర్శించారు. 'ఇదే వేదిక నుంచి మోదీని సవాలు చేస్తున్నాను. డీల్‌పై అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున ఆ దేశంతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ట్రంప్ ఒత్తిడి కారణంగానే డీల్‌ను మోదీ రద్దు చేసుకున్నారు. భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశం. డాటా కూడా పెద్దదే. కానీ మోదీ మన డాటాను అమెరికాకు ఇచ్చేశారు. ఆయన మీద ఒత్తిడి లేకపోతే ఆ పని చేసేవారు కాదు. తన ప్రతిష్ట, రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు దేశాన్ని ఆయన అమ్మేశారు' అని మోదీపై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.

# కేరళ..ఇక నుంచి కేరళం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపింది. అయితే.. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు కొన్ని మార్పుల అనంతరం కేరళ అసెంబ్లీ మరోసారి ఆ తీర్మానాన్ని ఆమోదించింది. ఆ తర్వాత ఇది ఇన్నాళ్లూ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండగా.. ఎట్టకేలకు మంగళవారం గ్రీన్ సిగ్నల్ లభించింది. ఢిల్లీలో ఇటీవల ప్రారంభమైన నూతన 'సేవా తీర్థం' భవనంలో జరిగిన మొదటి క్యాబినెట్ సమావేశం ఇది. మొదటి తీర్మానాన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సమీక్షించిన అనంతరం.. కొన్ని సాంకేతిక మార్పులతో కేరళ అసెంబ్లీ రెండోసారి ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన ఆ రాష్ట్ర సీఎం పినరయి విజయన్.. రాజ్యాంగంలోని మూడో అధికరణ ప్రకారం.. ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చిన అన్ని భాషలలో 'కేరళం'గా సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్న సందర్భంలో ఆయన మాట్లాడుతూ.. మలయాళంలో రాష్ట్రాన్ని 'కేరళం' అని పిలుస్తారని, జాతీయ స్వాతంత్ర్య పోరాట సమయం నుంచి మలయాళం మాట్లాడే వర్గాల కోసం ఐక్య కేరళను ఏర్పాటు చేయాలనే డిమాండ్ బలంగా ఉద్భవించిందని అన్నారు.

# సిఎం రేవంత్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

(మొదటి పేజీ తరువాయి)

కురిపించారు. 652 గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలకు అవకాశాలు కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి నేతలు, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, వి.లచ్చిరెడ్డి , కె.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# జిహెచ్ఎంసిలోనూ పాగా వేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. గతంలో ప్రజా సంగ్రామ యాత్రను భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభించామని, కేసీఆర్ ప్రభుత్వ అడ్డంకులను ఎదుర్కొని 1640 కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశామని బండి సంజయ్ తెలిపారు. హైదరాబాద్‌లో హిందూ సమాజానికి ఏ ఆపద వచ్చినా అడ్డుకునేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేసిన బండి సంజయ్.. ఆలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం, బంజారాహిల్స్ పెద్దమ్మ ఆలయం, శంషాబాద్ ఆలయాలపై దాడులు జరిగాయన్నారు. బాన్సువాడలో హిందువులపై రాళ్లదాడి జరిగినా బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని, అమాయకులను అరెస్ట్ చేయడం సరికాదని కేంద్ర మంత్రి మండిపడ్డారు. పోలీసులు అక్రమ అరెస్టులను ఆపాలని హెచ్చరించారు. అవసరమైతే తానే బాన్సువాడకు వెళ్లి హిందువులకు రక్షణగా నిలుస్తానన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఉద్యోగులకు బకాయిలు, మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# 'మీ సేవ' మొబైల్ ఆప్ ప్రారంభం

• బస్ టిక్కెట్ పొందే సౌకర్యం • ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,ఫిబ్రవరి24:** టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణికుల సౌలభ్యం కోసం మీసేవ మీ టికెట్ మొబైల్' యాప్ ద్వారా సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ , రవాణా శాఖ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ , తెలంగాణ ఆర్టీసీ వీసీ / ఎండీ వై.నాగిరెడ్డి, మీసేవ కమిషనర్ రవికిరణ్‌తో కలిసి మీ మొబైల్ ఆప్ ను ఆవిష్కరించారు. ఈ సరికొత్త విధానం ద్వారా మీ టికెట్ మొబైల్ యాప్ క్షఖఖా సేవలను కూడా అనుసంధానిస్తుంది. ప్రయాణీకులు సుదూర ప్రయాణాలు, ఇంటర్‌సిటీ బస్సు టిక్కెట్లను డిజిటల్‌గా బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో ఐదు రకాల బస్ పాస్‌లు పొందే సౌకర్యం కలుగనుంది.మీ టికెట్ మొబైల్ యాప్ ద్వారా ఇప్పుడు ఐదు కేటగిరీల సిటీ బస్ పాస్‌లు డిజిటల్‌గా అందుబాటులో ఉన్నాయి. బస్ పాస్ మాడ్యూల్ హైదరాబాద్ నగరంలోని ప్రయాణీకులకు మొబైల్ యాప్ ద్వారా నెలవారీ బస్ పాస్‌లను డిజిటల్‌గా తీసుకోవడానికి మరియు పునరుద్ధరించడానికి వీలు కల్పిస్తుంది.అందుబాటులో గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో కార్యకలాపాల కోసం టి 24 టికెట్‌ను మొబైల్ యాప్‌లో విలీనం చెయ్యడం జరిగింది. టి 24 టికెట్ అనేది 24 గంటల డిజిటల్ ట్రావెల్ పాస్, ఇది యాక్టివేషన్ సమయం నుండి సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ మరియు మెట్రో డీలక్స్ బస్సు సర్వీసులలో అపరిమిత ప్రయాణాన్ని అనుమతిస్తుంది.టి-24 టికెట్ పర్యాటకులకు, అప్పుడప్పుడు ప్రయాణించేవారికి మరియు ఒకే రోజులో బహుళ ట్రిప్పులు అవసరమయ్యే ప్రయాణీకులకు ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. టిజీఎస్ ఆర్టీసీ ఈడీలు మునిశేఖర్ , వెంకన్న, ఖుస్రో షా ఖాన్ ,రాజశేఖర్ , ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప , సిటీఎం శ్రీదేవి సిఈ(ఐటి) శ్ శ్రీదేవి, హైదరాబాద్ , రంగారెడ్డి ఆర్ఎం లు సుధాపరిమళ , శ్రీలత పలువురు అధికారులు పాల్గొన్నారు

# రామగుండంలో రీ పోలింగ్ జరపాలి

= మున్సిపల్ ఎన్నికల్లో అవకతవకలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
= లేదంటే ఈసీకి ఫిర్యాదు చేస్తాం
= రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**పెద్దపల్లి/గోదావరిఖని, (న్యూస్ 9) :** ఇటీవల రామగుండంలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో అధికార పార్టీ అవినీతి ఆరోపణలకు పాల్పడి 43 డివిజన్ లలో బిఆర్ఎస్ నాయకులను బెదిరించి కాంగ్రెస్ నాయకులను గెలిపించుకున్నారని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆరోపించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు రామగుండం కార్పొరేషన్ ఎన్నికలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రామగుండం కార్పొరేషన్ ఏరియాలోని 43 డివిజన్ లలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు యదేచ్ఛగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. ముఖ్యంగా స్ట్రాంగ్ రూమ్ వద్ద కరెంటు తీసివేసిన సమయంలో ఓట్ల మార్పిడికి పాల్పడ్డారని ఆరోపించారు. బ్యాలెట్స్ బాక్స్ ఓపెన్ చేస్తే దాదాపు ఓట్లు అన్ని ఓట్లు కాంగ్రెస్ కే పడ్డాయని, కానీ డివిజన్లో వారిగా ప్రజలు తాము బిఆర్ఎస్ పార్టీ కే ఓటు వేశామని తెలిపారన్నారు. దీన్ని బట్టి అధికార పార్టీ తమ బలంతో బ్యాలెట్ బాక్స్ లు తారుమారు చేశారని, తమకు ఈ విషయమై అనుమానం ఉందని, ఈ విషయంపై అధికార పార్టీకి తొత్తులుగా పనిచేసిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోకపోతే త్వరలోనే రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. 43 డివిజన్ లలో రీపోలింగ్ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నారాయణదాసు మారుతి, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# సర్పంచులకు శిక్షణ

- పంచాయతీ పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల నిర్వహణపై అవగాహన





**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 24, (న్యూస్ 9) :** మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాల, పెద్దపల్లిలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం నిర్వహించిన రెండో దశ 5 రోజుల ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణలో అంతర్గాం, ధర్మారం, ఎలిగేడ్, జూలపల్లి, మంథని, ముత్తారం, రామగిరి మండలాల నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచులు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమం ముగింపు సమావేశానికి పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణారావు ముఖ్య అతిథిగా హాజరై సర్పంచులకు కోర్సు పూర్తి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సర్పంచ్‌గా ఎన్నిక కావడం ఒక ఆశీర్వాదం. రాబోయే ఐదేళ్ల పాటు గ్రామాల అభివృద్ధికి కృషి చేసి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. శిక్షకులుగా డీఎల్పీఓ పెద్దపల్లి శ్రీమతి దేవకి దేవి, డీఎల్పీఓ మంథని కోమురయ్య, టీఓటీలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమం ద్వారా సర్పంచులకు పంచాయతీ పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల నిర్వహణపై అవగాహన కల్పించారు.

## మేయర్ మహంకాళి స్వామిని సన్మానించిన ఎమ్మార్పీఎస్



**పెద్దపల్లి/గోదావరిఖని, (న్యూస్ 9) :** స్థానిక మార్కండేయ కాలనీ లోని రామగుండం మేయర్ నివాసంలో ఎమ్మార్పీఎస్ మున్సిపల్ ఇంచార్జి కన్నూరి ధర్మేందర్, పట్టణ కన్వీనర్ కాసిపేట సదానందం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైనటువంటి రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి కి మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల కార్పొరేటర్ అందరికి ఎమ్మార్పీఎస్ మున్సిపల్ ఇంచార్జి కన్నూరి ధర్మేందర్, పట్టణ కన్వీనర్ కాసిపేట సదానందం ఆధ్వర్యంలో వారికి శాలువా బొకేలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పల్లే బాపు మాదిగ, మడిపెల్లి దశరదం, కాశిపేట రాజయ్యలు పాల్గొనగా, నాయకులు ఈదునూరు కొమరయ్య ఇరుగూరాల శివ, కాంపల్లి శ్రీనివాస్, ముల్కల శ్రావణ్, రాచర్ల రాజేశంమాదిగ, గద్దల పద్మ, గద్దల అనిల్, ఏలూరు రాంబాబు, మచ్చల స్వామి, కశీపెల్లి శ్రీను, నోముల లక్ష్మి, కంపెల్లి శ్రీనివాస్, కాశిపాక రవి, రొడ్డ సంపత్ కుడిదల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి మౌనిక మృతికి నిరసనగా ఇర్కిగూడెంలో కొవ్వొత్తుల ప్రదర్శన

- నిందితులను కఠినంగా శిక్షించాలని
ఎస్సీ,ఎస్టీ, బీసీల జెఎసి డిమాండ్.



**దామరచర్ల, 24 ఫిబ్రవరి :( న్యూస్ : 9 )** నాగర్‌కర్నూల్ జిల్లా కోమెర గ్రామంలో బహుజన మహిళపై (బిసి చాకలి ) జరిగిన హేయమైన అనాగరిక దాడి మరియు ఆమె రెండు నెలల చిన్నారి మౌనిక మరణానికి కారణమైన అమానుష ఘటనను నిరసిస్తూ నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం ఇర్కిగూడెం గ్రామంలో మంగళవారం ఎస్సీ,ఎస్టీ, బీసీ ల జెఎసి ఆధ్వర్యంలో సంతాప సభ మరియు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

**-ఘటనపై ఆగ్రహం ప్రభుత్వానికి డిమాండ్లు**

ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ, అగ్రవర్ణ కుల అహంకారంతో నిరుపేద చాకలి కుటుంబానికి చెందిన మహిళపై, వారి కుటుంబ సభ్యులపై దాడి చేయడం నాగరిక సమాజం తలదించుకోవాల్సిన విషయమని మండిపడ్డారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారి మౌనిక మృతికి సంతాపం ప్రకటిస్తూ, నిందితులపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**-ప్రధాన డిమాండ్లు:**

- నిందితులపై సెక్షన్ 307 కింద వెంటనే కేసు నమోదు చేసి,వారిపై నాన్-బైలబుల్ వారంట్ జారీ చేయాలి.
- బాధ్యులను చట్టపరంగా కఠినంగా శిక్షించి, బాధితులకు న్యాయం చేయాలి.
- తెలంగాణలో ఇలాంటి అమానుష ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలి.

రాజ్యాధికారం దిశగా ఉద్యమిస్తాం - హెచ్చరిక

రాష్ట్రంలో 90% పైగా ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీల ఓట్లతో గద్దెనెక్కిన పాలకులు, అట్టడుగు వర్గాల ప్రాణాలను, మానాలను కాపా డటంలో ఘోరంగా విఫలం అవుతున్నారని జెఎసి నాయకులు ఈ సందర్భంగా విమర్శించటం జరిగింది. 10% కూడా లేని అగ్ర వర్ణ వర్గాల వారు బహుజనులపై దాడులకు పాల్పడటం అరాచక పాలనకు నిదర్శనమని ధ్వజమెత్తడం జరిగింది. "సకల జనుల సమ్మె ద్వారా ఏ విధంగానైతే తెలంగాణను సాధించుకున్నామో,అదే స్ఫూర్తితో భవిష్యత్తులో దాడులు ఆగకపోతే,అలాగే బాధిత కుటుంబానికి తగిన న్యాయం జరగకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాల ద్వారా రాజ్యాధికారాన్ని దక్కించుకుంటామని తద్వారా మా పాలన మేమే నిర్వహించుకుని, మా ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బహుజన సంఘాల నాయకులు,కార్యకర్తలు,వివిధ కుల సంఘాల నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొని చిన్నారి మౌనిక ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించడం జరిగింది.

# పూజలు,మంత్రాల పేరుతో ఘరాణ మోసం.

- నకిలీ బాబా అరెస్ట్.. భారీగా బంగారం స్వాధీనం.



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24:( న్యూస్ : 9 )** పూజలు,మంత్రాలు మరియు యంత్రాల పేరుతో అమాయక ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తూ,వారి వద్ద నుండి బంగారం మరియు నగదును అక్రమంగా తీసుకుంటున్న నిందితుడిని మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర రాజు పర్యవేక్షణలో పోలీసులు ఈ ఆపరేషన్ నిర్వహించారు.

**నిందితుని వివరాలు:**

కోన వినోద్ కుమార్ అలియాస్ వినోద్‌తండ్రి రాములు,వయస్సు 36 సంవత్సరాలు గల వ్యక్తి గట్టికల్ గ్రామము, ఆత్మకూర్(ఎస్) మండలము, సూర్యాపేట జిల్లాలోవ్యవసాయం మరియు ఆయుర్వేదిక డాక్టర్ అని చెప్పుకుంటూ పలు ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నాడని పత్రిక ప్రతినిధులకు తెలియజేయడం జరిగింది.

**నేర ప్రవృత్తి - మోసం చేసిన తీరు:**

నిందితుడు నాటు వైద్యంతో పాటుగా,మంత్రాల పేరుతో అమాయక ప్రజలను టార్గెట్ చేసేవాడు.?మిర్యాలగూడలోని రాఘవేంద్ర కాలనీకి చెందిన ఒక మహిళ వద్దకు వెళ్లి,ఆమె భర్తకు ప్రాణహాని ఉందని భయపెట్టి అనేక పూజల పేరుతో సుమారుగా 5.7 తులాల బంగారం మరియు 13,200 రూపాయల నగదును తీసుకున్నాడని, అలాగే ?పూజ చేసే సమయంలో బాధితుల కళ్లను మూసుకోమని చెప్పి, ముడుపు పేరుతో తీసుకున్న బంగారాన్ని నిశబ్దంగా దొంగిలించి పరారయ్యేవాడని తదితర వివరాలను తెలియజేయడం జరిగింది.

**స్వాధీనం చేసుకున్న సొత్తు:**

నిందితుడి నుండి సుమారుగా 30 గ్రాముల బంగారపు చైన్, ఒక వివో వి 29ఇ 5జి కి చెందిన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని వాటిని నిందితుడి తోపాటుగా కోర్టులో అప్పగిస్తామని తెలియజేయడం జరిగింది.

**ఇతర నేరాలు:**

సూర్యాపేట జిల్లా ?మేళ్లచెరువు గ్రామంలో పెళ్లి పేరుతో 6 తులాల బంగారం తీసుకుని మోసం చేశాడని అలాగే ?నకిరేకల్ (చందుపట్ల) లో ఒక కుటుంబాన్ని బెదిరించి బంగారం తీసుకున్నాడని ?నూతనకల్ లో కూడా వారం రోజుల్లో వ్యక్తి చనిపోతారని భయపెట్టి బంగారం,వెండి,నగదును కుటుంబ సభ్యుల నుండి దొంగిలించాడని వాటి వివరాలను వెల్లడించడం జరిగింది.

**పోలీసుల హెచ్చరిక:**

నకిలీ నాటు వైద్యులను, భూత వైద్యులను,బాబాలను నమ్మి మోసపోవద్దని మిర్యాలగూడ పోలీస్ సిబ్బంది మిర్యాలగూడ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలను హెచ్చరించారు. ఈ కేసును ఛేదించిన సిఐ సోమనర్సయ్య,ఎస్ఐ రాంబాబు మరియు వారి సిబ్బందిని నల్గొండ జిల్లా ఎస్పీ అభినందించటం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలి

= మార్చ్ 5 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుకోవాలి
= ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 24, (న్యూస్ 9) :** పట్టణ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.
మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగిసినందున పట్టణాలలో నూతనంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై అధికారులు దృష్టి సారించాలని, ప్రతి వార్డు పరిధిలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తూ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మార్చ్ 5 నాటికి బేస్మెంట్ స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పనులు, స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి వచ్చే చెల్లిపులు లబ్ది దారుల అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల పరిషత్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో పెట్టుబడి సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందించాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎల్2 జాబితాలోని లబ్ధిదారులను ఎంపిక చేసి అట్టి లబ్ది దారులతోనే 2 పథకం ఇండ్ల క్రింద నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ రాజేశ్వర్, ఎంపిడిఓ లు,ఏ. ఈ.లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించిన వారికి పుష్పాలు.. లేనివారికి హెల్మెట్ పంపిణీ

= ప్రాణ భద్రత కోసం హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి
= రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝూ







**పెద్దపల్లి/గోదావరిఖని, (న్యూస్ 9) :** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నెల చివరి వారం నిర్వహించే అరైవ్--అలైవ్ రెండవ విడత కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మున్సిపల్ టీ జంక్షన్ వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ అరైవ్--అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ముఖ్య అతిథిగా హాజరై,రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ ధరించడం అత్యంత అవసరమని ప్రజలకు, వాహనదారులకు వివరించారు. హెల్మెట్ ధరించి వచ్చిన వాహనదారులకు పుష్పాలు అందించి అభినందించారు. అలాగే హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి హెల్మెట్‌లు పంపిణీ చేసి, భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. పోలీసులు హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే చలాన్ విధిస్తారని తెలిపారు. అయితే చలాన్ వల్ల పోలీసులకు లాభనష్టం ఏమీ ఉండదని, కానీ హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల ప్రమాదం జరిగితే గాయాలు గానీ, ప్రాణ నష్టం గానీ కలిగి మీకూ,మీ కుటుంబానికీ తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ఇంటి నుంచి వాహనంతో బయటకు వచ్చిన ప్రతిసారి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. హెల్మెట్‌ను సరిగా ధరించి, సేఫ్టీ లాక్ బిగించి వాహనం నడపాలని తెలిపారు. మీ బంధువులు, స్నేహితులు లేదా పరిచయస్తులు ఎవరైనా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తే వారికి కూడా హెల్మెట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని తెలియజేయాలని కోరారు. ప్రాణ భద్రత కోసం ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సీపీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, వన్‌టౌన్ ఎస్సైరమేష్, ట్రాఫిక్ ఎస్సై హరిశేఖర్ పాల్గొన్నారు.

# మావోయిస్టు అగ్రనేత గణపతి ఆచూకీ లభ్యం



**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** కొన్ని దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీని నడిపించిన అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు ఆచూకీ లభ్యమైంది. గత కొన్నేళ్లుగా భారత్ పొరుగునున్న నేపాల్‌లో ఆయన మకాం వేశారు. తీవ్ర అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన నడవలేని పరిస్థితిలో ఉన్నారు. అయితే గణపతిని భారత్‌కు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వృద్ధాప్యం కారణంగా మావోయిస్టు పార్టీ కార్యదర్శి పదవిని గణపతి వదిలిపెట్టిన సంగతి తెలిసిందే.


పోలీసుల ఎదుట దేవ్ జీ..మరో వైపు హైదరాబాద్‌లో పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట నలుగురు కీలక మావోయిస్టులు లొంగిపోనున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సెక్రటరీ దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు, కేంద్ర కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డితోపాటు నున్నె నరసింహారెడ్డిలు లొంగిపోనున్నారు. ఆసిఫాబాద్ అడవుల్లో..ఇటీవల ఆసిఫాబాద్ అడవుల్లో ఎస్ఐబీ ఎదుట దేవ్ జీతోపాటు మల్లా రాజిరెడ్డి లొంగిపోయిన సంగతి తెలిసిందే. అదీకాక దేవ్ జీతోపాటు పలువురు అగ్రనేతలు మధ్యప్రదేశ్ నుంచి ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టలకు చేరుకున్నారంటూ నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో కర్రెగుట్టల ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మరణించిన విషయం విదితమే. చరిత్రగా మావోయిస్టు పార్టీ..2026, మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకొంది. ఆ దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. దీంతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిరంతరం కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. వేలాది మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. పలువురు అరెస్టయ్యారు. భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో పలువురు అగ్రనేతలు సైతం మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే మావోయిస్టు అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణరావు పోలీసులకు చిక్కితే.. మావోయిస్టు పార్టీ చరిత్రగా మిగిలిపోయే అవకాశం ఉందనే ఒక చర్చ సాగుతోంది.

# తెలంగాణలో మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు కేంద్రంలో రిజర్వేషన్ల అంశం తేలాకే ముందుకు!



**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అధికార కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా బీసీలకు కేటాయిస్తామన్న రిజర్వేషన్ల కల్పనపై కేంద్ర ప్రభుత్వం ఏదో ఒకటి తేల్చిన తర్వాతే మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు వెళ్లే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లోనూ సత్తా చాటాలి : మంత్రివర్గ సమావేశంలో అధికారిక ఎజెండాపై పరిషత్ ఎన్నికలతో పాటు మరికొన్ని రాజకీయ అంశాలపై చర్చలు జరిపినట్లు తెలిసింది. బీసీ రిజర్వేషన్ల అంశం పై అసెంబ్లీ తీర్మానాన్ని, బిల్లును కేంద్రానికి పంపింది. దీనిపై కేంద్రం ఏం నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలని. అప్పటి వరకు జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు నిర్వహిం చకుండా వేచి చూద్దామని సీఎం రేవం ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై రాష్ట్ర మంత్రులు, ఇతర నాయకులు సీఎం మాటలకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలోని మున్సిపల్? ఎన్నికల్లో కాంగ్రెస్? ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పరిషత్ ఎన్నికల్లోనూ అదే జోరు, ఉత్సాహాన్ని కొనసాగించేలా మంత్రులంతా ముందుకు సాగాలని కార్యక్రమాలపై నివేదిక : రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెల 3 నుంచి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం (జూన్ 2) వరకు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని చర్చించినట్లు తెలిసింది. ప్రతి ప్రభుత్వ శాఖలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నివేదిక తయారు చేయాలని సూచించినట్లు తెలిసింది. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా ఈ కార్యక్రమాలు రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించినట్లు పార్టీ వర్గాల సమాచారం. మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు : సీఎస్ రామకృష్ణారావు దీనిపై వివరాలను మంత్రివర్గానికి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ నివేదికలను పరిశీలించి ఎలాంటి కార్యక్రమాలను ఏ రకంగా చేపట్టాలో అధ్యయనం చేయాలని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలతో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. రానున్న మంత్రివర్గ సమావేశానికి ఈ ఉపసంఘం నివేదికను తయారు చేసి ఇవ్వాలని సూచించనట్లు తెలిసింది. కేంద్రం సమాధానానికి ఎదురుచూపు : తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి బిల్లులు ఆమోదం పొందినప్పటికీ ఈ బిల్లు చట్టరూపం దాల్చేందుకు రాష్ట్రపతికి చేరింది. బీసీలకు విద్య, ఉద్యోగ, ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్? కల్పించాలనేదే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. అయితే దీనికి రాష్ట్రపతి ఇంకా ఆమోదముద్ర వేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేసేందుకు ప్రయత్నించినా హైకోర్టు స్టే ఇచ్చింది. దీంతో ఈ ప్రక్రియ మరింత కష్టంగా మారింది. మున్సిపల్ ఎన్నికల తరహాలోనే పరిషత్ ఎన్నికలు : ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస పార్టీ సత్తా చాటింది. 84 సీట్లను కాంగ్రెస్ కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ 17 స్థానాలతో సరిపెట్టుకుంది. అయితే బీజేపీ కేవలం ఒకే స్థానంలో విజయం సాధించింది. మరో మూడు చోట్ల స్వతంత్ర అభ్యర్థులు ఛైర్మన్లుగా ఎన్నికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలకు ఫిబ్రవరి 11న ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాలు వచ్చే సమయానికి 90 స్థానాల్లో వివిధ పార్టీలు స్పష్టమైన మెజారిటీ కనబరచగా, 36 స్థానాల్లో హంగ్? పరిస్థితి నెలకొంది. వివిధ పార్టీల మధ్య పొత్తులు ఏర్పడంతో, స్వతంత్ర అభ్యర్థుల మద్దతు వల్ల చాలా చోట్ల ఛైర్ పర్సన్లు ఎన్నికయ్యారు. ఈ రకంగా మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ జిల్లా పరిషత్ ఎన్నికల్లోనూ తన బలాన్ని నిరూపించేందుకు అడుగులు వేస్తోంది.

# గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయకండి.



**హైదరాబాద్, ఫిబ్రవరి 24:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టును ఉద్దేశించి మహాత్మా గాంధీ మునిమనవడు తుషార్ గాంధీ చేసిన ట్వీట్ ఇప్పుడు తీవ్ర ఆసక్తికరంగా మారింది. హైదరాబాద్‌లో గాంధీ విగ్రహ ఏర్పాటు కోసం.. అక్కడ ఉన్న ఇళ్లను కూల్చేసి.. స్థానికులను వారి ఇళ్ల నుంచి వెళ్లగొట్టడం సరైన నిర్ణయం కాదని తుషార్ గాంధీ ట్వీట్ చేశారు. మహాత్మా గాంధీ ఆశయాలకు ఇది విరుద్ధమని పేర్కొన్నారు. ఒకవేళ గాంధీజీ బతికి ఉంటే తన పేరు మీద, తన విగ్రహ నిర్మాణం కోసం ఇలాంటివి చేయొద్దని చెప్పేవారని.. అందుకే ఈ గాంధీ విగ్రహ ఏర్పాటును వెంటనే ఆపాలని తుషార్ గాంధీ తెలిపారు. విగ్రహాల ఏర్పాటు కంటే పేద ప్రజల కనీస అవసరాలే తనకు ముఖ్యమని గాంధీజీ నమ్మేవారని ఈ సందర్భంగా తుషార్ గాంధీ పేర్కొన్నారు. అలాంటిది ఆయన విగ్రహాన్ని పెట్టడం విరుద్ధమని తెలిపారు. ఈ నేపథ్యంలోనే గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం ఇండ్లను కూల్చేయడాన్ని ఆపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తుషార్ గాంధీ విజ్ఞప్తి చేశారు. మూసీ సుందరీకరణ పేరుతో.. నది ఒడ్డున గాంధీ సరోవర్ ప్రాజెక్టులో భాగంగా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు చేపట్టింది. ఇళ్లను కూల్చి విగ్రహం కోసం స్థలాన్ని సేకరించడం గాంధేయ విధానం కాదని తుషార్ గాంధీ తెలిపారు. మూసీ సుందరీకరణ పేరుతో లక్షన్నరకు పైగా ఇళ్లను నేలమట్టం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని పేర్కొన్నారు. హిమాయత్ సాగర్ నుంచి ప్రారంభమైన మూసీ నదికి దాదాపు 900 మీటర్ల దూరంలో ఉన్న భూములను రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ఏకంగా 24 వేల ఎకరాలను సేకరించాలని ప్రణాళికలు వేసింది. రూ.1.5 లక్షల కోట్లతో చేపట్టనున్న మూసీ సుందరీకరణ కోసం 1.5 లక్షలకు పైగా కుటుంబాలను అక్కడి నుంచి తరలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తోందనే విమర్శలు ఉన్నాయి. అయితే మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా కేవలం 3200 ఎకరాలు మాత్రమే సేకరిస్తామని.. 10 వేల నిర్మాణాలే ప్రభావితం అవుతాయని గతేడాది డిసెంబర్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో సర్కార్ పేర్కొంది.

# రైతుభరోసా 5 సార్లు ఇవ్వాల్సి ఉంటే రెండు సార్లు ఎగనామం



**హైదరాబాద్, ఫిబ్రవరి 24:**
రైతుభరోసా ఇవ్వకుండా ఉండటానికి మేమేమ్నా దివానాగాళ్లమా అని ఎన్నికల ముందు చెప్పిన ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి.. ఇప్పుడు తాము దివానాగాళ్లమని ఒప్పుకుంటున్నట్టేనా..? అని బీఆర్ఎస్ నాయకుడు, రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి ప్రశ్నించారు. ఈ విషయమై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ బుద్ధి ఏంటో తెలుసు కాబట్టే.. వాళ్లు వస్తే రైతుబంధుకు రాం రాం అంటారని.. ఎన్నికల సమయంలోనే తెలంగాణ జాతిపిత కేసీఆర్ స్పష్టంగా చెప్పారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు అదే పని చేస్తోందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే ఎకరానికి ఏడాదికి రూ.15వేలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి.. రూ.15 వేలు కాదు కదా.. కనీసం కేసీఆర్ ఇచ్చినట్టుగా రూ.10 వేలు కూడా ఇవ్వకుండా ఎగ్గొట్టారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు మొత్తం ఐదు సార్లు రైతుభరోసా ఇవ్వాల్సి ఉంటే.. కేవలం ఒకసారి మాత్రమే రైతుభరోసా ఎకరానికి ఏడాదికి రూ.12 వేలు ఇచ్చారన్నారు . 2023-24 యాసంగి రైతుబంధు కోసం కేసీఆర్ సర్కారు నిధులు సమకూర్చి పెట్టి వెళితే.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటిని కాంట్రాక్టర్లకు ఇచ్చిందని ఆరోపించారు. డిసెంబర్‌లో ఇవ్వాల్సిన రైతుబంధు.. మే నెల వరకు ఇచ్చారని... అప్పుడు కూడా లోక్ సభ ఎన్నికలు ఉండటంతో ఇచ్చారని చెప్పారు. 2024 వానాకాలం పూర్తిగా ఎగ్గొట్టారని తెలిపారు. ఇక 2024-25 యాసంగికి మూడెకరాల వరకు ఇచ్చి మిగతా వారికి ఎగ్గొట్టారని వివరించారు. ఆ తర్వాత 2025 వానాకాలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు లేదా సర్పంచ్ ఎన్నికలు పెట్టాలనే ఉద్దేశంతో మొటిసారి రైతుభరోసా ఇచ్చారన్నారు. ఇప్పుడు యాసంగి పంటకు వచ్చే సరికి మళ్లీ ఎగనామం పెట్టారని అన్నారు. దానికి కూడా శాటిలైట్ సర్వే అని.. సాగు చేసిన వారికే రైతు భరోసా అని కొర్రీలు పెట్టడంపైనా వై.సతీష్ రెడ్డి మండిపడ్డారు. రైతులను పూర్తిగా ఆగం చేసిన రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వానాకాలం రైతు భరోసా జూన్, జులై నెలల్లో, యాసంగి రైతు భరోసా డబ్బులు డిసెంబర్ నెలలో అందేవని సతీష్ రెడ్డి గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రైతులను పూర్తిగా ఆగం నీరుగారుస్తున్నారని.. పెట్టుబడికి డబ్బుల్లేక రైతులు పంటలు వేయలేని పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ సర్కారు వచ్చాక రైతుల బతుకులను పూర్తిగా రోడ్డున పడేశారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పూర్తిగా రైతు వ్యతిరేకి అని దీని ద్వారా మరోసారి స్పష్టమైందన్నారు.

# ఖమ్మం జిల్లాలో టీటీడీ శ్రీవారి ఆలయం.. 20 ఎకరాలు కేటాయించిన తెలంగాణ సర్కార్



**ఖమ్మం జిల్లా :** ఆధ్యాత్మిక చరిత్రలో మరో సరికొత్త సువర్ణ అధ్యాయం మొదలు కాబోతుంది. ఇప్పటికే ఖమ్మం జిల్లాలలో భద్రాచలం రామయ్య భక్తులకు దర్శనం ఇస్తున్నాడు. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రచలాన్ని దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు దర్శించుకొని మట్నుక్కులు చెల్లించుకుంటున్నారు. ఇక కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారు సైతం జిల్లాలో కొలువుదీరనున్నారు. భద్రాచలం రామయ్య పాదముద్రలతో పునీతమైన ఖమ్మం నేల ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మించే శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంతో మరింత ఆధ్యాత్మికతను సంతరించుకోనుంది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ప్రజల చిరకాలవాంఛ నెరవేరుస్తూ ఖమ్మం నగర సమీపంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి భూమిని కేటాయిస్తూ మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ధంసలాపురం రెవెన్యూ పరిధిలో 20 ఎకరాల భూమిని తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్యర్యంలో నిర్మించే శ్రీవారి ఆలయానికి కేటాయిస్తూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఖమ్మం జిల్లాలో టీటీడీ ఆలయ నిర్మాణ ఆవశ్యకతను గతంలో జిల్లాకు చెందిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. స్వయంగా సీఎంను కలిసి జిల్లాలో భక్తుల ఆసక్తిని దృష్టిలో ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించాలని రిక్వెస్ట్ చేశారు. ఇప్పటికే భద్రాచలం ఆలయంలో ఖమ్మం జిల్లాలకు ప్రపంచఖ్యాతి వచ్చిందని.. తిరుమల వెళ్లలేని సామాన్య భక్తుల కోసం శ్రీవారి ఆలయాన్ని నిర్మించేందుకు సహకరించాలని కోరారు. తుమ్మల విజ్ఞప్తిపై సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించారు. ఖమ్మం జిల్లాకే చెందిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో మాట్లాడి భూకేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం జరిగిన కేబినెట్ భేటీలో ఆలయ నిర్మాణానికి ఆమోదముద్ర పడింది. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో అత్యాధునిక వసతులు కల్పించనున్నారు.

# అంబర్‌పేటలో విషాదం - ఆర్థిక సమస్యలతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి ఆత్మహత్య




**హైదరాబాద్ :** ఆర్థిక ఇబ్బందులతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అనుమానాస్పదంగా మృతి చెందారు. ఆత్మహత్యకు పాల్పడ్డారని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటన హైదరాబాద్ అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హైదరాబాద్ అంబర్‌పేటలో ఆర్థిక సమస్యలతో కుమారునితో సహా తల్లిదండ్రులు ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా కలకలం రేగింది. అంబర్‌పేట బాపునగర్ కాకతీయ వీధిలో నివాసం ఉంటున్న రామ్?రాజ్ (55), మాధవి (50), దంపతులకు కుమారుడు శశాంక్ (24), ఓ కుమార్తె ఉన్నారు. కుమార్తెకు ఇటీవల వివాహం జరిపించారు. రామ్ రాజ్ గతంలో ఓ వ్యాపారం చేసేవాడని స్థానికులు తెలిపారు. అయితే గత కొన్ని రోజులుగా ఆయన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు వివరించారు. ఈ క్రమంలో ఈ నెల 23వ తేదీ సోమవారం అర్ధరాత్రి రామ్ రాజ్, తన భార్య మాధవి, కుమారుడు శశాంక్?తో కలిసి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. తాము ఆత్మహత్యకు పాల్పడుతున్నామని ఓ బాండ్ పేపర్‌పై రాసి శశాంక్ తన స్నేహితుడు కిరణ్ అనే వ్యక్తికి వాట్సాప్‌లో పంపినట్లు పుకార్లు షికారు చేస్తున్నాయి. అయితే ఈ విషయాన్ని పోలీసులు ఇంకా నిర్ధారించలేదు. అంబర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్ పోలీసుల మెరుపు దాడి.. 104 మంది సైబర్ నేరగాళ్లు అరెస్ట్!



**హైదరాబాద్ :** సైబర్ క్రైమ్ పోలీసులు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. 'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో చేపట్టిన భారీ ఆపరేషన్‌లో భాగంగా ఏకంగా 104 మంది సైబర్ నేరగాళ్లను కటకటాల వెనక్కి నెట్టారు. కేవలం మన రాష్ట్రంలోనే కాకుండా, దేశంలోని 16 రాష్ట్రాల్లో 32 ప్రత్యేక బృందాలు 10 రోజుల పాటు గాలించి ఈ ముఠాను పట్టుకున్నాయి. ఈ ఆపరేషన్‌లో పోలీసులకు చిక్కిన వారిలో కొందరు బ్యాంక్ అధికారులు కూడా ఉండటం గమనార్హం. ఈ నేరగాళ్ల నెట్‌వర్క్ ఎంత పెద్దదంటే.. వీరిపై దేశవ్యాప్తంగా దాదాపు 1,055 కేసులు నమోదై ఉన్నాయి. ఇప్పటి వరకు వీరు అమాయకుల నుంచి సుమారు 127 కోట్ల రూపాయలకు పైగా దోచుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రజల కష్టార్జితాన్ని మాయమాటలతో, టెక్నాలజీని అడ్డుపెట్టుకుని కొల్లగొట్టడంలో వీరు ఆరితేరిపోయారు. అరెస్టయిన వారి వద్ద నుండి పోలీసులు భారీగా సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 36 లక్షల రూపాయల నగదు, 204 మొబైల్ ఫోన్లు, 141 సిమ్ కార్డులు ఉన్నాయి. అంతేకాకుండా, నేరాలకు వాడిన 152 బ్యాంక్ పాస్‌బుక్కులు, 234 డెబిట్ కార్డులు మరియు 26 ల్యాప్‌టాప్‌లను కూడా సీజ్ చేశారు. ఇంత పెద్ద ఎత్తున సైబర్ నేరగాళ్లను ఒకేసారి పట్టుకోవడం పోలీసుల చాకచక్యానికి నిదర్శనమని చెప్పవచ్చు. సైబర్ నేరాలు పెరుగుతున్న ఈ రోజుల్లో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. తెలియని వ్యక్తులకు బ్యాంక్ వివరాలు చెప్పడం, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం వంటివి చేయకూడదని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.

# దారుణం: కన్న బిడ్డను కట్టెల పొయ్యిలో వేసి కాల్చి చంపిన తల్లి




**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం దారుణం చోటుచేసుకుంది. రెండు నెలల బాలుడిని కన్న తల్లి( అత్యంత దారుణంగా హత్య చేసింది. బాలుడిని కట్టెల పొయ్యిలో వేసి కాల్చి చంపింది. ఏడవకుండా నోట్లో బట్టలు కుక్కి, కాళ్లు కట్టేసి మరి హత్య చేసింది. బౌరంపేట్ ప్రాంతంలో ఈ అమానుష ఘటన జరిగింది. ఈ ఘటనపై స్థానికుల పోలీసులకు సమాచారం ఇచ్చారు. దుండిగల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నవమోసాలు మోసిన బిడ్డను అతి దారుణంగా చంపడంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అసలు పసిబిడ్డను చంపడానికి ఆమెకు మనస్సు ఎలా వచ్చిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ తల్లి ఇలా ఎందుకు చేసిందో తెలియాల్సి ఉంది. అలానే ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కోఆప్షన్ పదవి కోసం గుంపుల చూపు..!



**పెద్దపల్లి/గోదావరిఖని, (న్యూస్ 9) :**
కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుంపుల తిరుపతి రామగుండం కార్పొరేషన్ నూతన పాలకవర్గంలో కోఆప్షన్ పదవి కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నెలలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో ఘన విజయంతో ఎన్నికైన కాంగ్రెస్ కార్పొరేటర్లకు గుంపుల తిరుపతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఇక్కడి అభివృద్ధి ని చూసి ప్రజలు కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించి గెలిపించుకున్నారన్నారు. అలాగే ఈ ప్రాంతంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా ప్రజా సేవలో ఉన్నానని, జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆదేశాలతో బాధ్యతగా కాంగ్రెస్ కార్పొరేటర్ల విజయానికి తనవంతుగా కృషిచేసానని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి లో వారి ఆశీర్వాదంతో తాను కూడా ప్రజలకు సేవలందించడానికి నగరపాలక పాలకవర్గ కౌన్సిల్ లో కో ఆప్షన్ పదవి కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

# మద్యం స్కాంలో అవినాశ్ రెడ్డికి చుక్కెదురు



**అమరావతి, ఫిబ్రవరి 24:** ఏపీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఏ 7గా ఉన్న ముప్పిడి అవినాశ్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట దక్కలేదు. అతడికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం నిరాకరించింది. మంగళవారం ముందస్తు బెయిల్ కోసం ముప్పిడి అవినాశ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో అతడికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. అంతేకాకుండా.. ఫిబ్రవరి 26వ తేదీన విచారణాధికారి ఎదుట లొంగిపోవాలని అతడికి షరతు విధిస్తూ ఆదేశించింది. ఆ తర్వాత బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించాలంటూ అవినాశ్ రెడ్డికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ లిక్కర్ స్కాం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో ముప్పిడి అవినాశ్ రెడ్డి ..శ్రీలంకలో తలదాచుకున్నారు. ఈ లిక్కర్ స్కాం కేసులో దోచిన నగదును ముప్పిడి అవినాశ్ రెడ్డి ద్వారా రాజ్ కసిరెడ్డి విదేశాల్లో దాచారంటూ.. అందుకు సంబంధించిన అనుమానాలు బలంగా ఉన్నాయంటూ దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గతంలోనే అభిప్రాయపడింది.

# గుంటూరు ఛానల్ ఆధునీకరణకు ప్రభుత్వం సిద్ధం



**అమరావతి, ఫిబ్రవరి 24:** గుంటూరు ఛానల్ ఆధునీకరణపై ఏపీ శాసనమండలిలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ప్రశ్న లేవనెత్తారు. గుంటూరు ఛానల్ సంబంధిత కట్టలు దెబ్బతిన్నాయని తెలిపారు. మంగళగిరి పట్టణం నుంచి మురుగు నీరంతా ఈ ఛానల్‌లో కలుస్తోందని చెప్పారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆయన తెలిపారు. ఈ ఛానల్ మంత్రి నారా లోకేశ్(వీఅఅఅర్‌వతీ నియోజకవర్గ పరిధిలో ఉండటంతో ఆయనే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమంతరావు కోరారు. ఈ ప్రశ్నపై నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానిమస్తూ.. గుంటూరు ఛానల్ ఆధునీకరణకు 369 కోట్ల రూపాయలతో అంచనాలు రూపొందించారని తెలిపారు. ఈ అంచనాల అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. 2014-19లో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.370 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీఓ జారీ చేసిందన్నారు. అయితే.. 2021లో ఆ నిధులను రద్దుచేస్తూ కొత్త అంచనాలు రూపొందించాలని నిర్ణయించినట్లు గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.369 కోట్లతో పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారుఛానల్ పొడిగింపునకు రూ.285 కోట్లు విడుదల చేశామని మంత్రి నిమ్మల వెల్లడించారు. మంగళగిరిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గుంటూరు ఛానల్‌లో మురుగు కలవకుండా చూడాలని, దీనిపై మంత్రి నారా లోకేశ్ కూడా స్పందించి చర్యలు తీసుకోవాలని ఆలపాటి రాజా కోరారు. దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. మొదటి దశ కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుచేయాలని నిర్ణయించామని తెలిపారు.

# మోహన్ బాబు యూనివర్సిటీలో బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య





**అమరావతి :** ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబు యూనివర్సిటీలో ఓ విద్యార్థిని సుసైడ్ చేసుకుంది. బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని(22) కాలేజీ బయటే ఓ ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నది. ఏం జరిగిందో తెలియదు కానీ మంగళవారం హాస్టల్లో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. గమనించిన హాస్టల్ సిబ్బంది వెంటనే ఆమెను నారావారిపల్లి హాస్పిటల్‌కు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఆ మూడు నగరాలను పర్యాటక హబ్‌లుగా తీర్చిదిద్దడమే లక్ష్యం: మంత్రి దుర్గేశ్



**అమరావతి, ఫిబ్రవరి 24:** ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో విశాఖ నగరం కీర్తి కిరీటంగా నిలుస్తుందని మంత్రి కందుల దుర్గేశ్( పేర్కొన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా విశాఖపట్నం దక్షిణ ఎమ్మెల్యే సీహెచ్ వంశీ కృష్ణ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. విశాఖపట్నం పరిసర ప్రాంతాల అభివృద్ధికి రూ.8,650 కోట్ల పెట్టుబడులతో 50 ఎంవోయూ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు మంత్రి తెలిపారు. హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో విశాఖను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. సీ-ప్లేన్, క్రూజ్ సర్క్యూట్, హెలీ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి దుర్గేశ్ చెప్పారు. విశాఖను అడ్వెంచర్ , యాంకర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ప్రసాద్ స్కీమ్ కింద సింహాచలం దేవస్థానానికి రూ.54.04 కోట్లు, స్వదేశీ దర్శన్ 2.0 కింద బొర్రా గుహల అభివృద్ధికి రూ.28.87 కోట్లు మంజూరు చేసి పనులు వేగవంతం చేశామని వివరించారు. రుషికొండ, తిమ్మాపురం, సాగర్ నగర్ బీచ్, గోస్తనీ బ్యాక్ వాటర్స్‌లో స్కూబా డైవింగ్, పారా మోటరింగ్ వంటి 10 రకాల జలక్రీడలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు(పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడంతో మరింత ఊతం వచ్చిందని మంత్రి అన్నారు. క్యారవాన్ పాలసీలో భాగంగా అన్ని ప్రాంతాల్లో క్యారవాన్ పార్కుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. విశాఖలో 'హాప్-ఆన్, హాప్-ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులు' సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. హోమ్ స్టే పాలసీ, బ్రెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ విధానంతో 490 హోమ్ స్టేలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. 'సీఆర్‌జెడ్ 19' అమల్లోకి వస్తే పర్యాటక ప్రాజెక్టుల నిర్మాణాలకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయన్నారు. 2019-24 కాలంలో కుదేలైన పర్యాటక రంగాన్ని కూటమి ప్రభుత్వం పట్టాలెక్కించిందని ఆయన వివరించారు. నూతన పర్యాటక పాలసీ 2024-29తో విస్తృతంగా పెట్టుబడులు వచ్చాయన్నారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలను పర్యాటక హబ్‌లుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి దుర్గేశ్ స్పష్టం చేశారు.

# వైసీపీ పాలనలో ఎన్నో విధ్వంసాలు



**అమరావతి, ఫిబ్రవరి 24:** గత వైసీపీ పాలనలో ఎన్నో విధ్వంసాలు చూశామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. దేవాలయాలపై దాడులు జరిగాయని ప్రశ్నిస్తే కేసులు పెట్టారన్నారు. రాముడి విగ్రహం ధ్వంసం చేశారని ప్రశ్నిస్తే తనపైనే దాడికి దిగారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రక్షాళన కోసం ఈవోను నియమించామని చెప్పారు.తన దృష్టికి వచ్చిన నేషనల్ డైయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (చీణణదీ) రిపోర్ట్ వివరాలు వెల్లడించానని తెలిపారు. శ్రీవారి లడ్డూ విషయంలోనే కాదు.. అనేక విషయాల్లో తప్పు చేశారంటూ వైసీపీ నేతలపై ఆయన మండిపడ్డారు. కుట్ర కోణాన్ని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. 59.71లక్షల కేజీల రసాయనాలతో కూడిన నెయ్యిని లడ్డూ తయారీలో వినియోగించారని వివరించారు. తద్వారా రూ. 234.51 కోట్ల అక్రమాలకు పాల్పడ్డారంటూ వైసీపీ అగ్రనేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.ల్యాబ్‌ల కళ్లుగప్పి నెయ్యి టెండర్లు దక్కించుకున్నారని విమర్శించారు. 2019 - 24 మధ్య రసాయనాలతో తయారు చేసిన నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని పేర్కొన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని సీఎం చంద్రబాబు గణాంకాలతో సహా వివరించారు. 2026 జనవరి 23న ఈ కల్తీ లడ్డూ వ్యవహారంలో సీబీఐ చార్జ్‌షీట్ వేసిందని గుర్తు చేశారు. అలిపిరి ఘటనలో శ్రీవేంకటేశ్వర స్వామి వారే తన ప్రాణాలను కాపాడారని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.కల్తీ నెయ్యి వినియోగం లాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు సిట్ వేయాలని ఆలోచించినట్లు ఏపీ సీఎం తెలిపారు. సిట్ ఏర్పాటును వైసీపీ నేతలు సుప్రీంకోర్టులో సవాల్ చేశారని గుర్తు చేశారు. రాజకీయ వివాదం ఉండొద్దనే కేంద్ర, రాష్ట్ర అధికారులతో సిట్ ఏర్పాటు చేశామని వివరించారు. సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీం సూచించిందన్నారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపిందని పేర్కొన్నారు. సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు రద్దు చేసిందని గుర్తు చేశారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పినందుకే ఏకసభ్య కమిటీ అని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సీబీఐ రిపోర్టు తోపాటు ఫోరెన్సిక్ ఆధారాలను ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు.2020 జనవరి, ఫిబ్రవరిలో టెండర్ల నిబంధనలు మార్చారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నాణ్యతా ప్రమాణాలకు సైతం వారు తిలోదకాలిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022 మేలో భోలేబాబా సంస్థపై ఫిర్యాదు, విచారణకు ఆదేశించారన్నారు. 2022 ఆగస్టులో బీటా సిటోస్టిరాల్‌తో రసాయనాలు కలిశాయని నివేదిక వచ్చిందని చెప్పారు. జఖీ=× ల్యాబ్ రిపోర్ట్ వస్తే.. దానిని సైతం తొక్కిపెట్టారన్నారు. 2024 జులై 23న చీణణదీ రిపోర్ట్ వచ్చిందని.. అందులోని అంశాలనే భగవంతుడు తనతో చెప్పించాడని సీఎం చంద్రబాబు తెలిపారు.జంతు కొవ్వు కలిసిందని తాను సొంతంగా చెప్పలేదని స్పష్టం చేశారు. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేయాలన్న నిబంధనను సైతం తొలగించారన్నారు. 2019 ఆగస్టులో టెండర్ నిబంధనల్లో సడలింపు చేశారని చెప్పారు. టర్నోవర్, పాల సేకరణ సామర్థ్యాన్ని కూడా తగ్గించారని పేర్కొన్నారు. 2020 జనవరిలో శ్రీ వైష్ణవి ప్లాంట్‌ను తనిఖీ చేసి.. ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా నెయ్యి సరఫరాకు అనుమతి ఇచ్చారన్నారు. కేజీకి రూ.329 చొప్పున భోలేబాబాకు నెయ్యి సరఫరా ఆర్డర్ ఇచ్చారని పేర్కొన్నారు. 2022 జూన్‌లో ఫతేపూర్‌లోని భోలేబాబా ప్లాంట్ తనిఖీ చేసి.. డబ్బులు ఇవ్వలేదని ఆ సంస్థపై అనర్హత వేటు వేశారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఒక పథకం ప్రకారం తిరుమల పవిత్రతను దెబ్బ తీసేందుకు కుట్ర చేశారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు.తిరుమలకు ఏ మతస్థులైనా రావొచ్చునని.. అన్యమతస్థులు శ్రీవారి దర్శనానికి వస్తే డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉందన్నారు. అధికారంలో ఉన్నామని నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించారని చెప్పారు. టెండర్ నిబంధనలను పూర్తిగా గాలికొదిలేశారన్నారు. నాటి టీటీడీ బోర్డు ఛైర్మన్ పీఏ చిన్నఅప్పన్న లంచం తీసుకుని దొరికిపోయారని చెప్పారు. ఇవన్నీ నాటి టీటీడీ ఛైర్మన్, బోర్డుకు తెలిసే జరిగాయని తెలిపారు. నాడు లడ్డూలో నాణ్యత తగ్గిపోయిందని చాలా ఆరోపణలు వచ్చాయని గుర్తు చేశారు. కల్తీ నెయ్యి తయారీకి ముఠాగా ఏర్పడ్డారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు.నాటి టీటీడీ ఛైర్మన్ పీఏ చిన్నప్పన్న రూ.4.5 కోట్ల లంచం తీసుకున్నారన్నారు. నకిలీ సర్టిఫికెట్లతో టెండర్లు దక్కించుకుని రసాయనాల నెయ్యి సరఫరా చేశారని తెలిపారు.తయారీకి వివిధ రకాల రసాయనాలు వినియోగించినట్లు దర్యాప్తులో తేలిందని సీఎం చంద్రబాబు తెలిపారు.

# జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారు.. మీకూ భాగస్వామ్యముందా



**అమరావతి, ఫిబ్రవరి 24:** ఏపీ అసెంబ్లీలో తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి వినియోగించిన కల్తీ నెయ్యిపై లఘు చర్చ కొనసాగుతోంది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్( సభలో మాట్లాడుతూ.. శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో నెయ్యి ఉపయోగించలేదని ఇప్పటికే తేలిపోయిందన్నారు. నెయ్యిలో రసాయనాలు కలవలేదని వైసీపీ అబద్ధాలు చెబుతోందని.. అందుకే తాము వివరణ ఇవ్వాల్సి వచ్చిందని పవన్ తెలిపారు. కల్తీ నెయ్యి తయారీలోనూ సృజనాత్మకత చూపించారని.. నెయ్యి కావాలంటే పాల నుంచే కాదు రసాయనాల నుంచీ తయారు చేయొచ్చని నిరూపించారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాధినేత తప్పు చేశారని తానెక్కడా చెప్పలేదని.. అప్పటి టీటీడీ పాలకమండలి తన బాధ్యత నిర్వహణలో విఫలమైందని విమర్శించారు.తాము ఏ ఒక్కరిపైనా ఆరోపణలు చేయడం లేదని.. జగన్ నియమించిన బోర్డు హయాంలోనే తప్పు జరిగిందని డిప్యూటీ సీఎం అన్నారు. నాటి టీటీడీ బోర్డు సభ్యులను మాజీ సీఎం జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారని ప్రశ్నించారు. 'దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవచ్చని జగన్ చెబితే సరిపోయేది.. వెనకేసుకొస్తున్నారంటే మీకూ భాగస్వామ్యం ఉన్నట్టే కదా?' అని అనుమానం వ్యక్తం చేశారు పవన్. అసలు నెయ్యిలో రసాయనాలు కలవలేదని వైసీపీ నేతలు చెప్పడమేంటని నిలదీశారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు కుట్ర జరిగిందని సిట్ తేల్చిందని చెప్పారు. నచ్చినవారికి కాంట్రాక్టులు ఇచ్చుకునేందుకు నిబంధనలు సడలించారని పవన్ ఆరోపించారు.రూ.20 కోట్ల లడ్డూలు రసాయనాల నెయ్యితో తయారైనట్టు తేలిందని, రసాయనాలతో తయారైన లక్ష లడ్డూలను అయోధ్యకు పంపారని ఈ సందర్భంగా పవన్ తెలిపారు. కల్తీ నెయ్యి కేసులో దోషులెవరైనా శిక్ష పడాల్సిందేనని స్పష్టం చేశారాయన. ఆ నెయ్యిలో.. ఏ రసాయనాలు ఉన్నాయో శ్రీవారికే తెలియాలన్నారు డిప్యూటీ సీఎం. నెయ్యిలో జంతు సంబంధ రసాయనాలు ఉన్నాయని ఎన్‌డీడీబీ(చీణణదీ) రిపోర్టు ఇచ్చిందని.. అది అసలు నెయ్యే కాదని సీబీఐ సిట్ రిపోర్ట్ ఇచ్చిందని తెలిపారు. ఇది స్వామివారికి కాకుండా ఇతర ఏ మతానికి జరిగినా దేశం గగ్గోలు పెట్టేదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదు



**అమరావతి, ఫిబ్రవరి 24:** కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గాయని, ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై శాసన మండలిలో చర్చ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడారు. సీఎం చంద్రబాబు తీసుకున్న చర్యల వల్లే 20 నెలల్లో రాష్ట్రంలో నేరాలు 6.6 శాతం తగ్గాయని, పోక్సో కేసులు 8 శాతం, మహిళలపై హత్యలు 45శాతం, సామూహిక అత్యాచారాలు 64 శాతం తగ్గాయని తెలిపారు గత ప్రభుత్వ హయాంలో శాంతి భద్రతలు లేవు కాబట్టే పెట్టుబడులు, పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని, బయటకు వచ్చిన మహిళ తిరిగి ఇంటికి వెళ్తుందో లేదో తెలియని దుస్థితి ఉండేదని అనిత విమర్శించారు. గత ప్రభుత్వం ప్లాన్ ఆఫ్ ఆక్షన్ ఇవ్వకపోవడం వల్ల రూ. 180 కోట్ల కేంద్ర నిధులు కోల్పోయామని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల టీడీపీ ఎమ్మెల్యే ఇంట్లో దొంగతనం కేసులో వైసీపీ గ్రామ సర్పంచ్ అరెస్టయ్యారని అన్నారు .ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ప్రస్తుత ప్రభుత్వం రాజకీయాల కోసం వాడకోవడం లేదని, అందువల్లే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 25 శాతం తగ్గాయని అనిత పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నివారణకు ప్రత్యేక కార్య క్రమం అమలు చేస్తున్నామని, ఇప్పటివరకు 96,940 కేజీల గంజాయి సీజ్ చేశామని తెలిపారు. అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబోలేటరీ భవన నిర్మాణాన్ని జగన్ ఆపేశారని, తాము ఫోరెన్సిక్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు .'రప్పా.. రప్పా.. నరుకుతాం' అని శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ రెచ్చగొట్టేలా మాట్లాడితే కేసు ఫైల్ చేశామని, వైసీపీ కార్యకర్తలు అసభ్యంగా మాట్లాడితే దాన్ని జగన్ సమర్థించడం దారుణమని అన్నారు. గీత దాటి రెచ్చ గొడుతూ మాట్లాడినా చూస్తూ ఊరుకునేందుకు ఇక్కడ సీఎంగా ఉన్నది జగన్ కాదని, చంద్రబాబు అని అనిత పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ నేతలు చేసిన ఆరాచకాల ఫలితంగానే వారు 151 నుంచి 11 సీట్లకు దిగజారారని విమర్శించారు.

# రాజమహేంద్రవరం కల్తీ పాల మరణాలు.. రెండు రోజుల ముందే, జనసేన పార్టీ నేత బొలిశెట్టి ఆసక్తికర ట్వీట్



**రాజమండ్రి :** రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటన అలజడి సృష్టిస్తోంది. కల్తీ పాలు తాగి ఇప్పటికే ఐదుగురు మృతి చెందారు. మరికొ ందరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటను సీరియస్‌గా తీసుకుంది. వైద్య బృందాలను పంపించి బాధితులందరికీ తక్షణం వైద్య సహాయం అందించాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాజమండ్రి పరిధిలోని లాలాచెరువు, దివాన్ చెరువు ప్రాంతాల్లోని పలు కాలనీలకు ఈ కల్తీ పాలు సరఫరా అయినట్లు తెలుస్తోంది. కోమరుకొండ మండలం నరసాపురం గ్రామానికి చెందిన గణేష్ అనే వ్యక్తి ఈ కుటుంబాలకు రోజూ పాలు సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మొత్తం 150 కుటుంబాలకు ఇతడు పాలు సరఫరా చేస్తున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనపై జనసేన పార్టీ నేత బొలిశెట్టి సత్యనారాయణ ఆసక్తికర ట్వీట్ చేశారు. పత్రికల్లో వచ్చిన వార్తల్ని ప్రస్తావిస్తూ.. 'రాజమండ్రి మరణాలకు అసలు కారణం పాలా లేక నీళ్ళా.. నిజానిజాలు నిష్పక్షపాతంగా తేలాల్సిన అవసరం ఉంది. రాజమండ్రిలో కల్తీ వల్ల ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం. కానీ, కనీసం పరీక్షా నివేదికలు కూడా రాకముందే అవి కేవలం పాల వల్ల జరిగిన మరణాలని నిర్ధారించి ముగింపు పలకడం సరికాదు. రాజమండ్రి మాత్రమే కాదు, రాష్ట్రమంతటా సంభవిస్తున్న అనేక మరణాలకు అసలు కారణం జల, వాయు, భూగర్భ కాలుష్యం! దీనిపై పర్యావరణ శాఖ మంత్రి గారు ప్రత్యేక దృష్టి సారించాలి ప్రతి చోటా ప్రజలను భాగస్వామ్యం చేయాలి. కేవలం రివ్యూలతోనో లేదా అసెంబ్లీలో మాట్లాడితేనో సమస్య సద్దుమణగదు .. కాలుష్య నియంత్రణ మండలి క్షేత్ర స్థాయిలో తన బాధ్యతను నిర్వర్తించేలా చేయాలి. వారి పనితీరు మరియు తీసుకునే కఠిన చర్యలు ప్రజలకు ప్రత్యక్షంగా కనబడాలి' అన్నారు.'4 ఏళ్ల క్రితమే నేను, వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ రాజేంద్ర సింగ్ గారితో కలిసి చావుకు భయపడకుండా ఏపీ పేపర్ మిల్స్, రాజమండ్రి మున్సిపాలిటీ వ్యర్థాలు, ఆంధ్రా షుగర్స్ విడు దల చేస్తున్న కాలుష్యం గోదావరిని ఎలా విషతుల్యం చేస్తున్నాయో చూసి వాటిని వివరిస్తూ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశాం.

# పీవీ సునీల్‌కుమార్ రిటైర్మెంట్ వరకు సస్పెన్షన్‌లోనే.



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్‌కుమార్ సస్పెన్షన్‌ను ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఈ నెల 24తో ఆయన సస్పెన్షన్ గడువు ముగియనుండటంతో.. ఈ నెల 18న రివ్యూ కమిటీ భేటీ అయ్యింది. ఈ మేరకు అందుకు అనుగుణంగా మరోసారి ఆ గడువును పొడిగించారు.. సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. పీవీ సునీల్ కుమార్‌పై క్రిమినల్ ప్రొసీడింగ్స్ నమోదయ్యాయి.. అవి తొలగేంతవరకు లేని పక్షంలో జూన్ 30న పదవీవిరమణ చేసే వరకూ.. ఈ రెండింటిలో ఏది ముందైతే అప్పటి వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని ప్రభుత్వం తెలిపింది. ఒకవేళ సునీల్‌కుమార్‌పై సస్పెన్షన్ తొలగిస్తే.. ఆయనపై ఉన్న కేసులో విచారణను ప్రభావితం చేసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలు, సాక్ష్యాలు తారుమారు చేసే ప్రమాదం ఉందని ఈ నిర్ణయం తీసుకున్నారట.ఏపీ ప్రభుత్వం 2025 మార్చి 2న పీవీ సునీల్‌కుమార్‌ను మొదటిసారి సస్పెండ్ చేసింది. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండా విదేశాలకు వెళ్లారన్న అభియోగాలు ఉన్నాయి.. అందుకే నిబంధనలకు విరుద్ధంగా వెళ్లినందుకు సస్పెండ్ చేయగా.. అది కొనసాగుతోంది. 2025 ఆగస్టు 28 వరకూ..ఈ ఏడాది ఫిబ్రవరి 24 వరకూ మరోసారి సస్పెన్షన్ పొడిగించారు. అలాగే అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగం, రఘురామకృష్ణరాజును కస్టడీలో హింసించిన కేసుల్లో సునీల్ కుమార్‌పై విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. అలాగే సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వం తీసుకున్న క్రమశిక్షణ చర్యలపై వ్యాఖ్యలు చేసిన అంశంపై నివేదిక ఇంకా సమర్పించలేదు.

# 'జయలలిత జయంతికి గుడ్‌న్యూస్'- కొత్త పార్టీపై శశికళ పరోక్ష సంకేతాలు

**తమిళనాడు :** మాజీ ముఖ్యమంత్రి జయలలిత జయంతి వేళ ఆమె స్నేహితురాలు, అన్నాడీఎంకే బహిష్కృత నాయకురాలు వీకే శశికళ కీలక ప్రకటన చేశారు. జయలలిత జయంతి వేడుకలకు ముందు శుభవార్త వస్తుందని వ్యాఖ్యానించారు. అన్నాడీఎంకే నుంచి బహిష్కరణకు గురైన నేపథ్యంలో శశికళ కొత్త రాజకీయ పార్టీని ప్రారంభిస్తారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో శశికళ తాజాగా చేసిన వ్యాఖ్యలకు రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది. జయలలితకు నివాళులర్పించిన అనంతరం శశికళ చేసిన వ్యాఖ్యలు తాను కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయబోతున్నానని ఆమె పరోక్షంగా సంకేతాలు ఇచ్చినట్లు అయ్యింది.ఫిబ్రవరి 24 (మంగళవారం) తమిళనాడు మాజీ సీఎం జయలలిత జయంతి. ఈ క్రమంలో శశికళ అన్నాడీఎంకే వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎంజీ రామచంద్రన్, జయలలిత స్మారక మందిరాల వద్ద పుష్పగుచ్ఛాలు పెట్టి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తన రాజకీయ అరంగేట్రం గురించి శశికళ పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. “ఈ రోజు అమ్మ (జయలలిత) పుట్టినరోజు సందర్భంగా ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఆ కార్యక్రమంలో శుభవార్త వస్తుంది. “ అని వ్యాఖ్యానించారు.పార్టీ నుంచి సస్పెండ్మాజీ సీఎం జయలలిత 2016 డిసెంబర్‌లో మరణించడంతో, అప్పట్లో ఆమె నెచ్చెలి శశికళ అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టారు. అంతలోనే శశికళ అక్రమాస్తుల కేసులో జైలుకు వెళ్లారు. దీంతో ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కాగా, తమిళనాడులో మరికొద్ది నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఫిబ్రవరి నెల ప్రారంభంలో శశికళ చెన్నైలో తన మద్దతుదా



రులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శశికళ సన్నిహితుడు అరసన్ కీలక వ్యాఖ్యలు చేశారు.

తాము చిన్నమ్మతోనే (శశికళ) ఉన్నామని, ఆమెకు అండగా నిలుస్తామని అరసన్ అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో శశికళ ఏ నిర్ణయం తీసుకున్నా తాము అందుకు కట్టుబడి ఉంటామని తెలిపారు. తాను చిన్నప్పటి నుంచి వీకే శశికళ, ఆమె భర్త నటరాజన్‌కు చాలా నమ్మకమైన మద్దతుదారుడినని చెప్పారు. ఎప్పటికీ అలాగే కొనసాగుతానని స్పష్టం చేశారు. అయితే 2026లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు శశికళ తన మద్దతుదారులతో సమావేశం అవ్వడం, ఇతర పరిస్థితులను బట్టి ఆమె కొత్త పార్టీ పెట్టనున్నారని వార్తలు వినిపించాయి. అందుకు తగ్గట్లుగానే జయలలిత జయంతి నాడు శశికళ పరోక్ష సంకేతాలు ఇచ్చారు.మోదీ, అమిత్ షా నివాళులుమరోవైపు, జయలలిత 78వ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్రహోం మంత్రి అమిత్ షా ఆమెకు నివాళులర్పించారు. జయలలిత సేవలను గుర్తు చేసుకున్నారు. తమిళనాడులో సంక్షేమ ఆధారిత పాలన, మహిళా సాధికారత, సమగ్రాభివృద్ధికి పాటుపడిన ఆకర్షణీయమైన నాయకురాలు, అత్యుత్తమ పాలనాదక్షత కలిగిన నేత జయలలిత అని మోదీ కొనియాడారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.“జయలలితను ఆమె జయంతి సందర్భంగా స్మరించుకుంటున్నాం. ఆకర్షణీయ నాయకురాలిగా, అత్యుత్తమ పాలనాదక్షత కలిగిన నేతగా ఆమె ప్రజల హృదయాల్లో చోటు సంపాదించుకున్నారు. ఆమె జీవిత ప్రయాణం అపారమైన ధైర్యం, దృఢ సంకల్పంతో కూడుకున్నది. తమిళనాడు ముఖ్యమంత్రిగా మహిళా సాధికారత, సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధిపై బలమైన సంకల్పంతో సంక్షేమ ఆధారిత పాలనను ఆమె కొనసాగించారు.” అని మోదీ పేర్కొన్నారు.‘పేదల సంక్షేమం, మహిళల హక్కుల కోసం జయలలిత కృషి చేశారు’అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ సైతం జయలలితకు నివాళులర్పించారు. ఈ క్రమంలో తమిళనాడులోని పేదల సంక్షేమం, మహిళల సాధికారత కోసం జయలలిత చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. “తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, ప్రజానాయకురాలు జె. జయలలిత జయంతి సందర్భంగా ఆమెకు నా హృదయపూర్వక నివాళులు. పేదల సంక్షేమం, మహిళల సాధికారత కోసం ఆమె అంకితభావంతో కృషి చేశారు. తమిళనాడును అభివృద్ధి పథంలో నడిపించారు. ఆమె పరిపాలన ప్రయోజనాలు సమాజంలోని చివరి వ్యక్తికి కూడా చేరేలా చూసుకున్నారు. ప్రజా సేవ పట్ల ఆమె నిబద్ధత ఎప్పటికీ అందరికీ ప్రేరణగా ఉంటుంది.” అని అమిత్ షా ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# గుబులు రేపుతున్న బర్డ్ ఫ్లూ




**చెన్నై:** ఆంధ్ర రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ ప్రబలుతోందని వస్తున్న వార్తలతో రాష్ట్రప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్‌ల వద్ద పర్యవేక్షణ తీవ్రతరం చేశారు. చిత్తూరు, తిరుపతితదితర జిల్లాల్లోని 50కి పైగా గ్రామాల్లో బర్డ్‌ఫ్లూతో వందలాది కోళ్లు మృతిచెందుతున్నట్లు అందిన వార్తలతో.. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ అధికారులు, ఆంధ్ర-తమిళనాడు సరిహద్దుల్లోని చెక్‌పోస్ట్?ల వద్ద ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు.తిరువళ్లూర్ జిల్లా తిరుత్తణి- పొన్‌పాడి, ఊత్తుకోట- పెరియపాళయం, గుమ్మిడిపూండి- పొత్తికుళం తదితర మూడు ప్రాంతాల్లోని చెక్‌పోస్టుల వద్ద వారం రోజులుగా పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి తనిఖీలు చేపట్టారు. ఆంధ్ర(గూఅస్ట్రు) రాష్ట్రం నుంచి వచ్చే సరుకు ఆటోలు, వ్యాన్, లారీ తదితర వాహనాల్లో గుడ్లు, కోళ్లు, కోళ్ల దాణా తదితరాలు తీసుకొచ్చే వాహనాల టైర్లకు క్రిమినాశిని మందులు పిచికారీ చేసిన అనంతరం రాష్ట్రంలోకి అనుమతిస్తున్నారు. బర్డ్ ఫ్లూ బాధిత ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను వెనక్కి తిప్పి పంపుతున్నారు.

# కేరళ పేరును ‘కేరళం’గా మారుస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం

**కేరళ :** రాష్ట్రం పేరు కేరళమ్‌గా మారనుంది. పెండింగ్‌లో ఉన్న ఈ ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. పేరు మార్పుపై కేంద్రాన్ని అభ్యర్థిస్తూ కేరళ అసెంబ్లీ తీర్మానం చేసి పం పటంతో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. కేరళ రాష్ట్రం పేరు మార్పుపై 2023లో అసెంబ్లీ తీర్మా నం చేసింది.ఈ విషయమై విజయన్ ప్రభుత్వానికి



బీజేపీ మద్దతు ఇచ్చింది. ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ సీఎంకు లేఖ రాశారు. కేరళ అసలు పేరు కేరళమ్ కానీ బ్రిటిషర్లు తమ సౌలభ్యం కోసం మార్చారని, రాష్ట్ర సంస్కృతికి అనుగుణంగా పేరును సరిదిద్దుతున్నామని పేర్కొన్నారు. కేంద్ర క్యాబినెట్ ఆమోదించటంతో ఆర్టికల్ 3ప్రకారం కేరళ పేరును కేరళమ్‌గా సవరిస్తారు. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో పేర్కొన్న అన్ని భాషల్లో మార్పులు చేస్తారు.

# టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిన ఎయిర్ అంబులెన్స్- ఏడుగురు మృతి

**ఝార్ఖండ్ :** ఝార్ఖండ్‌లోని ఛత్రా జిల్లాలో ఎయిర్ అంబులెన్స్ కుప్పకూలి ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. కాలిన గాయాలతో విషమ పరిస్థితుల్లో ఉన్న రోగిని చికిత్స కోసం రాంచీ నుంచి దిల్లీకి తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ విషయాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తెలిపింది.రెడ్‌బర్డ్ ఎయిర్‌వేస్‌కు చెందిన బీచ్‌క్రాఫ్ట్ జ90 ( వీటీ-ఏజేవీ) విమానం సోమవారం సాయంత్రం 7:11 గంటలకు రాంచీ నుంచి బయలుదేరింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే వాతావరణం ప్రతికూలంగా మారడంతో, విమాన మార్గాన్ని మళ్లించాలని పైలట్లు కోల్‌కతా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ)ను కోరారు. అయితే, రాత్రి 7:34 గంటలకు కోల్‌కతా ఏటీసీ రాడార్‌తో విమానానికి సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. ఈ క్రమంలో వారణాసికి ఆగ్నేయంగా 100 నాటికల్ మైళ్ల దూరంలో విమానం అదృశ్యమైనట్లు గుర్తించారు. చివరకు ఛత్రా జిల్లా సిమారియా బ్లాక్‌లోని కసారియా పంచాయితీ పరిధిలోని దట్టమైన అడవుల్లో విమానం కూలిపోయినట్లు అధికారులు ధృవీకరించారు. విమానంలో ఉన్న ఏడుగురు మృతి చెందినట్లు డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు.విమానంలో ఉన్నది వీరేగ్యాస్ సిలిండర్ పేలుడు వల్ల 63శాతం కాలిన గాయాలతో రాంచీలోని దేవ్ కమల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంజయ్ కుమార్ (41) అనే రోగిని మెరుగైన వైద్యం కోసం దిల్లీకి తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రోగితో పాటు డాక్టర్ వికాస్ కుమార్ గుప్తా, పారామెడిక్ సిబ్బంది సచిన్



కుమార్ మిశ్రా, రోగి సహాయకులు అర్చన దేవి, ధూరు కుమార్, సీనియర్ పైలట్ కెప్టెన్ వివేక్ వికాస్ భగత్, కో-పైలట్ కెప్టెన్ సవరాజ్‌దీప్ సింగ్ ఉన్నారు.వాతావరణం వల్లే విమాన ప్రమాదం!ఉరుములతో కూడిన వర్షం వల్ల ఈ విమానం ప్రమాదం జరిగి ఉండవచ్చని ఛత్రా డిప్యూటీ కమిషనర్ కీర్తి శ్రీ తెలిపారు. ‘ప్రమాదం జరిగిన కసారియా అటవీ ప్రాంతం దట్టమైన చెట్లు, కొండలతో కూడుకున్నది. దీనికి తోడు రాత్రి సమయం కావడంతో సహాయక చర్యలు చేపట్టడం అధికారులకు సవాల్‌గా మారింది. విమానం కూలిన ధాటికి పూర్తిగా తునాతునకలయ్యింది. దురదృష్టవశాత్తు, విమానంలోని ఏడుగురు మరణించారు. ఉరుములతో కూడిన వర్షం కారణంగా అది విమానం కూలిపోయినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. విమానయాన అధికారుల వివరణాత్మక దర్యాప్తు తర్వాత కచ్చితమైన కారణం తెలుస్తోంది’ అని కిర్తీ శ్రీ పేర్కొన్నారు.విమాన ప్రమాదం జరిగిందని తమకు 10 గంటల ప్రాంతంలో సమాచారం వచ్చినట్లు ఎస్?పీ సమిత్ కుమార్ అగర్వాల్ తెలిపారు. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారని తెలిపారు. దర్యాప్తు కోసం దిల్లీ బృందం ఘటనా స్థలానికి వచ్చి బ్లాక్? బాక్స్? కోసం ప్రయత్నిస్తోందని చెప్పారు.భారత విమానయాన మండలి విచారంమరోవైపు ఈ ఘటనపై భారత విమానయాన మండలి విచారం వ్యక్తం చేసింది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని చెప్పింది. ఈ క్లిష్ట సమయంలో వారికి అండగా నిలుసామని చెప్పింది. ప్రస్తుతం ఈ ప్రమాదంపై అధికారులు ప్రారంభించిన దర్యాప్తును స్వాగిస్తున్నామని చెప్పింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా నివారించేందుకు సమగ్రమై, పారదర్శక దర్యాప్తు అవసమని తెలిపింది.విమాన భద్రతా లోపాలపై భయాలుఇటీవల జరుగుతున్న వరుస విమాన ప్రమాదాలు భయాందోళన కలిగిస్తున్నాయి. గత నెల మహారాష్ట్రలో జరిగిన విమాన ప్రమాదం తర్వాత దేశంలో జరిగిన మరో పెద్ద ప్రమాదం ఇది. ఇది ఉండగా, ప్రమాదానికి గురైన విమాన సంస్థ ‘రెడ్‌బర్డ్ ఎయిర్‌వేస్’కు చెందిన విమానాలపై గతంలోనే కొన్ని ఆరోపణలు ఉన్నాయి. అలాగే, కేంద్ర విమానయాన శాఖ ఈ ఘటనపై ఉన్నత స్థాయి దర్యాప్తుకు ఆదేశించింది. విమానంలోని ‘బ్లాక్ బాక్స్’ లభిస్తే ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు తెలుస్తాయని అధికారులు భావిస్తున్నారు.

# పోక్సో కేసు ముందస్తు బెయిలు పిటిషన్ వేసిన స్వామి అవిముక్తేశ్వరానంద



**ప్రయాగరాజ్:** చిన్న పిల్లలపై లైంగిక వేధింపుల కేసులో జ్యోతిర్మఠం శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. ముందస్తు బెయిలుకు దరఖాస్తు చేసుకున్నారు. ఆయన తరఫున న్యాయవాదులు రాజర్షి గుప్తా, సుదాన్షు కుమార్, శ్రీ ప్రకాష్ ఈ పిటిషన్ వేశారు.అవిముక్తేశ్వరానందపై తులసి పీఠాదీశ్వర్ స్వామి రామభద్రాచార్య శిష్యుడు అశుతోష్ బ్రహ్మచారి సెక్షన్ 173(4) కింద జిల్లా కోర్టులో ఫిర్యాదు చేశారు. గురుసేవ పేరుతో గురుకులంలోను, మాఘమేళాలోనూ పలుమార్లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు విచారణ జరిపిన పోక్సో ప్రత్యేక కోర్టు ఏడీజే వినోద్ కుమార్ చౌరాసియా దీనిపై కేసు నమోదు చేసి, విచారణ జరపాలని ప్రయాగరాజ్‌లోని ఝూన్సీ పోలీస్ స్టేషన్ అధికారులను ఇటీవల ఆదేశించారు. కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో అవిముక్తేశ్వరానంద, ఆయన శిష్యుడు ముకుందానంద్ గిరి, మరో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులపై ఝూన్సీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పోక్సో చట్టంలోని వివిధ సెక్షన్ల కింద ఈ కేసు నమోదైంది. అయితే ఇది తప్పుడు కేసని అవిముక్తేశ్వరానంద తెలిపారు

# రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా అమెరికాతో ట్రేడ్ డీల్

**భోపాల్ :** యుద్ధ నిర్ణయాల నుంచి అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల వరకు అన్ని అంశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఏకపక్షంగా వ్యవ హరిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశ భద్రత, రైతుల ప్రయోజనాలు, పార్లమెంటరీ వ్యవస్థ అన్నీ ప్రమాదంలో పడుతున్నాయని అన్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ వేదికగా జరిగిన రైతు మహాచౌపాల్ సభలో పాల్గొన్న రాహుల్, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు.ప్రధాని స్పందించలేదు: రాహుల్మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే తన పుస్తకంలోని చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన రాహుల్, చైనా ట్యాంకులు సరిహద్దుల్లోకి వచ్చినప్పుడు ఆదేశాల కోసం రక్షణ మంత్రికి ఫోన్ చేసినా స్పందన రాలేదని నరవణే రాశారని చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఎవరూ స్పందించలేదని ఆయన పేర్కొన్నారని తెలిపారు. చివరికి యుద్ధ నిర్ణయం ప్రధాని తీసుకోవాల్సి



ఉన్నప్పటికీ, అప్పటి ప్రధాని స్పందించలేదని, ఆర్మీ చీఫ్‌ను ఒంటరిగా వదిలేశారని రాహుల్ వ్యాఖ్యానించారు. యుద్ధం చేయాలా వద్దా అన్నది రాజకీయ నిర్ణయమని, అది సైన్యానికి మోపలేమని స్పష్టం చేశారు.వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా అమెరికాతో ఒప్పందం!ఇక ఇండో-- యూఎస్ ట్రేడ్ ఒప్పం దంపై కూడా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాతో కుదిరిన ఈ ఒప్పందం రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకమని, వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా ఉందని చెప్పారు. ఐదు నెలల పాటు వ్యవసాయ ఉత్పత్తుల అంశం కారణంగా ఈ ఒప్పందం నిలిచిపోయిందని, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రభుత్వం కూడా అంగీకరించలేదని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ నుంచి బయటకు వెళ్లి నేరుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్?కు ఫోన్ చేసి ఒప్పందానికి సిద్ధమని చెప్పారని ఆరోపించారు.

# నీట్ పరీక్ష కోసం ఒత్తిడి- తండ్రిని చంపి ముక్కలు చేసిన కుమారుడు- ఆపై డ్రమ్ములో దాచిపెట్టి!

**ఉత్తర్‌ప్రదేశ్ :** నీట్ పరీక్షకు సిద్ధం కావాలని పదే పదే ఒత్తిడి చేయడంతో తండ్రినే అత్యంత దారుణంగా చంపాడు ఓ కొడుకు. అక్కడితో అగకుండా మృతదేహాన్ని ముక్కలుగా నరికాడు. కొన్నింటిని బయట పడేయగా, మొండెంను ఇంట్లోనే ఓ డ్రమ్‌లో దాచిపెట్టాడు. కుటుంబ సభ్యులు మిస్సింగ్ కేసు నమోదు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ దారుణమైన ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లో



జరిగింది.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, మృతుడు లఖ్‌నవూకు చెందిన మన్వేంద్ర సింగ్ (49)గా గుర్తించారు. ఆయన పాథాలజీ ల్యాబ్ నిర్వహించడంతో పాటు మద్యం వ్యాపారం కూడా చేస్తుండేవారు. భార్య తొమ్మిదేళ్ల క్రితం మరణించగా, కుమారుడు అక్షత్ ప్రతాప్ సింగ్ అలియాస్ రాజా (19), కుమార్తె సాక్షి కలిసి నివసించేవారు. అక్షత్ ఇంటర్మీడియట్(బైపీసీ) పూర్తి చేసి ప్రస్తుతం డిగ్రీ చదువుతున్నాడు.దుర్వాసనతో వెలుగులోకి వచ్చిన ఘటనఫిబ్రవరి 20 నుంచి తన తండ్రి మన్వేంద్ర కనిపించలేదంటూ అక్షత్ పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం (ఫిబ్రవరి 23) సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో మన్వేంద్ర ఇంటి నుంచి దుర్వాసన వస్తోందని పొరుగువారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఇంటిని తనిఖీ చేయగా డ్రమ్?లో శరీరం భాగం కనిపించింది. దీంతో అక్షత్‌ను విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. నీట్ పరీక్షకు సిద్ధం కావాలని పదేపదే తనపై మన్వేంద్ర ఒత్తిడి చేయడంతో తానే హత్య చేసినట్లు అక్షత్ ఒప్పుకున్నాడు. డాక్టర్ అవ్వడం ఇష్టం లేదని ఎన్నిసార్లు చెప్పినా తన తండ్రి వినిపించుకోలేదని తనను రోజూ తిడుతూ ఒత్తిడి చేసేవాడిని అందుకే హత్య చేసినట్లు పేర్కొన్నాడు.డ్రమ్‌లో సగ భాగంఫిబ్రవరి 20న తెల్లవారుజామున 4:30 గంటల సమయంలో నీట్ పరీక్ష విషయంపై తన తండ్రితో అక్షత్?కు వాగ్వాదం జరిగిందని డీసీపీ విక్రమ్ వీర్ సింగ్ తెలిపారు. ఆగ్రహానికి గురైన అక్షత్ తండ్రిపై రైఫిల్‌తో కాల్పులు జరిపాడు. ఘటనాస్థలంలోనే మన్వేంద్ర సింగ్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఫిబ్రవరి 20 నుంచి 23 మధ్యలో మృతదేహాన్ని పారవేయడానికి కుట్ర పన్నినట్లు చెప్పారు. రంపంతో రెండు చేతులను వేరు చేసి, అవి ప్లాస్టిక్ కవర్‌తో చుట్టి, కారులో పెట్టినట్లు పేర్కొన్నారు. తర్వాత వాటిని పరా పోలీస్ స్టేషన్ పరిధిలోని సదరౌనా ప్రాంతంలో పారేసినట్లు చెప్పడాని తెలిపారు. మిగిలిన శరీర భాగాన్ని ఇంటి గ్రౌండ్ ఫ్లోర్‌లోని డ్రమ్‌లో దాచినట్టు పోలీసులు పేర్కొన్నారు.

# ప్రతి కుటుంబానికి రూ.10,000 సహాయం

**తమిళనాడు:** రాజకీయాల్లో ఎన్నికల వేడి రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీ అయిన అన్నాడీఎంకే తన ఎన్నికల హామీలను వరుసగా ప్రకటిస్తూ ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది. పార్టీ ప్రధాన కార్యదర్శి కె. పళనిస్వామి పలు సంక్షేమ పథకాలను ప్రకటిస్తూ ప్రస్తుత ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. ప్రతి కుటుంబానికీ ఎలాంటి వివక్ష లేకుండా పథకాల ప్రయోజనాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. పెట్టుబడులు రాబట్టి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు!కరోనా కాలంలో తమ ప్రభుత్వం అత్యుత్తమ పాలన అందించిందని గుర్తుచేసిన పళనిస్వామి, రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతూ ప్రకటించిన పథకాలన్నీ సమర్థంగా అమలు చేస్తామని చెప్పారు. గతంలో తమ పాలనలో పరిశ్రమల అభివృద్ధికి పెద్దపీట వేసి ఉపాధి అవకాశాలు సృష్టించామని తెలిపారు. ముఖ్యంగా దివంగత ముఖ్యమంత్రి జయలలిత నిర్వహించిన ఇన్వెస్టర్స్ కాన్ఫరెన్స్‌ల వల్ల రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు వచ్చాయని, అదే తరహాలో మళ్లీ పెట్టుబడులు రాబట్టి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామన్న పళనిస్వామిచేనేత కార్మికులకు కూడా ఊరటనిచ్చే నిర్ణయాలను ప్రకటించారు. ప్రస్తుతం హ్యాండ్‌లూమ్ వీవర్లకు ఇస్తున్న ఉచిత



విద్యుత్‌ను 300 యూనిట్ల నుంచి 450 యూనిట్లకు పెంచుతామని, పవర్‌లూమ్ కార్మికులకు 1,000 యూనిట్ల నుంచి 1,400 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని తెలిపారు. పట్టణాల్లో ఫుట్‌పాత్‌లపై చిన్నచిన్న దుకాణాలు నడుపుతున్న వ్యాపారులు సహకార బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని పేర్కొన్నారు.గ్రాడ్యుయేట్లకు నెలకు రూ.2,000, ప్లస్ టూ వరకు చదివిన వారికి నెలకు రూ. 1,000నిరుద్యోగులకు ఆర్థిక సహాయం అందించే ప్రత్యేక పథకాలను కూడా ప్రకటించారు. ఉద్యోగ మార్పిడి కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న గ్రాడ్యుయేట్లకు నెలకు రూ.2,000, ప్లస్ టూ వరకు చదివిన వారికి నెలకు రూ.1,000 చొప్పున భృతి ఇస్తామని వెల్లడించారు. మత్స్యకారులకు వార్షిక వేట నిషేధ కాలంలో ఇస్తున్న సహాయాన్ని రూ.8,000 నుంచి రూ.12,000కు పెంచుతామని చెప్పారు. అలాగే ప్రతి ఏడాది తై పొంగల్ సందర్భంగా ఇచ్చే గిఫ్ట్ హ్యాంపర్‌తో పాటు అదనంగా రూ.1,000 నగదు అందిస్తామని హామీ ఇచ్చారు.డీఎంకే వల్ల కష్టాల్లో పడ్డ ప్రజల జీవితంఆ తర్వాత ప్రతి కుటుంబానికి రూ.10,000 ఉపశమన సహాయం అందిస్తామని ప్రకటించారు. ధరల పెరుగుదల, పన్నుల భారం కారణంగా సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుత అధికార పార్టీ డీఎంకేపై తీవ్ర విమర్శలు గుప్పించిన పళనిస్వామి, ప్రభుత్వం వెంటిలేటర్‌పై ఉందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ నాయకత్వంలోని పాలనలో ఐదేళ్లుగా నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయని, పన్నుల భారంతో ప్రజల జీవితం కష్టాల్లో పడిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు ఉపశమనం కల్పించేందుకే ఈ సంక్షేమ హామీలను ఇస్తున్నామని తెలిపారు.

# చెవుడు ముంచుకొస్తోంది జాగ్రత్త.. 2050 నాటికి ప్రతి నలుగురిలో ఒకరికి వినికిడి సమస్యే! మీ చెవులను ఇలా కాపాడుకోండి



ఈ సమస్య కేవలం వృద్ధులకు మాత్రమే పరిమితం కాకుండా, చిన్న పిల్లల నుండి యువత వరకు అందరినీ వేధిస్తోంది. ముఖ్యంగా పేద దేశాల్లో వైద్య సదుపాయాలు లేకపోవడం వల్ల 80 శాతం మంది బాధితులు నరకం అనుభవిస్తున్నారు. భవిష్యత్తులో ఈ సమస్య ఎంత తీవ్రంగా మారబోతోంది? మనం చేస్తున్న చిన్న తప్పులు మన వినికిడి శక్తిని ఎలా హరిస్తున్నాయో తెలుసుకుందాం..పొంచి ఉన్న ముప్పు..ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం 12 నుండి 35 ఏళ్ల మధ్య వయసున్న సుమారు ఒక బిలియన్ మంది యువత ప్రమాదంలో ఉన్నారు. దీనికి ప్రధాన కారణం స్మార్ట్‌ఫోన్లు, హెడ్‌ఫోన్ల ద్వారా అతి ఎక్కువ శబ్దంతో సంగీతం వినడం. భారీ శబ్దాల మధ్య గంటల తరబడి గడపడం వల్ల చెవిలోని సున్నితమైన నరాలు దెబ్బతింటున్నాయి. దీనివల్ల చిన్న వయసులోనే వినికిడి లోపం బారిన పడుతున్నారు. పిల్లల్లో వచ్చే వినికిడి సమస్యల్లో దాదాపు 60 శాతం కేసులు నివారించదగినవే అని వైద్యులు చెబుతున్నారు. సరైన సమయంలో పిల్లలకు టీకాలు వేయించాలి. గర్భధారణ సమయంలో, ప్రసవం తర్వాత మెరుగైన జాగ్రత్తలు తీసుకోవాలి. చెవిలో వచ్చే చిన్నపాటి ఇన్‌ఫెక్షన్లకు కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స అందించడం ఉత్తమం.చాలా దేశాల్లో చెవి, ముక్కు, గొంతు నిపుణులు (ఐఎన్‌టీ)... (జుచీ), ఆడియాలజిస్టుల కొరత తీవ్రంగా ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వినికిడి పరీక్షలు చేసే సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రారంభ దశలో సమస్యను గుర్తించలేకపోతున్నారు. వినికిడి సమస్య అనేది కేవలం మాట వినపడకపోవడమే కాదు, ఇది మనిషిని మానసిక ఆందోళనకు గురిచేస్తుంది. సామాజికంగా ఒంటరితనం, ఉద్యోగాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి. వినికిడి సేవల్లో ప్రభుత్వం పెట్టే ప్రతి ఒక డాలర్ పెట్టుబడికి 16 డాలర్ల సామాజిక మరియు ఆర్థిక లాభం లభిస్తుందని ఔనూ అంచనా వేసింది.ఆధునిక సాంకేతికత అందుబాటులోకి రావడంతో హియరింగ్ ఎయిడ్‌లు, కాక్లియర్ ఇంప్లాంట్లు, స్పీచ్ థెరపీ వంటి పరిష్కారాలు ఇప్పుడు సులభంగా దొరుకుతున్నాయి. తక్కువ వనరులు ఉన్న ప్రాంతాల్లో కూడా ప్రాథమిక పరీక్షలు నిర్వహించడం ద్వారా ఈ భారాన్ని తగ్గించవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిక ప్రకారం, 2050 నాటికి ప్రతి నలుగురిలో ఒకరికి వినికిడి సమస్య వచ్చే అవకాశం ఉంది. శబ్ద కాలుష్యం పెరగడం, జీవనశైలి మారడం దీనికి ప్రధాన కారణాలు. ఇప్పుడే మనం మేల్కోకపోతే భవిష్యత్తు తరం నిశ్శబ్దంగా ఉండిపోవాల్సి వస్తుంది.చేయాల్సిన పనులు..హెడ్‌ఫోన్ల వాడకాన్ని తగ్గించడం లేదా తక్కువ శబ్దంతో వినడం.భారీ శబ్దాలు వచ్చే ప్రాంతాల్లో ఇయర్ ప్లగ్స్ ధరించడం.క్రమం తప్పకుండా చెవి పరీక్షలు చేయించుకోవడం.పరిసరాల్లో శబ్ద కాలుష్యాన్ని తగ్గించడం.వినికిడి అనేది ప్రకృతి మనకు ఇచ్చిన గొప్ప వరం. దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉంది. చిన్న చిన్న జాగ్రత్తలు పాటించడం వల్ల ఈ పెనుముప్పు నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చు.

# ఇంట్లో కాలుష్యం తగ్గించే మొక్కలు ఇవే – మరి ఈ మొక్కల లాభాలు ఏంటో తెలుసా!



వాయు కాలుష్యం, ధ్వని కాలుష్యం, నీటి కాలుష్యం. వీటి గురించి మనం తరచూ మాట్లాడుకుంటూనే ఉంటాం. మరి ఎప్పుడైనా ఇంట్లోని కాలుష్యం గురించి ఆలోచించారా? వంట నూనెల నుంచి ఫ్లోర్ క్లీనర్ల వరకు ఎన్నో రసాయనాలు గృహంలోని గాలి నాణ్యతను దెబ్బతీస్తున్నాయని మీకు తెలుసా? మనకు తెలియకుండానే ఇవి మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇలాంటి కాలుష్యానికి ఇప్పుడు విరుగుడు వచ్చేసింది. కొన్ని రకాల మొక్కలు పెంచడం ద్వారా ఇంట్లో వెలువడే కాలుష్యాన్నిఅరికట్టి గాలి నాణ్యతను పెంచుకోవచ్చు. తక్కువ ఖర్చుతోనే సులభంగా వీటి పెంపకం చేపట్టవచ్చు. ఎయిర్ ప్యూరిఫైయర్‌ల కంటే కూడా ఈ మొక్కలు అద్భుతంగా పని చేస్తాయి. మరి ఏమిటా మొక్కలు. దీని ద్వారా ఏయే లాభాలు కల్గనున్నాయి. వీటిపై నిపుణులు ఏమంటున్నారు.

ఇంట్లో మొక్కలు పెట్టుకుంటే ఎన్నో లాభాలు : పట్టణీకరణతో ఇరుకు గదులున్న ఇళ్లు పెరుగుతున్నాయి. అపార్ట్ మెంట్లలో ఉండే ఫ్లాట్లలో అయితే సరైన వెంటిలేషన్ సౌకర్యం కూడా ఉండట్లేదు. చివరకు మనం వాడే డిటర్జెంట్లు, ఫ్లోర్ క్లీనింగ్‌లలో ఉండే రసాయనాలూ బయటకు వెళ్లడం లేదు. దీంతో ఇళ్లలో మనకు తెలియకుండానే కాలుష్యం కోరలు చాస్తోంది. గాలి నాణ్యత పడిపోతోంది. అయితే ఇంట్లో కొన్ని రకాల మొక్కలు పెంచుకుంటే స్వచ్ఛత చాలా వరకు మెరుగవుతుందని వైద్యులు చెబుతున్నారు. ఇందులో ఒకటి డ్రాకేనా. గాలి శుద్ధి చేయడంలో ఈ మొక్క అత్యంత ప్రాచుర్యం పొందింది. గాలి శుద్ధిలో డ్రాకెనా ముందు వరుసలో ఉంటుంది. ఈ మొక్కను సాంగ్ ఆఫ్ ఇండియాగా పిలుస్తారు. వివిధ రంగులు, ఆకర్షణీయమైన ఆకారాల్లో లభిస్తుంది. వేర్లు, విత్తనాలతోనే కాకుండా కాండాన్ని కత్తిరించి నాటినా 15 రోజుల్లో పెరుగుతుంది. దీనికి ఎక్కువ నీరు అవసరం ఉంటుంది. ఈ మొక్కలు ఎలాంటి సూర్యరశ్మి పరిస్థితుల్లోనైనా పెరుగుతాయి.

సుమారు 15 రంగుల్లో ఈ మొక్క : గాలి శుద్ధిలో కీలక పాత్ర పోషించే మరో మొక్క ఆంగ్లోనెమా. దీని ఆకులు వినూత్నంగా, ఆకర్షణీయంగా ఉంటాయి. సుమారు 15 రంగుల్లో ఈ మొక్కలు అందుబాటులో ఉన్నాయి. ఆకు అడుగు కంటే ఎక్కువగా పెరుగుతుంది. వీటికి పూలు పూస్తాయి. ఈ మొక్కకు విషపూరితమైన వాయువులను పీల్చుకునే స్వభావం ఉంది. దీనికి ప్రత్యేకంగా కాండం ఉండదు. దోమలను కూడా నివారిస్తుంది. సూర్యరశ్మి నేరుగా తగలకుండా వెలుగు సోకే చోట ఈ మొక్కని ఉంచాలి. ఈ మొక్కకు పూర్తిగా సేంద్రియ ఎరువునే వాడాలి. గాలి ఎక్కువగా వీచే ప్రదేశాల్లో వీటిని పెట్టకూడదు.

"మనం తప్పకుండా క్లీన్ చేసుకుంటూనే ఉండాలి. ప్రతి రోజూ కూడా సొంతగా క్లీన్ చేసుకోవడం, వాక్యూమ్? క్లీనర్?ని వాడుకోవడం అనేది అలవాటు చేసుకోవాలి. మనం చేస్తున్న దానికి చెదోడు వాదోడుగా కొన్ని మొక్కలు కూడా ఉపయోగపడుతాయి. మనీ ప్లాంట్స్ ఇళ్లలో పెట్టుకుంటే కూడా కొంత కాలుష్యాన్ని ఆబ్జర్ చేస్తాయి. అలాగే స్నేక్ ప్లాంట్స్, రబ్బర్? ప్లాంట్స్ నేచురల్‌గా ఉండేటువంటి మొక్కలు మన చుట్టూ పెట్టుకోవాలి. వీటిని ఎక్కువగా బెడ్రూమ్‌లో, లివింగ్ రూమ్స్ గానీ పెట్టుకుని నీళ్లు పోసుకోవడం, మధ్య మధ్యలో ఎండలో పెట్టుకుంటే చాలు. ఇలా పెట్టుకోవడం అందరూ అలవాటు చేసుకుంటే ఆరోగ్యం చాలా మెరుగుపడుతుంది." – డాక్టర్? దీక్ష, వైద్య నిపుణులు

ఈ మొక్కకు కొద్ది వెలుతునే చాలట! : పెపరోమియా అనే మొక్కను రేడియేటర్ మినీ రబ్బర్ ప్లాంట్ అని కూడా పిలుస్తారు. చుట్టుపక్కల పరిసరాల్లోని అధిక ఉష్ణోగ్రతను గ్రహించే శక్తి దీనికి ఉంది. ఈ మొక్కల్ని బెడ్ రూమ్, లివింగ్ రూమ్, వాష్ రూమ్, బాల్కనీల్లో పెట్టుకోవచ్చు. గాలిలో ఉండే నీటి బిందువులను గ్రహించడం వల్ల దీనికి తక్కువ నీరు అవసరమవుతుంది. ఈ మొక్కకు కొద్ది వెలుతురే సరిపోతుంది. వీటి ఆకులు ఎక్కువ మందంగా ఉండడం వల్ల గాలిని బాగా శుద్ధి చేస్తాయి. ఆంథూరియం అనే మొక్కకు ఫ్లెమింగో ఫ్లవర్, టేల్ లీఫ్ ఫ్లవర్ వంటి పేర్లున్నాయి. ఈ జాతి మొక్కల్లో సుమారు 800 రకాలు ఉన్నాయి. దీని ఆకులు, పూలు ఆకర్షణీయంగా ఉంటాయి. చిన్నగా, పొడవుగా ఉండే పువ్వు చుట్టూ రంగుల ఆకులు ఉండి, కీటకాలను ఆకర్షిస్తాయి. ఇది గాలిని శుద్ధి చేయడంతో పాటు అందంగానూ కనిపిస్తుంది. తక్కువ సూర్యరశ్మిలో ఈ మొక్క బాగా పెరుగుతుంది. చలికాలంలో మాత్రం పూర్తిగా నిద్రావస్థలోకి వెళ్తుంది. ఆ సమయంలో జాగ్రత్తగా కాపాడుకుంటే వేసవి కాలంలో తిరిగి పెరుగుతుంది."ఇండోర్ ప్లాంట్స్ ఉండే మనకు అవి కార్బన్‌డయాక్సైడ్ తీసుకుని ఆక్సిజన్‌ని విడుదల చేస్తాయి. మనసుకు ప్రశాంతత ఉంటుంది. పొల్యూషన్? ఫ్రీ వాతావరణం ఇంట్లో ఉంటుంది. పిల్లలు ఉండే వారికి మీరే ప్రోత్సాహం చేయండి. వాళ్లకి పొల్యూషన్? ఫ్రీ ఎలా తగ్గించుకోవాలో వివరించండి." – డాక్టర్ అభినయ, చెవి, ముక్కు, గొంతు వైద్యురాలుమదర్ ఇన్ లా టంగ్‌గా ఈ మొక్క : బ్లాక్ జీజీ మొక్క పెరుగుతున్నప్పుడు ఆకుపచ్చ ఆకులతో ఉంటుంది. క్రమంగా నల్లగా మారడం దీని ప్రత్యేకత. ఆకులు ఒకటి నుంచి మూడు అంగుళాల వరకు పెరుగుతాయి. ఆకులు నీటిని నిల్వ చేసుకుంటాయి. గాలిని బాగా శుద్ధి చేస్తుందీ మొక్క. తక్కువ వెలుతురులో కూడా బాగా పెరుగుతుంది. స్నేక్ ప్లాంట్ అనే మొక్కను మదర్ ఇన్ లా టంగ్ అని పిలుస్తారు. పొడవైన, పదునైన ఆకులు పామును పోలి ఉండటం వల్ల దీనికి స్నేక్ ప్లాంట్ అని పేరు వచ్చింది. ఇవి రాత్రి సమయాల్లో ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. వీటిని పడక గదుల్లో పెట్టుకోవచ్చు. ఎక్కువ కెమికల్స్ ఉండే కర్మాగారాల్లో వీటిని విరివిగా పెంచాలని నిపుణులు సూచిస్తుంటారు. తక్కువ వెలుతురున్నా ఈ మొక్క తట్టుకుంటుంది. ఎక్కువ నారు పోస్తే మాత్రం వేర్లు బలహీనమై చనిపోయే అవకాశం ఉంటుంది.ఈ మొక్కలను సులువుగా ఇంట్లోనే : మనీప్లాంట్‌గా పిలిచే పోథోస్, సాన్సవేరియా, పీస్లిల్లీ, అలోవీరా, బోస్టెన్ పెర్న్, పిండెంగ్రాన్ వంటి రకాల్ని సులువుగా ఇళ్లల్లో పెంచుకోవచ్చు. ఇవన్నీ ఇళ్లలోని కాలుష్యాన్ని కట్టడి చేసి స్వచ్ఛమైన గాలిని అందిస్తాయి. దీంతో ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ప్రధానంగా చిన్నారులు, వృద్ధులు ఇళ్లల్లో ఉండే కాలుష్యం కారణంగా ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. అటువంటి వారికి ఈ మొక్కల పెంపకం ఉపశమనం కలిగిస్తుంది.ఎన్నో లాభాలు : మొక్కల్ని పెంచాలంటే ఎండ అవసరం అనుకుంటాం. కానీ ఇంట్లోనే తగిన వెలుతురుతో అందంగా ఎదిగే మొక్కలెన్నో ఉన్నాయి. ఇలా ఇండోర్ లో వాటిని పెంచితే ఎన్నో లాభాలు ఉన్నాయి. మొక్కలున్న పరిసరాల్లో ప్రాణ వాయువు ఉంటుంది. కళ్లకు ఇంపుగా, మనసుకి ఆహ్లాదం కలుగుతుంది. పనిచేసే చోట పెంచితే ఒత్తిడి అదుపులో ఉంటుంది. ఏకాగ్రత పెరుగుతుంది. వీటిని పరోక్షంగా వెలుతురు వచ్చే చోటకానీ, లైట్ కింద కానీ పెడితే చాలు చక్కగా ఎదుగుతాయి. ఏసీల వల్ల కిటికీలు మూసి ఉంచుతాం.30 శాతం తగ్గినట్లుగా అధ్యయనాలూ : ఫలితంగా ఉపిరి అందకపోవడం, ఆస్తమా, దగ్గు, అలర్జీల వంటి సమస్యలు తలెత్తుతాయి. అంతేకాదు మనం ఇంట్లో వాడే క్లీనింగ్ సొల్యూషన్స్ ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వంటి వాటి నుంచి విడుదలయ్యే రసాయనాలను కొన్ని రకాల మొక్కలు గ్రహిస్తాయి. గాలిలోని దుమ్మని తగ్గిస్తాయి. వీటిని ఇంటిలో అమర్చుకోవడం వల్ల గాలిలోని దుమ్ము 30 శాతం తగ్గినట్లుగా అనేక అధ్యయనాలూ చెబుతున్నాయి. శబ్ద కాలుష్యం ఎక్కువగా ఉన్నచోట మొక్కల్ని పెంచితే... ఇబ్బంది కచ్చితంగా కొంతైనా తగ్గుతుందని నిపుణులు సలహా ఇస్తున్నారు. అనేక రకాల ఇండోర్ మొక్కల్ని సులువుగా ఇంటిలోనే పెంచుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని హితవు పలుకుతున్నారు.పెరుగుతున్న ఇండోర్ ప్లాంట్స్ ఉపయోగం : ఇండోర్ ప్లాంట్స్ వల్ల ఆరోగ్యం పెరగడంతో పాటు ఇల్లు ఎంతో అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తుందని వీటిని పెంచుకుంటున్న వారు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఇండోర్, అవుట్ డోర్ మొక్కల అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగాయంటున్నారు. దీంతో ఈ రంగం మీద ఆధారపడి ఉపాధి పొందుతున్న వారికి సంఖ్య పెరుగుతోంది. వేడుకల సందర్భంగా, పెద్దలను మర్యాద పూర్వకంగా కలిసే సమయంలోనూ బొకేలకు బదులు ఈ మొక్కలను అందించాలని కోరుతున్నారు. దీని వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయంటున్నారు. గతంతో పోలిస్తే ఇండోర్ ఆవుట్‌డోర్ మొక్కల పెంపకానికి ప్రజలు ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ పెంపకానికి అందమైన కుండీలను ఎంపిక చేసుకుంటున్నారు.

# రోజూ ఒక గ్లాస్ జామపండు జ్యూస్ తాగితే ఏమవుతుంది.. ఈ నిజాలు తెలిస్తే అస్సలు వదలరు..



సాధారణంగా మనకు తక్కువ ధరలో, సులభంగా దొరికే పండ్లలో జామపండు ఒకటి. అయితే దీనిని కేవలం ఒక సామాన్యమైన పండుగా తీసిపారేయకండి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జామపండులో ఉండే పోషకాలు ఖరీదైన బ్లూబెర్రీస్ వంటి పండ్లకు ఏమాత్రం తీసిపోవు. ముఖ్యంగా జామపండును ముక్కలుగా తినడమే కాకుండా రసం రూపంలో తీసుకోవడం వల్ల అద్భుతమైన ఫలితాలు ఉంటాయని తాజా అధ్యయనాలు ఎందుకు జామ రసం తీసుకోవాలి?: జామలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. నారింజ పండుతో పోలిస్తే జామలో విటమిన్ సి శాతం ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇది శరీరానికి రక్షణ కవచంలా పనిచేస్తుంది. ఎందుకు జామ రసం తీసుకోవాలి?: జామలో విటమిన్ సి, యాంటఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. నారింజ పండుతో పోలిస్తే జామలో విటమిన్ సి శాతం ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇది శరీరానికి రక్షణ కవచంలా పనిచేస్తుంది.రోగనిరోధక శక్తికి బాసట: మారుతున్న కాలానికి అనుగుణంగా వచ్చే సీజనల్ వ్యాధుల నుండి తప్పించుకోవాలంటే శరీరంలో రోగనిరోధక శక్తి బలంగా ఉండాలి. ప్రతిరోజూ జామ రసాన్ని తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన విటమిన్ సి అందుతుంది. తద్వారా తరచూ అనారోగ్యానికి గురికాకుండా ఉండవచ్చు.రోగనిరోధక శక్తికి బాసట: మారుతున్న కాలానికి అనుగుణంగా వచ్చే సీజనల్ వ్యాధుల నుండి తప్పించుకోవాలంటే శరీరంలో రోగనిరోధక శక్తి బలంగా ఉండాలి. ప్రతిరోజూ జామ రసాన్ని తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన విటమిన్ సి అందుతుంది. తద్వారా తరచూ అనారోగ్యానికి గురికాకుండా ఉండవచ్చు.మధుమేహ వ్యాధిగ్రస్తులకు వరం: జామపండు తీయ్యగా ఉన్నప్పటికీ.. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. లో-గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉండటం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎటువంటి భయం లేకుండా జామ రసాన్ని తమ డైట్‌లో చేర్చుకోవచ్చు.

మధుమేహ వ్యాధిగ్రస్తులకు వరం: జామపండు తీయ్యగా ఉన్నప్పటికీ.. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. లో-గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉండటం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎటువంటి భయం లేకుండా జామ రసాన్ని తమ డైట్‌లో చేర్చుకోవచ్చు.గుండె ఆరోగ్యం: జామలో ఉండే మెగ్నీషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారు జామ రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం మంచిది.గుండె ఆరోగ్యం: జామలో ఉండే మెగ్నీషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారు జామ రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం మంచిది.జీర్ణక్రియ: జామలో ఫైబర్ అధికంగా ఉంటుంది. కొంతమందికి జామకాయను నేరుగా తింటే కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి వారు రసం రూపంలో తీసుకోవడం వల్ల మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు.జీర్ణక్రియ: జామలో ఫైబర్ అధికంగా ఉంటుంది. కొంతమందికి జామకాయను నేరుగా తింటే కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి వారు రసం రూపంలో తీసుకోవడం వల్ల మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు.మెరిసే చర్మం.. దృఢమైన జుట్టు: జామ రసం కేవలం అంతర్గత ఆరోగ్యానికే కాదు, బాహ్య సౌందర్యానికి కూడా మేలు చేస్తుంది. ఇందులో ఉండే పోషకాలు చర్మానికి సహజమైన మెరుపును ఇవ్వడమే కాకుండా జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయి.మెరిసే చర్మం.. దృఢమైన జుట్టు: జామ రసం కేవలం అంతర్గత ఆరోగ్యానికే కాదు, బాహ్య సౌందర్యానికి కూడా మేలు చేస్తుంది. ఇందులో ఉండే పోషకాలు చర్మానికి సహజమైన మెరుపును ఇవ్వడమే కాకుండా జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయి.

# వేసవి కంటే ముందే భగ్గుమన్న భాగ్యనగరం – రెండు నెలల్లో 100కు పైగా అగ్నిప్రమాదాలు



భవనాల్లో చెలరేగుతున్న మంటలు! ఎగిసి పడుతున్న అగ్నికీలలు! ప్రాణాలు కోల్పోతున్న చిన్నారులు, మహిళలు! భయాందోళనకు గురవుతున్న జనాలు! వరుస అగ్ని ప్రమాదాలతో ప్రస్తుతం హైదరాబాద్‌లో నెలకొన్ని పరిస్థితి. నగరంలో ఫైర్ యాక్సిడెంట్లు తరచూ సంభవించడం ఇప్పుడు సాధారణ విషయంగా మారింది. ఈ ప్రమాదాలతో ప్రజల ప్రాణాలు కోల్పోవడమే కాదు, కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవిస్తోంది. ఇందుకు చాలా ఉదాహరణలే ఉన్నాయి. వీటిని నివారించడానికి ప్రభుత్వాలు, అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఫలితం శూన్యం.బూడిద అవుతున్న సంతోషాలు : హైదరాబాద్ నగరంలో నిత్యం ఏదో ఒక చోట అగ్గి రాజుకోవడం సాధారణ విషయంగా మారింది. భారీ అగ్ని ప్రమాదాలు జరిగితే పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆందోళనకర అంశంగా మారింది. సాధారణంగా ఏడాది పొడవునా అగ్నిప్రమాదాలు జరుగుతుంటాయి. ఐతే వస్తున్నది ఎండాకాలం. మిగతా సమయాలతో పోలిస్తే వేసవిలో ప్రమాదాలు మరింత ఎక్కువగా ఉంటాయి. ప్రస్తుతం ఫిబ్రవరి నెల నడుస్తోంది. ఎండలు ఇప్పుడిప్పుడే ప్రారంభం అవుతున్నాయి. కానీ, హైదరాబాద్‌లో వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలు బట్టి చూస్తే రాబోయే వేసవిలో పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అనే ఆందోళన వ్యక్తం అవుతోంది.రెండు నెలల్లో వరుస ప్రమాదాలు : 2026 ప్రారంభంలో అంటే రెండు నెలలు గడవకముందే వరస అగ్నిప్రమాదాలు నగర వాసుల్లో ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు, రాజకీయ నాయకులు స్పందించడం, విచారణ జరిపి బాధ్యులను శిక్షిస్తామని చెప్పడం షరామామూలే అయిపోయింది. ఈ మధ్య కాలంలో జరిగిన అగ్ని ప్రమాదాలను పరిశీలిస్తే జనవరి 24న అబిడ్స్‌లోని బచ్చాస్ ఫర్నిచర్ దుకాణంలోని సెల్లార్‌లో మంటలు చెలరేగాయి. అక్కడ చిక్కుకున్న ఇద్దరు పిల్లలను కాపాడేందుకు ముగ్గురు వ్యక్తులు వెళ్లారు. మంటలు అధికం కావడంతో బయటికి రాలేక ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి చెందారు. 2023 నవంబర్‌లో నాంపల్లి బజార్‌ఘాట్‌లోని ఓ అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 9 మంది మృతి చెందగా, 16 మంది గాయపడ్డారు. సెల్లార్‌లో భవన యజమాని అక్రమంగా రసాయనాలు నిల్వ చేయడమే ప్రమాదానికి కారణవేసవి కంటే ముందే మంటలు : వేసవి రాకముందే హైదరాబాద్‌లో ప్రమాదాలు ప్రారంభం అయ్యాయి. ఫిబ్రవరి 5న చిక్కడపల్లి గాంధీనగర్‌లోని సుధామ మహిళల పీజీ వసతి గృహంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో 15 మంది యువతులు, మహిళలు అందులోనే ఉన్నారు. మంటలు చూసి వెంటనే బయటికి పరిగెత్తారు. లోపల చిక్కుకున్న ఇద్దరిని అగ్నిమాపక సిబ్బంది నిచ్చెన ద్వారా కాపాడారు. దీంతో ప్రాణాపాయం తప్పింది. అలాగే, 8వ తేదీన మలక్‌పేట్‌లోని అక్బర్‌బాగ్ కాలనీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుకున్న భవనంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఫైర్ సిబ్బంది లోపలున్న తల్లి, కుమారుడితో పాటు 2 కుక్కలను కాపాడారు.

"అగ్ని ప్రమాదం జరిగినప్పుడు దుకాణాల కింద సెల్లార్ ఉన్న వారు అక్కడ సిలిండర్? వంటి మండే వస్తువులు పెట్టడం వలన అది ఎన్నో ప్రమాదాలకు దారి తీస్తుంది. అలాగే అపార్టమెంట్స్?లో ఉండే కొందరు మెట్ల మార్గాన్ని వివిధ వస్తువులతో మూసి వేస్తారు. అలాంటి సమయంలో భవనంలో మంటలు వ్యాపిస్తే, లిఫ్ట్?లు పనిచేయవు. అప్పుడు మెట్ల మార్గం ఒకటే ఉంటుంది. అలాంటి చోట జరిగే ప్రమాదాల్లో మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. అది గమనించి, మేం జీహెచ్‌ఎంసీ, ఎలక్ట్రిసిటీ వారితో కలిసి నిబంధనలు పాటించని దుకాణాలను సీజ్? చేశాం. తర్వాత వ్యాపార సంఘాల వారు అందరూ వచ్చి రిక్వెస్ట్? చేయడంతో వాళ్లకి ఒక నెల పాటు సమయం ఇచ్చి ప్రతి రోజు వారితో డ్రిల్ చేపిస్తున్నాం.?" – రంగనాథ్, హైడ్రా కమిషనర్కార్? షోరూంలో చెలరేగిన మంటలు : రాజేంద్రనగర్ అత్తాపూర్‌లోని ఓ కార్ షోరూంలో 9 తేదీన అర్ధరాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. దీంతో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ వాసులు భయాందోళనలకు గురై బయటకు పరుగులు తీశారు. దాదాపు 90 మందిని అగ్నిమాపక సిబ్బంది అక్కడ నుంచి ఖాళీ చేయించారు. ప్రమాదం సమయంలో షోరూంలో సుమారు 50 కార్లు ఉండగా వాటిలో 3 అగ్నికి ఆహుతయ్యాయి. మరికొన్ని పాక్షికంగా కాలిపోయాయి. రెండు రోజుల క్రితం మియాపూర్ నారాయణ పాఠశాల భవనంలో కూడా షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగింది. బిల్డింగ్‌లో దట్టమైన పొగలు అలుముకున్నాయి. దీంతో అప్రమత్తమైన స్కూల్ యాజమాన్యం విద్యార్థులను బయటికి తరలించటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.అగ్నిలో మూడు తరాలు ఆహుతి : నగర చరిత్రలోనే పెను విషాద ఘటనగా పేర్కొనే అగ్నిప్రమాదం 2025 మే నెలలో జరిగింది. చార్మినార్‌కు సమీపంలోని ఓ ఇంట్లో జరిగిన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17 మంది దుర్మరణం చెందారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్టు అగ్నిమాపక శాఖ అధికారులు గుర్తించారు. బాధాకరమైన విషయం ఏంటంటే మృతుల్లో 3 తరాలు ఉండడం. 2022లో సికింద్రాబాద్‌లోని రూబీ హోటల్ భవనం సెల్లార్‌లో ఇ-బైక్ బ్యాటరీలు నిల్వ ఉంచడంతో షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగి 8 మంది మృత్యువాత పడ్డారు. 2023లో సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించి ఆరుగురు ప్రాణాలు వదిలారు. ఇలా చెప్పుకుంటూ పోతే నగరంలో జరిగిన అగ్నిప్రమాదాలు లెక్కకు మిక్కిలి ఉన్నాయి."అందరు బట్టలు, ఫర్నీచర్? దుకాణాల్లోని సెల్లార్లను తమ గోడౌన్?లా వాడుకుంటున్నారు. అక్కడ దుస్తులు లేదా ఫర్నిచర్?కు అవసరమయ్యే చెక్కలు స్టోర్? చేయడం వలన అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో చాలా వేగంగా మంటలు వ్యాపిస్తాయి. ఇలా స్టోరేజ్? చేయడం వలన అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి." – స్వాతిక గుప్తా, ఫైర్ సేఫ్టీ నిపుణురాలు

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రజల పాలిట పాలకూట విషం

కల్తీకి కాదేదీ అర్హం అన్న రీతిలో... ఆహారా పదార్థాల కల్తీ విపరీతం అయ్యింది. అడపాదడపా దాడుల్లో కల్తీలు బయటపడుతున్నా కఠిన చర్యలు కనిపించడం లేదు. కల్తీ చేస్తున్న దగుల్బాజీల్లో భయం కనిపించడం లేదు. కల్తీ కల్లుకు బలవుతున్నారు. కల్తీ మద్యానికి బలవుతున్నారు. ఫుడ్ పాయిజనింగ్‌కు బలవుతున్నారు. చివరకు పాలు కూడా కల్తీ చేస్తున్నారు. యూరియా లాంటివి కలిపి కృత్రిమ పాలతో ప్రజల ప్రాణాలు తోడేస్తున్నారు. నిత్యం తాగే పాలను సైతంకల్తీ చేస్తున్న ఘటన వెలుగులోకి రావడం దారుణం. కల్తీ పాల కారణంగా ఇప్పటికే ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఐదుగురు మరణించడం బాధాకరం. స్వచ్ఛతకు మారుపేరుగా పాలను పేర్కొంటారు. అటువంటి పాలను అమితమైన లాభార్జన కోసం కాలకూట విషం కావించడం అమానవీయం. ఒకప్పుడు పాలల్లో నీళ్లు కలపడాన్ని పెద్ద నేరంగా పరిగణించేవారు. ఇప్పుడు పాలంటే హడలెత్తే స్థితికి కల్తీ దందా చేరుకోవడం ఆందోళన కలిగిస్తుంది. పాలు ప్రజలకు నిత్యావసర వస్తువు. పసికందుల దగ్గర నుంచి వృద్ధుల వరకు పాలే జీవనాధారం. పాలు తాగితే చాలా వరకు మన శరీరానికి కావాల్సిన సంపూర్ణ పోషకాలు సమకూరుతాయన్నది ఆరోగ్య నిపుణుల మాట. అటువంటి పాల వ్యాపారంపై ప్రభుత్వ నియంత్రణ అంతంత మాత్రమే. ఎవరైనా డెయిరీ పెట్టవచ్చు. పాలు సరఫరా చేయవచ్చు. అందులో ఏం కలుస్తున్నాయో తెలియడం లేదు. నేరుగా గేదె పాలు పోస్తున్నారన్న నమ్మకంతో ప్రజలు డబ్బాల్లో వచ్చే పాలను ఆశ్రయిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు అడ్రస్ లేకుండా పోయారు. వాటిపై పర్యవేక్షణ ఎవరిదన్న విషయం తెలియదు. కాలం చెల్లిన, నాసిరకం, కల్తీ పాలను గుర్తించే వ్యవస్థ అసలు ఉందా అన్నదే అనుమానం. గతంలో రైతులు తమకు తాముగా నిర్వహించుకునే సహకార వ్యవస్థ బలంగా ఉన్నప్పుడు పాల కల్తీ ఉండేది కాదు. ఎప్పుడైతే ప్రైవేటు డెయిరీలు పుట్టగొడుల్లా పుట్టుకొచ్చాయో అప్పటి నుంచి కల్తీ విచ్చలవిడైందన్న ఆరోపణలు బాగా ముందుకొచ్చాయి. పాడి-పంట.. గ్రామీణ ప్రాంతాల్లో రైతుతో విడదీయరాని బంధం. గ్రామీణ మహిళలే పాడిని నిర్వహిస్తారు. కానీ కష్టపడి పాలను



ఉత్పత్తి చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. వారి వద్ద నుంచి పాలను సేకరించిన ప్రైవేటు డెయిరీలకు మాత్రం లాభాల పంట పండుతుంది. రోజూ ఉత్పత్తవుతున్న పాలల్లో ప్రైవేటు, సహకారం రెండూ కలిపినా కూడా సంఘటితరంగం కిందికొచ్చేవి సగం కూడా లేదన్నది ప్రభుత్వ అంచనా. ప్రభుత్వం దశలవారీగా సహకార రంగాన్ని నిర్వీర్యం చేయడంతో ప్రైవేటు ఆధిపత్యం అంతకంత కూ పెరుగుతోంది. డెయిరీల మధ్య అనారోగ్య పోటీ నెలకొంది. డెయిరీ ప్రైవేటీకరణ కాస్తా కార్పొరేటీకరణ బాట పట్టింది. ఎప్పుడైతే పరిస్థితి మారిందో చిన్నా చితకా డెయిరీలు సైతం లాభాల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాయి. రాష్ట్రంలో పాడిపశువుల సంఖ్యపై అనుమానా లున్నాయి. ప్రజల ఆరోగ్యాలను హరించే సింథటిక్ పాలు, యూరియా వంటి రసాయనాలతో తయారు చేసిన పాలు మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయన్న ఫిర్యాదులొస్తున్నాయి. పాల వ్యాపారులు ఏకంగా కృత్రిమ పాలను ఉత్పత్తి చేస్తున్నట్లు కనిపిస్తుంది. దీనికితోడు తనిఖీ బాధ్యతను ఆయా సంస్థలకే వదిలేసినట్లు కనిపిస్తుంది. పాలతో సహా యావత్ ఫుడ్ సేఫ్టీ బాధ్యత ప్రభుత్వానిదే అయినా ఎక్కడా అజమాయిషీ కనిపించడం లేదు. . అందుకు పటిష్టమైన వ్యవస్థ అవసరం. లేదంటే ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందనడానికి రాజయమండ్రి ఘటనే నిదర్శనం. రాజమహేంద్రవరం కేసులకు సంబంధించిన ఇప్పటికీ ఇద్దరు వెంటిలేటర్‌పై ఉండగా, ఎనిమిది మంది తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఒకే వ్యక్తి నుంచి పాలు కొనుగోలు చేసిన వారిలో ఈ వ్యాధి ముదరి ఆస్పత్రి పాలయ్యారు. అనూరియా అంటే మూత్ర విసర్జన ఆగిపోవడం వంటి జబ్బుతో పలువురు ఆస్పత్రిలో చేరారు. రాజమండ్రి నగర శివారుకు చెందిన డజను మంది అనూరియా లక్షణాలతో ఆదివారం ఒకేసారి ఆస్పత్రులల్లో చేరడంతో కలకలం లేచింది. పరిస్థితి డయాలసిస్, కిడ్నీల ఫెయిల్యూర్ వరకు వెళ్లడంతో స్థానిక ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అనారోగ్యం పాలైన వారు వృద్ధులు, చిన్నారులే కావడం పెద్ద విషాదం. అప్రమత్తమైన అధికార యంత్రాంగం కారణాలను అన్వేషించే పనిలో పడింది. కోరుకొండ మండలం పర్సాపురం గ్రామానికి చెందిన వరలక్ష్మి డెయిరీ నుంచి సరఫరా అయిన కల్తీ పాలే పలువురి అస్వస్థతకు మూలమని ప్రాథమికంగా గుర్తించారు. డెయిరీ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్నారు. కల్తీ పాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించడం తో పాటు బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తానని పేర్కొంది. ఈ మేరకు శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసన మండలిలో హోం మంత్రి అనిత ప్రకటనలు చేశారు. దీనిని ఇంతటితోనే విదిలేస్తే సరిపోదు. పాల సరఫరాచేస్తున్న వారిపై నిఘా పెట్టాలి. కల్తీ పాల వ్యవహారాన్ని గుర్తించాలి. నిజానికి పాడిగేదెలు ఎన్ని ఉన్నాయి..ఎక్కడెక్కడ నుంచి పాలు వస్తున్నాయో వివరాలను ప్రభుత్వం వద్ద నమోదు చేసుకునేలా చేస్తే మంచిది. పాల కల్తీ జనాన్ని కలవర పరుస్తోంది. కాసుల కక్కుర్తితో కొందరు ఈ పాపానికి ఒడిగడుతున్నారు. అనుమతి లేని కేంద్రాలను నడుపుతూ జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పటిష్ట తనిఖీలు, కఠిన శిక్షలు లేకపోవడంతో పాల కల్తీకి అడ్డుకట్ట పడడం లేదు. జిల్లాల్లో అవసరాలకు, ఉత్పత్తికి భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకేజ్డ్ పాల ద్వారా కొంత అవసరాలు తీరుతుండగా.. మిగతా పాలు ఎక్కడివనే తీవ్ర అనుమానాలు రేకెత్తుతున్నాయి. వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తి లేకపోవడంతో కొందరు కాసుల కక్కుర్తితో కల్తీకి పాల్పడుతున్నారు. రెండు లీటర్ల పాలల్లో యూరియా, బియ్యం పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లుగా తయారు చేస్తున్నారు. ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లపై నిషేధమున్నా.. పాల దిగుబడి పెంపునకు రహస్యంగా తెచ్చి గేదెలకు ఇస్తున్నారు. గ్లూకోజ్, సోడియం, హైడ్రాక్సైడ్, గంజి పౌడరు, జంతువుల కొవ్వు కొన్ని రకాల పాల పొడులను పాలలో కలిపేస్తున్నారు. రసాయనాలతో వ్యాధుల ముప్పు: కల్తీ పాలతో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. చిక్కదనం కోసం వాడే యూరియా మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. నిల్వ కోసం కలిపే వాడే ఫార్మలిన్ అనే రసాయనంతో జీర్ణకోశ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. రసాయనాలతో ఉదర, కాలేయ సంబంధిత సమస్యలొస్తాయి. రాజమండ్రిలో మాత్రమే ఇప్పుడు బయటపడ్డది. ప్రభుత్వం మేలుకోకుంటే మరిన్ని ఘటనలు రావచ్చు.

# ఎంతకాలం ఉంటానో తెలియదు..

**అయినా వెనకడుగు వేసే ప్రసక్తి లేదు**

**నన్ను చంపడానికి అందరూ కాచుక్కూచున్నారు**

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య**

**వాషింగ్టన్,ఫిబ్రవరి24:** నేను ఎంతకాలం ఉంటానో తెలియట్లేదు’ అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడిన ఘటనపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మార్-ఎ-లాగో రిసార్ట్ లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు. ఈ భద్రతా లోపంపై ఆయన కాస్త ఆందోళన, మరికాస్త వ్యంగ్యంగా మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ ఉంటానో నాకు తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారుగా ?‘ అని వ్యాఖ్యానించారు. గొప్ప నాయకులకే ఇలాంటి ముప్పు ఉంటుందని, అబ్రహం లింకన్, కెన్నడీ వంటి ’ప్రభావశీల’ అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని చెప్పారు. బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో.. కాసేపు సాధారణ అధ్యక్షుడిలా ఉందాం అని చమత్కరించారు. ఫిబ్రవరి 22 తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధనం క్యాన్‌తో మార్-ఎ-లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించాడు. భద్రతా దళాలు హెచ్చరించినప్పటికీ, అతడు లొంగకుండా తుపాకీని ఎక్కుపెట్టడంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మరణించాడు. ఆ సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్‌లో ఉన్నారు. గతంలో



కూడా ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. తాజా ఘటనలో చనిపోయిన యువకుడు ఎప్ స్టీన్ ఫైల్స్ విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై అసహనంతో ఉన్నట్లు కొన్ని టెక్ట్స్ మెసేజ్‌ల ద్వారా వెల్లడయ్యింది.తనపై జరుగుతోన్న వరుస హత్యాయత్నాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. తనను హత్య చేయడానికి చాలా మంది ప్రయత్నాలు చేస్తున్నారని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే తాను ఎంత కాలం ఉంటానో కూడా తెలియట్లేదన్నారు. ఇటువంటి షూటర్లు సాధారణ అధ్యక్షుల జోలికి వెళ్లరని.. కేవలం అసాధారణ విజయాలు సాధించే అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని అన్నారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడినా.. తాను తీసుకునే నిర్ణయాలపై ఏ మాత్రం వెనక్కి తగ్గబోనన్నారు.2024 జులైలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయనపై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఆ ఘటనలో ట్రంప్ చెవి భాగం నుంచి తూటా దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓసారి ట్రంప్ పామ్ బీచ్ గోల్ఫ్ కోర్స్‌లో రైఫిల్ తోఅనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తినీ పోలీసులు అరెస్టు చేశారు.

# ఎఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ నిరసనలు




**యూత్ కాంగ్రెస్ చిల్లర చేష్టలపై విమర్శలు**

**యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు చిబ్ అరెస్ట్**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి24:** ఢిల్లీలోని భారత్ మండపంలో ఇటీవల జరిగిన ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సందర్భంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన ’షర్ట్‌లెస్’ నిరసనకు సంబంధించి.. యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నిరసన గురువారం సమ్మిట్ ఎగ్జిబిషన్ హాల్‌లో జరిగిన సంగతి తెలిసిందే. ఐదుగురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు షర్టులు విప్పేసి, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా సందేశాలు రాసిన టీ-షర్టులు పట్టుకొని నిరసన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీపై ఆరోపణలు గుప్పించారు. సెక్యూరిటీ సిబ్బంది.. వారిని వెంటనే బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటన తర్వాత ఏడుగురు కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు.మంగళవారం ఢిల్లీ పోలీసులు ఉదయ్ భానును అరెస్టు చేశారు. ఆయన్ను తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌లో 15 గంటలకు పైగా విచారించిన తర్వాత అరెస్ట్ చేశారని సమాచారం. దీంతో ఈ కేసులో మొత్తం అరెస్ట్‌ల సంఖ్య ఎనిమిదికి చేరింది. పోలీసులు ఆయనపై.. కుట్రలో పాత్ర ఉందని, విచారణకు సహకరించలేదని, తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. త్వరలోనే కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. భూపేశ్ బాఘేల్ వంటి సీనియర్ నేతలు ఈ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. ’ప్రజాస్వామ్యంలో యువత ప్రశ్నలు వేయడం, నిరసన తెలపడం నేరం కాదు,అది ప్రజాస్వామ్య ఆయుధం’ అని బాఘేల్ అన్నారు. ఈ అరెస్ట్‌లను అరాచక, అన్యాయ చర్యలుగా పేర్కొన్నారు. నిరసన శాంతియుతం గా జరిగిందని, యువత బాధలను బయటపెట్టడమే ఉద్దేశ్యమని కాంగ్రెస్ వర్గాలు వాదిస్తున్నాయి. బీజేపీ నేత ప్రదీప్ భండారి ఈ నిరసనను ’నేక్డ్ యాంటీ-ఇండియా ప్రొటెస్ట్’ అని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను యాంటీ-ఇండియా, యాంటీ-గ్రోత్ పార్టీగా విమర్శించారు. ’యువతకు కాంగ్రెస్ ’నంగి’ పార్టీగా కనిపిస్తోంది’ అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో జరుగుతున్న చర్చలు, ప్రదర్శనలకు సంబంధించింది. దీనిని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈవెంట్‌గా చూస్తున్నారు. అయితే.. ఈ నిరసన వెనుక రాజకీయ కుట్ర కోణం ఉందని, దేశం పరువు మంటగలపాలన్నది వీరి పన్నాగమని బీజేపీ వర్గాలు మండిపడుతున్నాయి.

# గణపతి ఆచూకీ కనుగొన్న పోలీసులు

**- నేపాల్‌లో ప్రవాసంలో ఉన్నట్లుగా గుర్తింపు**

**హైదరాబాద్,ఫిబ్రవరి24:**కొన్ని దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీని నడిపించిన అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు ఆచూకీ లభ్యమైంది. గత కొన్నేళ్లుగా భారత్ పొరుగునున్న నేపాల్‌లో ఆయన మకాం వేశారు. తీవ్ర అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన నడవలేని పరిస్థితిలో ఉన్నారు. అయితే గణపతిని భారత్‌కు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వృద్ధాప్యం కారణంగా మావోయిస్టు పార్టీ కార్యదర్శి పదవిని గణపతి వదిలిపెట్టిన సంగతి తెలిసిందే. మరో వైపు హైదరాబాద్‌లో పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట నలుగురు కీలక



మావోయిస్టులు లొంగిపోనున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సెక్రటరీ దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు, కేంద్ర కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డితోపాటు నున్నె నరసింహారెడ్డిలు లొంగిపోనున్నారు. ఇటీవల ఆసీఫాబాద్ అడవుల్లో ఎస్ఐబీ ఎదుట దేవ్ జీతోపాటు మల్లా రాజిరెడ్డి లొంగిపోయిన సంగతి తెలిసిందే. అదీకాక దేవ్ జీతోపాటు పలువురు అగ్రనేతలు మధ్యప్రదేశ్ నుంచి ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టలకు చేరుకున్నారంటూ నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో కర్రెగుట్టల ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మరణించిన విషయం విదితమే.2026, మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశిరచుకొంది. ఆ దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. దీంతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిరంతరం కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. వేలాది మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. పలువురు అరెస్టయ్యారు. భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో పలువురు అగ్రనేతలు సైతం మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే మావోయిస్టు అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణరావు పోలీసులకు చిక్కితే.. మావోయిస్టు పార్టీ చరిత్రగా మిగిలిపోయే అవకాశం ఉందనే ఒక చర్చ సాగుతోంది.

## గ్రామంలో దోమల నివారణకు మందు పిచికారి

-కోనాపురం గ్రామంలో దోమల మందు పిచికారి చేయించిన గ్రామ సర్పంచ్ మైదానం రాకేష్



చెన్నారావుపేట: 24 ఫిబ్రవరి :వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో సోమవారం రాత్రి వేళల్లో గ్రామ సర్పంచ్ మైదం రాకేష్ దోమల మందు పిచికారి చేయించారు. గ్రామంలోని ప్రతి వీధిలో ఈ దోమల మందు పిచికారి చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: గ్రామ ప్రజలు తమ ఇంటి ఆవరణలో పరిశుభ్రత పాటించాలని, నీటి నిల్వ ఉండకుండా ప్రయత్నించాలని, గ్రామపంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు చెత్తను వేసి తొలగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# సేనా సిద్ధం కండి



పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, ఫిబ్రవరి 24,జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం (ఉద్యమి) ఫిబ్రవరి 26 నుండి ప్రారంభం కాబోతుంది.

సాలూరు నియోజకవర్గం లో వున్న జనసెనికులు వీర మహిళలు జనసేన నాయకులు మీ పాత “మెంబర్షిప్ రెన్యువల్” చేయించుకోండి మరియు “నూతన సభ్యత్వం” చేయించుకోవాలనుకున్న వారందరూ సభ్యత్వ నమోదు కోసం సాధక్ (క్రియా వాలంటీర్ )లను లేదా మీ మండల నాయకులను సంప్రదించి సభ్యత్వాలు చేయించుకోండి అని జనసేన సాలూరు అధ్యక్షులు, అరకు పార్లమెంటరీ నాయకుడు శివ కృష్ణ తెలియచేసారు...త్వరలో మీ ప్రాంతం యొక్క వాలం టీర్ల వివరాలు తెలియచేస్తామని,మరిన్ని వివరాలకు సాధక్ లుగా మారి సభ్యత్వాలు చేసు కునేందుకు సోషల్ మీడియా కోఆర్డినేటర్ లావేటి లీలా కృష్ణ 85007 87578సాలూరు పట్టణ నాయకులు మీసాల నవీన్ కుమార్ 9966273133 లను సంప్రదించవలెనని తెలిపారు.

# షేర్లు కుప్పకూలడానికి ఆ ‘ఒక్క’వార్తే కారణమా



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం రక్తసిక్తంగా మారాయి. ఇన్వెస్టర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తూ సెన్సెక్స్, నిఫ్టీలు భారీ పతనాన్ని చవిచూశాయి. అంతర్జాతీయ పరిణామాలు, ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల హెచ్చరికలు, ఐటీ రంగంపై ‘కృత్రిమ మేధ’ సృష్టించిన భయాలు మార్కెట్లను కుప్పకూల్చాయి.మంగళవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సూచీలు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి:సెన్సెక్స్: 1068.74 పాయింట్లు (1.28%) పతనమై 82,225.92 వద్ద ముగిసింది.నిఫ్టీ: 288.35 పాయింట్లు (1.12%) కోల్పోయి 25,424.65 స్థాయికి పడిపోయింది.ఒక దశలో సెన్సెక్స్ ఏకంగా 1,360 పాయింట్లు పడిపోయి ఇన్వెస్టర్లను వణికించింది. మార్కెట్ బ్రెడ్త్ గమనిస్తే, కేవలం 1,382 షేర్లు లాభపడగా, 2,670 షేర్లు నష్టాల్లో ముగిశాయి.1. ఐటీ రంగంలో ‘ఏఐ’ ప్రకంపనలుటెక్ దిగ్గజం ‘ఆంత్రోపిక్’ విడుదల చేసిన కొత్త కోడింగ్ టూల్స్ వల్ల ఐటీ కంపెనీల ప్రాజెక్టుల ఖర్చు, సంక్లిష్టత తగ్గిపోతాయన్న వార్త భారత ఐటీ కంపెనీలకు శాపంగా మారింది. దీనివల్ల ఐటీ కంపెనీల ఆదాయం దెబ్బతింటుందనే ఆందోళనతో నిఫ్టీ ఐటీ సూచీ 5 శాతం పతనమైంది. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్ వంటి షేర్లు 4 శాతం వరకు నష్టపోయాయి.2. ‘ట్రంప్’ సుంకాల హెచ్చరికలుఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య ఒప్పందాల విషయంలో దేశాలను హెచ్చరించడం మార్కెట్లను దెబ్బతీసింది. అమెరికా సుప్రీంకోర్టు సుంకాలను కొట్టివేసినా, తాను ఇతర చట్టాల ద్వారా భారీ సుంకాలు విధిస్తానని ట్రంప్ వ్యాఖ్యానించడం ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితిని పెంచింది.3. బలహీనపడ్డ రూపాయిడాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 6 పైసలు క్షీణించి 90.95 వద్ద స్థిరపడింది. బలమైన డాలర్, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందాలపై సందిగ్ధత రూపాయిని కనిష్టాలకు నెట్టాయి.

## ఏ లెవెల్ వద్ద కొంటే లాభమో తెలుసుకోండి



ప్రపంచ మార్కెట్‌లో పసిడి ధరలు అనిశ్చితి మధ్య దోబూచులాడుతున్నాయి. అంతర్జాతీయ భౌగోళిక, రాజకీయ పరిస్థితులతో పాటు ముఖ్యంగా అగ్రరాజ్యం అమెరికాలో చో టుచే సుకుంటున్న పరిణామాలు బంగారం ధరలను తీవ్ర హెచ్చుతగ్గులకు గురి చేస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలపై అక్కడి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో సమీకరణాలు వేగంగా మారిపోయాయి.ఆ తీర్పుపై అసహనం వ్యక్తం చేసిన ట్రంప్, మరోసారి 10 శాతం సుంకాల దాడిని ప్రారంభించడంతో ప్రపంచవ్యాప్తంగా ఆందోళన మొదలైంది. ఈ వాణిజ్య ఉద్రిక్తతలు పసిడి, వెండి ధరల పెరుగుదలకు ప్రధాన ఇంధనంగా మారుతున్నాయి. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను విశ్లేషిస్తే, బంగారం ధరలు అంతర్లీనంగా ‘బుల్లిష్’ (పెరుగుదల) దిశగా ఉన్నాయని నిపుణులు భావిస్తున్నారు.మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీనియర్ అనలిస్ట్ మానవ్ మోడీ అభిప్రాయం ప్రకారం.. పెట్టుబడిదారులు ప్రస్తుతం కీలక సాంకేతిక స్థాయిలను గమనించడం చాలా అవసరం. గత వారం అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం 5,000 డాలర్ల మైలురాయిని దాటడం విశేషం. అమెరికాలో ద్రవ్యోల్బణం అంచనాల కంటే తక్కువగా ఉండటంతో, బలపడ్డాయి.

# చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడు అరెస్ట్



చెన్నారావుపేట: 24 ఫిబ్రవరి వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండల పరిధిలో ఇటీవల జరిగిన చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసిన రిమాండ్ కు తరలించినట్లు నెక్కొండ సిఐ శ్రీనివాస్ తెలిపారు.ఈనెల 12వ తేదీన కిందిగడ్డ తండా గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ గూగులోతు సుజాత గూడూర్ క్రాస్ రోడ్ నుండి నిందితుడి ద్విచక్రపై జీడిగడ్డ తండాలోని దుర్గమ్మ గుడి వద్దకు లిఫ్ట్ ద్వార వచ్చిన సందర్భంలో ఈ ఘటన జరిగింది.నిందితుడు గూడూరు మండలం, రాములు తండా గ్రామానికి చెందిన బానోత్ ఈరు మందస్తుగానే బంగారాన్ని దొంగలించాలన్న ఉద్దేశంతో మహిళకు లిఫ్ట్ ఇచ్చినట్లు తెలిపారు.ఎవ్వరు లేని సమయం చూసి ఆమె మెడలో ఉన్న నాలుగు తులాల బంగారు పుస్తెల త్రాడును దొంగలించాడు.ఫిర్యాదు అనంతరం దర్యాప్తు చేపట్టిన చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి, సిసిఎస్ పోలీస్ ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు తిమ్మరానిపాడు క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. వెంటనే నిందితుడు నుండి నాలుగు తులాల బంగారు పుస్తెల త్రాడును, ఒక సెల్ ఫోన్, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేశారు.వెంటనే నెక్కొండ సిఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శోభాయాత్ర



పార్వతీపురం మన్యం జిల్లా, పాచిపెంట, ఫిబ్రవరి 24:ఛత్రపతి శివాజీ మహారాజ్ బాల్య దశ రోజులు అవి.. తన కన్నతల్లి ఆమె కళ్ళ ముందు..గో వధ, స్త్రీ అపహరణ, భారతీయ సంస్కృతి నిర్మూలన, గుడి ధ్వంసం, విద్య నాశనం.. అప్పటికే నలంద, తక్షశీల ఋషుల పరంర జ్ఞాన విద్య దాదాపు మూడు నెలలు తగలబడి మంటల్లో మండిన పుస్తకాలు.. ఇలాంటి చరితం తెలిసిన జీజి బాయ్..

లోక మాతను.. ఈ అఖండ రాష్ట్రాన్ని, ధర్మాన్ని కాపాడే కుమారుడిని కోరింది..ఆమె కోరిక మేరకు పుట్టిన పుత్రుడే ఛత్రపతి శివాజి మహారాజ్ 1627 ఫిబ్రవరి 19 జన్మ పొంది తల్లి ఒడిలో రాజ నీతి స్వరాజ్య రాజసం పరక్రమం వంటి భారతదేశం హితం బోధించి తన మాతృభూమి సంరక్షణ కోసం తన బిడ్డను తయారు చేసింది..కన్నతల్లి ఆశీర్వాదంతో, కాళికామాత ఇచ్చిన ఖడ్గంతో దృష్ట సంహారం చేసి...దాదాపు 300 యుద్ధాలు గెలిసి.. భారతీయలను సుంతి నుండి హిందువులను కాపాడిన మహారాజ్ ఛత్రపతి శివాజీ మహారాజ్....తన జన్మదిన వేడుకలు భారతదేశం అంతటా జరుగుతుంది... ఈ విషయం తెలిసిందే..పాంచాలి గ్రామం పాచిపెంట మండలం మన్యం జిల్లా..లో ఓం భారత శక్తి పీఠం వ్యవస్థపాకులు హిందూ మహాసభ దక్షిణ భారతదేశ ఆర్గనైజర్ సెక్రటరీ 12 సంస్థల గౌరవ అధ్యక్షులు గురూజీ భారతనంద మహారాజ్ 02.ఆర్. ఎస్. ఎస్. గోసేవ ప్రముఖ్ ప్రాంత ప్రచారక్ రాంజీ,03.వి. హెచ్. పి. ఉత్తరాంధ్ర ధర్మ ప్రసార ప్రముఖ్ సూర్యనారాయణ,ఎండల మల్లికార్జున స్వామి ట్రస్ట్ వ్యవస్థాపకలు, శ్రీ శ్రీ శ్రీ శివ స్వామి జీ శ్రీకాకుళం, బొంత ంమణ వి. హెచ్. పి ధర్మ ప్రసార ప్రముఖ్ శ్రీకాకుళం గ్రామ పెద్దలు, యువతీ యువకులు మరియు విద్యార్థుల అందరు హాజరు అయ్యి.. దిగ్విజయంగాశివాజి జయంతి సంద ర్భంగా శోభయాత్ర మరియు ఆయన చరితం మననం జరిగింది.

# శ్రీవారి పుష్కరిణిలో తెప్పోత్సవాల ట్రయల్ రన్



తిరుమల:ఫిబ్రవరి 24, తిరుమలలో ఫిబ్రవరి 26 నుండి మార్చి 2వ తేదీ వరకు సాలకట్ల తెప్పోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో సోమవారం సాయంత్రం స్వామి పుష్కరిణిలో తెప్పల ట్రయల్‌రన్ నిర్వహించారు. టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొని ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ తెప్పోత్సవాలకు తెప్పలను పూర్తిగా సిద్ధం చేసినట్టు తెలిపారు. ఇంజినీరింగ్, విద్యుత్, ఆలయ అధికారులతో కలిసి తెప్ప సామర్థ్యాన్ని పరిశీలించినట్లు చెప్పారు.తొలిరోజు శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి, రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు తెప్పలపై విహరిస్తారని వివరించారు.

చివరి మూడురోజులు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు తెప్పలపై భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు.మొదటి మూడు రోజులు మూడుసార్లు, 4వ రోజు ఐదుసార్లు, చివరిరోజు ఏడుసార్లు తెప్పలపై ఉత్సవ మూర్తులు విహరించి భక్తులను అనుగ్రహిస్తారని చెప్పారు.కాగా తెప్పోత్సవాల కారణంగా ఫిబ్రవరి 26, 27 తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, ఫిబ్రవరి 28న, మార్చి 01, 02వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.ఈ తెప్పోత్సవాల ట్రయల్ రన్‌లో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఈఈలు శ్రీ శ్రీనివాసరావు, శ్రీ సుధాకర్, డిఈ శ్రీ చంద్ర శేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నాటు గుడ్డు- ఫారం గుడ్డు: ఆరోగ్య పరంగా ఎవరికి ఏది మంచిది



కోడిగుడ్డు ఒక పోషకాల గని. గుడ్లలో అనేక పోషకాలు, విటమిన్స్, మినరల్స్ అధికంగా ఉండటమే కాకుండా ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉంటాయి. అందువలన ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. షుగర్ ఉన్న వారు కూడా మితంగా గుడ్లు తినవచ్చు అంటున్నారు నిపుణులు. ప్రస్తుత కాలంలో వివిధ రకాల గుడ్లు లభిస్తున్నాయి. గోధుమ, తెలుపు రంగు గుడ్లు, ప్రోటీన్ ప్యాక్డ్ గుడ్లు, డబుల్ పచ్చసొన, ఫామ్ ఫ్రెష్ గుడ్లు వంటి రకరకాల గుడ్లు లభిస్తున్నాయి. దీంతో, ఏ గుడ్డు మంచిదనే సందేహం ఎక్కువగా కనిపిస్తోంది. దీని పైన పోషకాహార నిపుణులు స్పష్టత ఇస్తున్నారు.కొందరు గోధుమరంగు గుడ్లు మంచివి అని భావిస్తే కొందరు తెలుపు రంగు గుడ్లు మంచివి అని భావిస్తారు. రెండు రకాల గుడ్లలో ఉండే పోషకాలు.. రెండింటి లో ఏది మంచిదో తేల్చి చెబుతున్నారు. కోడిగుడ్డు శరీరానికి అనేక రకాలుగా మేలు చేస్తుంది. కోడి గడ్డును ఉడక బెట్టి లేదా గిలకొట్టి ఏవిధంగా తీసుకున్నా ఆరోగ్యానికి మంచిదే, కానీ ఎక్కువగా బాయిల్డ్ ఎగ్ శరీరానికి చాలా మేలు చేస్తుందంట. ముఖ్యంగా ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. రోజుకు ఒక కోడి గుడ్డు తీసుకోవడం వలన ఇది గుండె పోటు, స్ట్రోక్, లేదా ఇతర హృదయ సంబంధ వ్యాధుల నుంచి కాపా డుతుంది. అంతే కాకుండా రక్త నాళాల్లో ఉండే చెడు కొలెస్ట్రాల్ ను తొలగించడంలో కూడా సహాయపడుతుంది. గుడ్డు తీసుకోవడం వల్ల శరీరం బరువును అదుపులో ఉంచుతుంది. అల్పాహారంగా కోడిగుడ్డును తీసుకుంటే మంచిది. వాటిని తరచూ తీసుకుంటే జ్ఞాపక శక్తి పెరుగుతుంది.నిపుణులు సూచనలు.. వినియోగం

ఇక, ఫారం కోడిగుడ్డులోనైనా.. నాటు కోడి గుడులోనైనా పోషకాలు ఒకే విధంగా ఉంటాయి. ఏ గుడ్డు తిన్నా.. పోషకాలు మాత్రం శరీరానికి పుష్కలంగా అందుతాయి. ప్రోటీన్ల స్థానంలో గుడ్డు అగ్ర స్థానంలో ఉంది. పప్పుల్లో ఉండే ప్రోటీన్లతో పోలిస్తే గుడ్డులోని ప్రోటీన్లే అవుతాయి.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# దళిత, రజక కుటుంబాలపై దాడి చేసిన ఎందుకులను కఠినంగా శిక్షించాలి

**– నిరసన కార్యక్రమంలో సిపిఎం, ప్రజా సంఘాల డిమాండ్**

**పరిగి ఫిబ్రవరి 25 :** దైవ దర్శనానికి వెళ్లిన రజక దళిత కుటుంబాలపై విచక్షణ రహితంగా దాడి చేసి పసిపాప మరణానికి కారణమైన నిండితులను కఠినంగా శిక్షిం చాలని పరిగి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టిన సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవిందు నాయక్, వ్య. కా. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎహ్. సత్యయ్య,గోర్ బంజారా సంఘం నాయకులు వినోద్ జాదవ్, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.... నాగర్ కర్నూల్ జిల్లాకుమ్మెర జాతర, కు వెళ్లిన దళిత రజక కుటుంబాలు దైవ దర్శనం కొరకు టికెట్ కు రసీదు ఇవ్వాలని అడిగినందుకు అక్కడున్న అగ్రవర్ణాలకు చెందిన కొందరు నిందితులు దళిత రజక కుటుంబాలపై విచక్షణ రహితంగా దాడి చేసి కొట్టడమే కాకుండా పసిపాపను కాలితో తొక్కి చంపిన ఘటనపై సంబంధిత పోలీస్ స్టేషన్లో సమగ్ర విచారణ జరిపి వారిపై హత్య నేరం కేసు నమోదు చేయాలని బాధితుల ఫిర్యాదు చేస్తే వారి ఫిర్యాదును పక్కన పెట్టి. రాజకీయ బలంతో దాడి చేసి పసిపాప చావుకు కారణమైన నిందితులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బాధితులపై రిటన్ కేసు పెట్టడం ప్రజాస్వామ్యాన్ని తప్పుదోవ పట్టించడం అవుతుందన్నారు.



చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసులే కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి వారిని గుర్తించి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రజా ప్రతినిధులు ఆ ప్రాంత ఎంపీ మల్లురవి ఇప్పటివరకు ఏమి మాట్లాడకపోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నది అధికార పార్టీ నాయకుల అండదండలు చూసుకొని గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారు. బాధితులతో ఎవరూ మాట్లాడొద్దని బెదిరించడం, బాధితులకు మంజూరైన ఇందిరమ్మ, ఇల్లును రద్దు చేసే కుట్రను చేస్తూండుడం నీచమైన చర్య అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి నిందితులను కఠినంగా శిక్షించి బాధితులకు సరైన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, ఎల్ హెచ్ పి ఎస్, వ్య.కా.సంఘం నాయకులు ఎండీ హబీబ్, రఘురామ్,యాదగిరి రవీందర్,
రాజు,రాంచంద్రయ్య, లాలయ్య,
తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహం ఏర్పాటుతో రోడ్డున పడనున్న వందల కుటుంబాలు

**– విగ్రహ ఏర్పాటుకు ఐదువేల కోట్లంట రైతు భరోసాకు డబ్బులేవంట**

**– ప్రజాధనాన్ని వృధా చేస్తామంటే ఊరుకునేది లేదు**

**– పరిగి బిఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎ ఎస్ రసూల్ భాయ్**

**పరిగి ఫిబ్రవరి 25 :** 6 గ్యారం టీలను గాలికి వదిలేసి రైతులకు వేయవలసిన రైతు భరోసా పక్కన పెట్టి 5000 కోట్లతో గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తానని వందల కుటుంబాలను రోడ్డు పాలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, రైతులకు వేయవలసిన రైతు భరోసా కు డబ్బులు లేవు కానీ గాంధీ విగ్రహం ఏర్పాటుకు ఐదువేల కోట్లు ఎక్కడి నుండి తెస్తావో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని పరిగి బిఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎ ఎస్ రసూల్ భాయ్, అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈసీ, మూసీ నదుల సంగమం వద్ద పది ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం కేవలం గాంధీ విగ్రహానికి సేకరించే భూమితో అన్యాయంగా రోడ్డున పడనున్న 500 కుటుంబాలు



మూసీ ఒడ్డున పది ఎకరాల్లో భారీ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తానంటున్న రేవంత్ రెడ్డి, హామీలు నెరవేర్చడానికి నన్ను కోసుకున్నా పైసలు లేవంటూనే రూ. 5000 కోట్ల ప్రజాధనం దుబారా చేయడానికి రేవంత్ రెడ్డికి ఏం హక్కు ఉందని ప్రశ్నించారు.స్థానిక ప్రజలు, ప్రజా సంఘాలు, పర్యావరణవేత్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా పట్టించుకోని వైనం ప్రజాభిప్రాయం తీసుకోకుండా కొన్ని ఎకరాల భూమి, వందల ఇండ్లు, షాపులు సేకరించడానికి సిద్ధమయ్యారు. రేవంత్ సర్కార్, మింగ మెతుకు లేదు, మీసాలకు సంపెంగ నూనె తీరుగా ఖజానాకు గండి కొడుతున్న ప్రభుత్వం మొన్నటికి మొన్న కృత్రిమ బీచ్, మిస్ వరల్డ్ పోటీ, గ్లోబల్ సమ్మిట్ వంటి పనికిరాని పనులకు రూ.వేల కోట్ల దుబారా చేశారు. సంక్షేమ పథకాలకు, అభివృద్ధి పనులకు రాని పైసలు దుబారా ఖర్చులకు ఎలా వస్తున్నాయి తెలంగాణ ప్రజల సమాధానం చెప్పాలన్నారు. ఒక్క గాంధీ విగ్రహం కోసం 5000 కోట్లు ఖర్చు చేసే బదులు తెలంగాణ ప్రయోజనాల కోసం ఖర్చు చేయొచ్చు కదా

**– గాంధీ పేరుతో విధ్వంసమా**

5000 వేల కోట్లు వ్యయంతో చేపట్టే ఈ విగ్రహ ఏర్పాటు గాంధేయవాదానికి వ్యతిరేకం విగ్రహ ఏర్పాటు కోసం వేరే స్థలం లేదా ప్రభుత్వ ఉద్యోగుల పేదల ఇళ్లు టార్గెట్ గా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పావులు కలుపుతుంది ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం గణనీయంగా తగ్గిపోయింది అందుకే ఇచ్చిన హామీలు అమలుచేయలేకపోతున్నాం అని మంత్రులు చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారేమట్న ముసి ప్రక్షాళన పేరుతో పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. గాంధీ విగ్రహ ఏర్పాటు అంటు నగరవాసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, అభివృద్ధి పేరుతో ఎక్కడా కూడా ప్రజలను ఇబ్బందులకు గురిచేయలేదని రసూల్, తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన




**– విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు**

**– మహిళలపై జరుగుతున్న నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన**

**– సైబర్ మోసాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి**

**– అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు**

**పరిగి ఫిబ్రవరి 25 :** సైబర్ నేరగాళ్ల పట్ల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన షీ టీం కళ బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ఇండస్ వ్యాలీ పాఠశాలలో విద్యార్థులకు సమా జంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి షీటీం ఇన్చార్జి నర్సింలు, మాట్లా డుతూ... విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందు బాటులోకి తీసుకువచ్చింది.ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అంది స్తున్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధ పడుతున్నామని విద్యార్థినులు, యువతులు, మహి ళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగు తాయి.నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటారన్నారు. ప్రాంత ం,టైమ్ ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసు కుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

**– బాల్య వివాహాల ప్రభావం**

చిన్న వయస్సులోనే వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు సామాజికంగా విడిగా ఉండడం వంటి పరిస్థితులకు గురౌతారు. బాల్య వివాహాలతో చదువు ఆగి పోవడం, వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వయ స్సులో వివాహాలు జరగడం వల్ల కాన్పు కష్టం కావటం వల్ల ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

**– మత్తు పదార్థాలు**

మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణిక వేశంలో చేసిన పొరపాట్లకు జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవా టు పడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలి పారు. గంజాయి, డ్రగ్స్, గుట్కా లాంటివి వినియోగిస్తే చర్యలు తప్పవు, గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్ర యాలను చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీల్, ఉపాధ్యాయ బృ ందం, షీ టీం కళాబృందం,
సభ్యులుసావిత్రి, శోభా, విద్యార్థులు
తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా రంగాపూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం

**– ఓ వ్యక్తి మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**



**పరిగి ఫిబ్రవరి 25 :** వికారాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగాపూర్ గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి కొడంగల్ వెళ్తు న్న ఓ ఇన్నోవా కారు డ్రైవర్ నిర్లక్ష్యంతో రెండు ద్విచక్ర వాహనాలను ఓ సిఫ్ట్ డిజైర్ కారు, ను అతివేగంతో ఢీకొట్టడంతో ఓ ద్విచక్ర వాహనంపై ఉన్న నర్సింలు, అనే వ్యక్తి ప్రమాద స్థలంలోనే మరణించగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ ఆస్పత్రికి తరలించినట్టు స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే పారిపోయే ప్రయత్నం చేసిన ఎన్నోవ కారు, ను ప్రమాదవ స్థానంలో ఉన్న కొందరు స్థానికుల సహకారంతో వెంబడించి పరిగి పట్టణంలో పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఘటన సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

# సభ్య సమాజం తలదించుకునేల భక్తులపై దాడి

**– పసి బిడ్డ మృతికి కారణమైన నిందితులను వెంటనే శిక్షించి**

**– బాధిత కుంటుబనికి న్యాయం చేయాలి**

**– అంబేద్కర్ విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి మంచన్ పల్లి శ్రీనివాస్**



**పరిగి ఫిబ్రవరి 25 :** దైవ దర్శనానికి వెళితే కులం పేరుతో దూషించి అవమానపరిచి దాడి చేసి పసిబిడ్డ మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసిన అంబేద్కర్ విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యాయులు మంచన్ పల్లి శ్రీనివాస్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా కుటుంబ సమేతంగా దైవ దర్శనానికి వెళ్లిన రజక దంపతులు గణేశ్ (రజక) , మౌనిక (దళిత మహిళ) లైన్లో నిల్చుండగా అక్కడున్న కొందరు అగ్రకులనికి చెందిన నిందితులు మీరు ఈ దేవాలయానికి రావద్దని రెండు నెలల వారి పసి బిడ్డ, తల్లి, చెల్లి, పై దాడి చేసి వారిని అవమానపరిచి చేసిన దాడి ఘటనలో చోటు చేసుకున్న తొక్కిసలాటలో దంపతులో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా రెండు నెలల పసిబిడ్డ మృతి చెందడం జరిగింది. ఈ ఘటనకు కారణమైన నిందితులపై చర్యలు తీసుకోవలసిన పోలీసులు, అధికార మదంతో రాజకీయాలకు లొంగిపోయి బాధితులపై కేసు పెట్టడం సిగ్గుచేటు అన్నారు. ఇంత దారుణమైన ఘటన జరిగినప్పటికీ అక్కడి పాలకులు గానీ అధికారులు గానీ స్పందించకపోవడం పై అనుమానాలకు తవిస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇలాంటి ఘటనలు పునవృతం కాకుండా నిందితులపై వారికి సహకరించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మటన్, బుడం దోసకాయ కూర.. తింటే అసలే వదిలిపెట్టరు



రుచికరమైన నాన్‌వెజ్ వంటకాలలో మటన్‌కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. అందులోనూ బుడం దోసకాయతో కలిపి చేసే మటన్ కూర అయితే దాని రుచి మరింత రెట్టింపు అవుతుంది. మటన్ మసాలా ఘాటు, దోసకాయ రుచి కలిసి అద్భుతమైన టేస్ట్ ఇస్తాయి.మరి మటన్ బుడం దోసకాయ కూర ఎలా చెయ్యాలో తెలుసుదకుందాం.కావాల్సిన పదార్థాలు మటన్– అరకేజీ బుడం దోసకాయలు – పావుకిలో కట్ చేసిన ముక్కలుఉల్లిగడ్డలు – 1 పెద్దది కట్ చేసిన ముక్కలుపచ్చి మిరపకాయలు – 3అల్లం వెల్లుల్లి – ఒక స్పూన్కారప్పొడి – 1 1/2 స్పూన్ఉప్పు – 1 1/2 స్పూన్ధనియాల పొడి – 1 స్పూన్గరం మసాలా– 1 స్పూన్ పసుపు – అర స్పూన్నూనె – 2 స్పూన్స్ తయారీ విధానంముందుగా స్టవ్ మీద పాన్ పెట్టి అందులో నూనెవేసి నూనె వేడైన తర్వాత ఉల్లిపాయలు, పచ్చిమిర్చి ముక్కలు వేసి, బాగా ఫ్రై అయిన తర్వాత అందులో అల్లం, వెల్లుల్లి పేస్ట్ వేసి కాస్త పచ్చి వాసన్ పోయాక అందులో మటన్ వెయ్యాలి. అందులో కాస్త పసుపు, ఉప్పు వేసి ఉడకనివ్వాలి. మటన్ బాగా ఉడికిన తర్వాత అందులో బుడం దోసకాయ ముక్కలు వేసి కలియబెట్టి కొద్దిసేపు ఉడికించాలి.
మటన్ ఇలా ఉండేదాకా ఉడికించాలిఆపై అందులో కారం, గరంమసాలా వేసి ఉడికిం చాలి. కూర చిక్కదనం బట్టి చూసి నీళ్ళు పోసుకుని ఉడికించాలి.పూర్తిగా ఉడికిన తర్వాత అందులో ధనియాల పొడి వేసి కాసేపు ఉడికించాలి. మటన్ ముక్క కట్ చేస్తే తునిగేలా ఉండాలి. కూర అయిన తర్వాత స్టవ్ ఆఫ్ చెయ్యాలి.మటన్ బుడం దోసకాయ ఇలా చేస్తే సూపర్ టేస్ట్ఈ మటన్, బుడం దోసకాయ కూర అన్నం లోకే కాదు, చపాతీ, రోటీలలోకి కూడా చాలా బాగుంటుంది. అంతేకాదు బుడం దోసకాయ వేయటం వలన ఇది ఈజీగా జీర్ణం అవుతుంది. శరీర వేడిని తగ్గిస్తుంది. ఒక్కసారి ఇలా ట్రై చేసి చూడండి. ఇలా వండితే ఆ కూర మీరు అసలే వదిలిపెట్టరు నమ్మండి.

# సూర్య, గంభీర్ తీసుకున్న ఈ ఒక్క నిర్ణయమే.. టీమిండియా ఓటమికి కారణం




టీ20 వరల్డ్ కప్ 2026లో ఒక్క ఓటమి తర్వాత పరిస్థితులు ఎంత వేగంగా మారతాయో టీమిండియా అనుభవించింది. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో 76 పరుగుల భారీ ఓటమి తర్వాత భారత్ తప్పనిసరిగా గెలవాల్సిన పరిస్థితిలోకి వెళ్లింది. ఈ ఓటమికి కారణమైన వ్యూహాత్మక తప్పును మాజీ భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ బహిర్గతం చేశాడు. ఈ మ్యాచ్‌లో వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్‌ను పక్కన పెట్టి వాషింగ్టన్ సుందర్‌ను ప్లేయింగ్ ౹×లోకి తీసుకోవడమే ప్రధాన తప్పిదమని అశ్విన్ అభిప్రాయపడ్డాడు."మనం టాక్టికల్‌గా ఓడిపోయాం. సుందర్‌ను ఆడిస్తే, అతడిని ఎడమచేతి బ్యాటర్లపై ఉపయోగించాల్సింది. క్వింటన్ డికాక్, ర్యాన్ రికెల్టన్ ఇద్దరూ తొందరగానే ఔట్ అయ్యారు. డేవిడ్ మిల్లర్‌పై ఒక ఓవర్‌లో 11 పరుగులు ఇచ్చాడు -- ఇది సహజమే. కానీ అతడు క్రమం తప్పకుండా ఆడటం లేదు. తర్వాత అతడిని బౌలింగ్ నుంచి తొలగించారు. ఫలితంగా ఒక స్పిన్నర్‌ను పూర్తిగా ఉపయోగించ లేకపోయాం," అని అశ్విన్ 'ఆష్ కి బాత్' కార్యక్రమంలో వ్యాఖ్యానించాడు.అయితే, జస్ప్రీత్ బుమ్రా ప్రదర్శనను అశ్విన్ ఘనంగా ప్రశంసించాడు. నాలుగు ఓవర్లలో 15 పరుగులిచ్చి 3 వికెట్లు తీసిన బుమ్రా మ్యాచ్‌లో భారత్ తరపున ఉత్తమ బౌలర్‌గా నిలిచాడు. "నాలుగు ఓవర్లలో కేవలం 15 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసే బౌలర్ మీ వద్ద ఉంటే, అంతకంటే అదృష్టం ఏం ఉంటుంది? గొప్ప ఆటగాళ్ల విలువను వారు రిటైర్ అయిన తర్వాతే గుర్తిస్తాం," అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.భారత్ నెట్ రన్ రేట్ (-3.80)పై అశ్విన్ పెద్దగా ఆందోళన వ్యక్తం చేయలేదు. ముందు మిగిలిన రెండు మ్యాచ్‌లను గెలవడమే ముఖ్యం అని సూచించాడు. "నెట్ రన్ రేట్ గురించి ఇప్పుడే ఆందోళన అవసరం లేదు. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో రెండింటినీ గెలవాలి. పరి. డేవిడ్ మిల్లర్‌పై ఒక ఓవర్‌లో 11 పరుగులు ఇచ్చాడు -- ఇది సహజమే. కొంత సమయం తీసుకుని బ్యాటింగ్ చేయాలి. ఇది యువ జట్టు -- ఒత్తిడిని మెరుగ్గా హ్యాండిల్ చేయాలి. హార్దిక్, రింకు ఉన్నారు. భాగస్వామ్యాలు కట్టి వారికి వేదిక సిద్ధం చేయాలి. అనవసరంగా తొందరపడాల్సిన అవసరం లేదు," అని సూచించాడు.పరిస్థితులను గౌరవించాలి."జింబాబ్వేతో మ్యాచ్‌లో భారత్ మరింత మెరుగ్గా ఆడగలదని నమ్ముతున్నాను. కానీ రెండు విషయాలు గుర్తుంచుకోవాలి. ఐసీసీ ఇస్తున్న పిచ్‌లు బ్యాటర్లకే కాదు బౌలర్లకూ సహకరిస్తున్నాయి -- పోటీ న్యాయంగా ఉంది. ద్వైపాక్షిక సిరీస్‌ల్లో మనకు అలవాటైన షాట్లను ఇక్కడ కూడా అదే విధంగా ఆడలేం. ఓగ్ యూనిట్‌గా కొంత సంయమనం అవసరం," అని అశ్విన్ స్పష్టం చేశాడు.

# ఐపీఎల్ 2026కు ముందే కేకేఆర్‌కు రెండో షాక్
# గాయపడిన రూ.18 కోట్ల ప్లేయర్

ఐపీఎల్ 2026 (ఖూా 2026) ప్రారంభానికి ఇంకా సుమారు నెలన్నర సమయం ఉంది. ప్రస్తుతం ఆటగాళ్లంతా టీ20 ప్రపంచకప్ 2026లో బిజీగా మారిపోయారు. ఈ క్రమంలో కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=) జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు కొనుగోలు చేసిన ఓ ప్లేయర్ గాయంతో మైదానం వీడాల్సి వచ్చింది. దీంతో కేకేఆర్ టీం ఆందోళనలో పడింది. శ్రీలంక ప్లేయర్ మతీష పతిరానా ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో గాయపడి మైదానం విడిచిపెట్టాల్సి వచ్చింది. ఈ గాయంతో శ్రీలంక జట్టు మాత్రమే కాకుండా ఐపీఎల్ ఫ్రాంచైజీ కేకేఆర్ కూడా తీవ్ర ఆందోళనకు గురవుతోందన్నమాట. ఈ ఊహించని సంఘటన ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ మూడో ఓవర్లో చోటుచేసుకుంది. ఓవర్లో నాలుగో బంతిని వేసిన వెంటనే పతిరానా ఎడమ కాలి హామ్‌స్ట్రింగ్‌ను పట్టుకుని నొప్పితో నేలపై పడిపోయాడు. వెంటనే జట్టు ఫిజియో మైదానంలోకి వచ్చి చికిత్స అందించాడు. కొంతసేపటి తర్వాత రిస్క్ తీసుకోవద్దని నిర్ణయించుకుని పతిరానాను మైదానం బయటకు తీసుకెళ్లారు.ఐపీఎల్ 2026కి ముందే పతిరానాకు గాయంతో కేకేఆర్ కి టెన్షన్..పతిరానాకు దీర్ఘకాలిక గాయం అయితే, కేకేఆర్ తమ రెండు ప్రధాన విదేశీ బౌలర్లను కోల్పోయినట్లే అవుతుంది. ఇప్పటికే భారత్, బంగ్లాదేశ్ మధ్య ఉన్న భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా ముస్తాఫిజూర్ రెహామాన్‌ను ఫ్రాంచైజీ విడుదల చేసింది. ఇప్పుడు పతిరానా గాయం కేకేఆర్ కు మరింత ఇబ్బందికరంగా మారనుంది.గాయాలకు లోనయ్యే అవకాశం ఎక్కువగా ఉన్న పతిరానా, శ్రీలంకకు టీ20 వరల్డ్ కప్ సూపర్-8 అర్హత కీలకమైన సమయంలో ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో కీలక పాత్ర పోషించాల్సి ఉంది. కానీ తన స్పెల్‌లో నాలుగు బంతులు మాత్రమే వేసిన వెంటనే గాయపడి బయటకు వెళ్లాల్సి వచ్చింది. ఇది శ్రీలంక జట్టుకు రెండో షాక్ తగిలింది. ఇప్పటికే స్టార్ ఆల్‌రౌండర్ వానిందు హసరంగా కూడా ఇదే హామ్‌స్ట్రింగ్ గాయంతో టోర్నమెంట్ నుంచి తప్పుకున్నాడు. పతిరానా దీర్ఘకాలం దూరమైతే కేకేఆర్ వద్ద విదేశీ పేసర్ ఎవరూ లేకపోవడం పెద్ద సమస్యగా మారుతుంది.కేకేఆర్ పై ఈ గాయం ప్రభావం ఎలా ఉంటుంది?కేకేఆర్ వద్ద భారత పేసర్లకు కొదవ లేదు. కానీ, విదేశీ బౌలర్ల విషయంలో ముస్తాఫిజూర్, పతిరానా మాత్రమే ప్రధాన ఎంపికలుగా ఉన్నారు. కాగితాల మీద చూస్తే ఈ ఇద్దరి చేరికతో కేకేఆర్ బౌలింగ్ బలంగా కనిపించింది. కానీ, వాస్తవ పరిస్థితి ఇప్పుడు భిన్నంగా మారింది.ముస్తాఫిజూర్‌ను ఇప్పటికే విడుదల చేయాల్సి రావడంతో, పతిరానానే కేకేఆర్ కు ఏకైక విదేశీ పేసర్‌గా మిగిలాడు. ఇప్పుడు అతడూ గాయపడటం వల్ల ఐపీఎల్ 2026 కోసం కేకేఆర్ ప్రణాళికలు పూర్తిగా తారుమారయ్యే ప్రమాదం ఉంది.శ్రీలంకకు కూడా పతిరానా భారీ నష్టమే?శ్రీలంక జట్టుకు మంచి స్పిన్ బౌలర్లు ఉన్నప్పటికీ, వేగంగా వికెట్లు పడగొట్టే పేసర్ మాత్రం కొరతగా ఉంది. ఈ టీ20 వరల్డ్ కప్‌లో ఆ బాధ్యత పతిరానాపైనే ఉంది. అతడు మధ్య ఓవర్లలో, డెత్ ఓవర్లలో కీలక వికెట్లు తీయగలడు. ప్రపంచంలోని ఉత్తమ డెత్ బౌలర్లలో ఒకడిగా పతిరానాకు పేరు ఉంది. ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో పతిరానా లేకపోవడం వెంటనే కనిపించింది. తొలి 10 ఓవర్లలో శ్రీలంక ఒక్క వికెట్ కూడా తీయలేకపోయింది. పతిరానా లేకపోవడంతో మిగతా బౌలర్లు ఆస్ట్రేలియా బ్యాటర్లకు సులభ లక్ష్యాలుగా మారారు.




# సెమీఫైనల్ వేదికలపై ఐసీసీ కీలక నిర్ణయం




టీ20 వరల్డ్ కప్ 2026 మధ్యలో ఐసీసీ సెమీఫైనల్ మ్యాచ్‌ల వేదికలపై కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. దీంతో టోర్నమెంట్ షెడ్యూల్‌లో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఏర్పడింది. ప్రస్తుతం సూపర్--8 మ్యాచ్‌లు కొనసాగుతుండగా, అనంతరం రెండు సెమీఫైనల్స్, ఫైనల్ జరగనున్నాయి. సెమీఫైనల్ వేదికలు ఏ జట్లు అర్హత సాధిస్తాయన్నదానిపై ఆధారపడి మారే విధంగా ఐసీసీ హైబ్రిడ్ మోడల్‌ను అమలు చేస్తోంది.టీ20 వరల్డ్ కప్ 2026 షెడ్యూల్‌లో ఏమేం మార్పులు..?భారత్--శ్రీలంక సంయుక్త ఆతిథ్యంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో సెమీఫైనల్ వేదికల కోసం హైబ్రిడ్ మోడల్‌ను అమలు చేస్తున్నారు. ఐసీసీ తాజా గైడ్‌లైన్స్ ప్రకారం, కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంకు కీలక పాత్ర ఉంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం శ్రీలంక సెమీఫైనల్‌ను భారత్‌లో ఆడాల్సి ఉండగా, తాజా నిర్ణయంతో శ్రీలంకకు హోమ్ గ్రౌండ్‌లో సెమీఫైనల్ ఆడే అవకాశం ఏర్పడింది.ప్రత్యేకంగా తొలి సెమీఫైనల్ వేదిక 'ఫ్లోటింగ్'గా ఉంచారు. అంటే పరిస్థితులను బట్టి ఈ మ్యాచ్ కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో లేదా కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో జరగవచ్చు. రెండో సెమీఫైనల్ సాధారణంగా ముంబై వాంఖడే స్టేడియంలో జరిగే అవకాశముంది.పాకిస్థాన్ అర్హత సాధిస్తే ఏమవుతుంది?ఐసీసీ ప్రకారం, పాకిస్థాన్ సెమీఫైనల్‌కు చేరితే, ఆ మ్యాచ్ మార్చి 4న కొలంబో ఆర్. ప్రేమదాస స్టేడియంలో నిర్వహిస్తారు. ఒకవేళ పాకిస్థాన్ సెమీఫైనల్‌కు చేరకపోతే, శ్రీలంక అర్హత సాధించిన పక్షంలో తమ సెమీఫైనల్‌ను కొలంబోలోనే ఆడుతుంది (ప్రత్యర్థి భారత్ కాకపోతే). టోర్నమెంట్‌కు ముందు ఐసీసీ పాకిస్థాన్ సెమీఫైనల్/ఫైనల్ మ్యాచ్‌లకు శ్రీలంకకు ప్రాధాన్యం ఉంటుందని చెప్పింది. తాజా మార్గదర్శకాలతో శ్రీలంకకు హోమ్ సెమీఫైనల్ అవకాశం కూడా జత్తైంది.భారత్ సెమీఫైనల్ కోలంబోకు షిఫ్ట్ అవుతుందా?భారత్ సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తే సాధారణంగా రెండో సెమీఫైనల్‌ను ముంబై వాంఖడే స్టేడియంలో ఆడే అవకాశం ఉంది. అయితే భారత్--పాకిస్థాన్ సెమీఫైనల్ పడితే, భద్రతా/లాజిస్టిక్స్ కారణాల దృష్ట్యా ఆ మ్యాచ్‌ను కొలంబోకు షిఫ్ట్ చేసే అవకాశముంది. మరోవైపు పాకిస్థాన్, శ్రీలంక రెండూ సెమీఫైనల్‌కు అర్హత సాధించకపోతే, తొలి సెమీఫైనల్ కోల కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో, రెండోది ముంబైలో జరుగుతుంది.

# పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి బ్యాడ్‌న్యూస్ బిగ్ షాక్ ఇవ్వబోతున్న కేంద్రం






ప్రైవేట్ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం బిగ్ షాక్ ఇవ్వనుందని తెలుస్తోంది. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్‌వో) ఖాతాదారులకు బ్యాడ్ న్యూస్ అందించనుంది. పీఎఫ్ బ్యాలెన్స్ మొత్తంపై కేంద్ర ప్రభుత్వం వార్షిక వడ్డీ రేటును అందిస్తూ ఉంటుంది. కానీ ఈ సారి వడ్డీ రేటులో కేంద్రం కొత పెట్టనుందని తెలుస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతం వడ్డీని ప్రకటించింది. కానీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇంకా ఎంత వడ్డీ ఇస్తామనేది ప్రకటించలేదు. త్వరలోనే ఈ వడ్డీ రేట్లను ప్రకటించనుండగా.. ఈ సారి తగ్గించనుందని సమాచారం. త్వరలో జరగనున్న ట్రస్టీల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే పీఎఫ్ అకౌంట్లు ఉన్నవారికి షాక్ అని చెప్పవచ్చు.ఎంత తగ్గించే అవకాశం ఉందంటే..?2025-26 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటు 8 నుంచి 8.20 శాతంగా ఉండనుందని తెలుస్తోంది. ప్రస్తుతం వడ్డీ రేటు 8.25 శాతంగా ఉండగా.. ఇందులో కొత విధించనున్నారని సమాచారం. ఈపీఎఫ్‌వోకు సంబంధించిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు వడ్డీ రేటును నిర్ణయిస్తూ ఉంటాయి. మార్చిలో ఈ ట్రస్టీల సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో వడ్డీ రేట్లను నిర్ణయించి కేంద్ర ఆర్థిక శాఖ ఆమోదానికి పంపుతారు. ఆర్థికశాఖ అనుమతి ఇచ్చిన అనంతరం ఈపీఎఫ్‌వో అధికారికంగా వడ్డీ రేట్ల గురించి ప్రకటన విడుదల చేస్తుంది.పీఎఫ్ వడ్డీ లెక్కింపు ఎలా..?నెలవారీ ప్రాతిపదికన ఈపీఎఫ్ వడ్డీను లెక్కిస్తారు. ప్రతీ ఆర్థిక సంవత్సరం చివరిలో వీటిని జమ చేస్తారు. ఉదాహరణకు వార్షిక వడ్డీ రేటు 8.25 శాతంగా ఉంటే.. నెలవారీ రేటు సుమారు 0.688 శాతంగా ఉంటుంది. ఉద్యోగి బేసిక్ శాలరీ, డీఏలో 12 శాతం ఈపీఎఫ్‌కు జమ చేస్తారు. యజమాని వాటా 12 శాతం ఉంటుంది. ఇది రెండు భాగాలుగా విభజించబడింది. ఇందులో 8.33 శాతం ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ (ఙూూ)లో జమ చేస్తారు. ఇది నెలకు గరిష్టంగా రూ. 1,250 వరకు ఉంటుంది. ఇక మిగిలిన 3.67 శాతం ఈపీఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. ఇప్పుడు వడ్డీ తగ్గించడం వల్ల పీఎఫ్ సేవింగ్స్‌పై వచ్చే వడ్డీ గత ఏడాది కంటే తక్కువగా వస్తుంది.త్వరలో కొత్త యాప్అటు ఏప్రిల్‌లో ఈపీఎఫ్‌వో కొత్త యాప్ రానుంది. ఈ యాప్‌లో యూపీఐ ద్వారా మనీ విత్ డ్రా చేసుకునే సౌకర్యంతో పాటు పాస్ బుక్ డీటైల్స్ చేసుకోవచ్చు. ఇక క్లెయిమ్స్ చాలా వేగంగా పరిష్కారం అవుతాయి. అలాగే ఉద్యోగులు ఫిర్యాదు చేయడానికి ఆప్షన్ ఉంటుంది. వేగంగా ఫిర్యాదులు పరిష్కరించేలా చర్యలు చేపడతారు. ఈ యాప్‌లో పీఎఫ్ సేవలు అన్నీ ఒకేచోట అందుబాటులో ఉండనున్నియ.

# పాన్ కార్డు ఉన్నవారికి సూపర్ ఛాన్స్.




దేశంలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించాలంటే పాన్ కార్డు అనేది తప్పనిసరి అనే విషయం అందరికీ తెలిసిందే. ఈ డాక్యుమెంట్ లేకపోతే ఎలాంటి ఆర్థిక సర్వీసులు పొందలేము. బ్యాంక్ అకౌంట్ పొందటం దగ్గర నుంచి ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైలింగ్ వరకు ప్రతీ పనికి ఇది అవసరమే. దీంతో పాన్ కార్డులోని వివరాలు సరిగ్గా ఉంచుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ తప్పుగా ఉంటే సులువుగా మార్చుకోవచ్చు. పాన్ కార్డు సెంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లోనే వివరాలను మార్చుకునే అవకాశాన్ని కల్పిస్తోంది ఆదాయపు పన్ను శాఖ. ఈ డిజిటల్ సేవల ద్వారా మీరు పేరు, డేట్ ఆఫ్ బర్త్, ఫొటో, డిజిటల్ సిగ్నేచర్, తండ్రి పేరు లాంటి వివరాలు అన్నీ మార్చుకోవచ్చు. అలాగే ఈ-పాన్ పీడీఎఫ్ ఫైల్‌ను సెకన్లలోనే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇప్పుడు ఫొటో, డిజిటల్ సంతకాన్ని ఎలా మార్చుకోవాలో ఒకసారి చూద్దాం.ఫొటోను మార్చుకోవడం ఎలా అంటే..?-చీూఙూ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి -ఛేంజెస్ లేదా కరెక్షన్ ఇన్ ఎగ్జిటింగ్ పాన్ డేటా అనే ఆప్షన్‌పై క్లిక్ చేయండి -అప్లికేషన్ టైప్‌లో అనే కేటగిరిని ఎంచుకోండి -మీ పేరు, డేట్ ఆఫ్ బర్త్, ఈమెయిల్ ఐడీ, మొబైల్ నెంబర్, పాన్ నెంబర్ ఎంటర్ చేయండి -ఫారంను సబ్మిట్ చేయండి -ఈ-సైన్ ప్రాసెస్ ద్వారా స్కాన్డ్ కాపీస్ సబ్మిట్ చేయడం లేదా ఫిజికల్ డాక్యుమెంట్స్ అనే ఆప్షన్‌ను ఎంచుకోండి -ఐడెంటిటీ ప్రూఫ్, అడ్రస్ ప్రూఫ్, డేట్ ఆఫ్ బర్త్, పాన్ కాపీ, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, స్కాన్డ్ సిగ్నేచర్ అప్‌లోడ్ చేయండి -యూపీఐ, క్రెడిట్, డెబిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్ ద్వారా పేమెంట్ చేసి అక్‌నాలెడ్జ్‌మెంట్ కాపీని డౌన్లోడ్ చేసి పెట్టుకోండి.డిజిటల్ సిగ్నేచర్ అప్డేట్ చేసుకోవడమెలా..?-ఎన్ఎస్‌డీఎల్ పోర్టల్‌కు వెళ్లండి -చేంజెస్ లేదా కరెక్షన్ ఇన్ ఎగ్జిటింగ్ పాన్ డేటా ఆప్షన్‌పై క్లిక్ చేయండి -పేరు, డేట్ ఆఫ్ బర్త్, ఈమెయిల్ ఐడీ, మొబైల్ నెంబర్, పాన్ నెంబర్ ఎంటర్ చేయండి -ఈ-సైన్ ప్రాసెస్ ఆప్షన్‌ను ఎంచుకోండి ఆధార్‌తో పాటు మిగతా వివరాలు నమోదు చేయండి -సిగ్నేచర్ మిస్‌మ్యాచ్ బాక్స్‌పై క్లిక్ చేయండి -తల్లిదండ్రుల వివరాలు నమోదు చేయండి -ఐడెంటిటి ప్రూఫ్, అడ్రస్ ప్రూఫ్, డేట్ ఆఫ్ బర్త్, పాన్ కార్డ్ కాపీతో పాటు కొత్త సిగ్నేచర్ కాపీని అప్‌లోడ్ చేయండి -డిజిటల్ విధానంలో పేమెంట్ చేసి ప్రొసీడ్ అవ్వండి -అక్‌నాలెడ్జ్‌మెంట్ స్లిప్‌ను అప్ లోడ్ చేయండి

# బంగారం కొనుగోలు చేయాలనుకుంటున్నారా.



భారతీయ సంస్కృతిలో బంగారం, వెండిలకు ఉన్న ప్రాముఖ్యత అపారం. నిరంతరం పెరుగుతూ సామాన్యులకు దూరమైన ఆభరణాల ధరలు, ఇటీవల భారీగా తగ్గాయి. బంగారం ధర రూ.1,100, వెండి ధర రూ.10,000 తగ్గడం కొనుగోలుదారులకు గొప్ప శుభవార్త. ప్రస్తుతం ఆభరణాలు కొనేందుకు లేదా పెట్టుబడి పెట్టేందుకు ఇది మంచి అవకాశంగా నిపుణులు భావిస్తున్నారు.భారతీయ సంస్కృతిలో బంగారానికి ప్రత్యేక స్థానం ఉంది. వివాహాల సమయంలో అయితే బంగారానికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. అందువల్ల ప్రతి సంతోషకరమైన క్షణంలో ప్రతి ఒక్కరూ బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు. భారతీయ సంస్కృతిలో బంగారానికి ప్రత్యేక స్థానం ఉంది. వివాహాల సమయంలో అయితే బంగారానికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. అందువల్ల ప్రతి సంతోషకరమైన క్షణంలో ప్రతి ఒక్కరూ బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు.కానీ గత కొన్ని రోజులుగా నిరంతరం పెరుగుతున్న బంగారం ధర అందరికీ అందుబాటులో లేకుండా పోయింది. అయితే తాజాగా బంగారం ధర తగ్గింది. బంగారం కొనాలనుకుంటున్న వారికి ఇది మంచి సమయంగా చెప్పొచ్చు.కానీ గత కొన్ని రోజులుగా నిరంతరం పెరుగుతున్న బంగారం ధర అందరికీ అందుబాటులో లేకుండా పోయింది. అయితే తాజాగా బంగారం ధర తగ్గింది. బంగారం కొనాలనుకుంటున్న వారికి ఇది కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు.కానీ గత కొన్ని రోజులుగా మంచి సమయంగా చెప్పొచ్చు.గత సంవత్సరం నుండి బంగారం, వెండి ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గతంలో వేల రూపాయలు ఖరీదు చేసే బంగారం ఇప్పుడు లక్షల రూపాయలకు అమ్ముడవుతోంది. అయితే ఇప్పుడు బంగారం ధరలు ఎంత తగ్గాయో తెలుసుకుందాం.. నుండి బంగారం, వెండి ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గతంలో వేల రూపాయలు ఖరీదు చేసే బంగారం ఇప్పుడు లక్షల రూపాయలకు అమ్ముడవుతోంది. అయితే ఇప్పుడు బంగారం ధరలు ఎంత తగ్గాయో తెలుసుకుందాం..మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. బంగారం ధర రూ.1,100 తగ్గగా.. వెండి ధర రూ.10,000 వరకు తగ్గింది. మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. బంగారం ధర రూ. 1,100 తగ్గగా.. వెండి ధర రూ.10,000 వరకు తగ్గింది.ఈ తగ్గుదలతో బంగారం, వెండి ధరలు సామాన్యులకు కాస్త అందుబాటులోకి వచ్చినట్లు భావించాలి. బంగారం ధరలు జీఎస్టీతో సహా రూ.1 లక్ష 59 వేల 135కి చేరుకున్నాయి. వెండి ధరలు జీఎస్టీతో సహా రూ.2 లక్షల 52 వేల 350కి చేరుకున్నాయి.ఈ తగ్గుదలతో బంగారం, వెండి ధరలు సామాన్యులకు కాస్త అందుబాటులోకి వచ్చినట్లు భావించాలి. బంగారం ధరలు జీఎస్టీతో సహా రూ.1 లక్ష 59 వేల 135కి చేరుకున్నాయి. వెండి ధరలు జీఎస్టీతో సహా రూ.2 లక్షల 52 వేల 350కి చేరుకున్నాయి.


న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అందాల ముద్దుగుమ్మ కీర్తి సురేశ్



అందాల ముద్దుగుమ్మ కీర్తి సురేశ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తాజాగా ఈ బ్యూటీ ఎరుపు రంగు చీరలో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగవైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా చూసెయ్యండి.మలయాళీ ముద్దుగుమ్మ కీర్తి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ చిన్నది తన అంద చందాలతోనే ప్రతి ఒక్కరినీ కట్టి పడేస్తుంది. ముఖ్యంగా ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అవ్వాల్సిదే. ఏ పాత్రలోనైనా ఇట్టే ఒదిగిపోతూ, తన నటనతో మంచి గుర్తింపు సంపాదించుకుంది.మలయాళీ ముద్దుగుమ్మ కీర్తి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ చిన్నది తన అంద చందాలతోనే ప్రతి ఒక్కరినీ కట్టి పడేస్తుంది. ముఖ్యంగా ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అవ్వాల్సిదే. ఏ పాత్రలోనైనా ఇట్టే ఒదిగిపోతూ, తన నటనతో మంచి గుర్తింపు సంపాదించుకుందినేను శైలజ మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టి మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా ఆఫర్స్ వచ్చాయి. ముఖ్యంగా మహానటి సినిమాలో నటించి ఓవర్ టైమ్ స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటింది. ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు.నేను శైలజ మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టి మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా ఆఫర్స్ వచ్చాయి. ముఖ్యంగా మహానటి సినిమాలో నటించి ఓవర్ టైమ్ స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటింది. ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు.ఇక ఈ మూవీ తర్వాత వరసగా అవకాశాలు అందుకొని, టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటింది. అంతే కాకుండా తెలుగులో స్టార్ హీరోల సరసన నటించి, మెప్పించింది. ఇక ఈ మధ్య ఈ ముద్దుగుమ్మ తన చిన్ననాటి స్నేహితుడిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. దీని తర్వాత ఈ అమ్మడు గ్లామర్ మరింత పెంచింది.ఇక ఈ మూవీ తర్వాత వరసగా అవకాశాలు అందుకొని, టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటింది. అంతే కాకుండా తెలుగులో స్టార్ హీరోల సరసన నటించి, మెప్పించింది. ఇక ఈ మధ్య ఈ ముద్దుగుమ్మ తన చిన్ననాటి స్నేహితుడిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. దీని తర్వాత ఈ అమ్మడు గ్లామర్ మరింత పెంచింది.తెలుగులో అవకాశాలు తగ్గినా, బాలీవుడ్ వైపు వెళ్లి అక్కడ వరసగా సినిమాలు చేస్తూ, మంచి గుర్తింపు తెచ్చుకుంటుంది. వరుణ్ ధావన్‌తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ, ఉప్పు కప్పురంబు మూవీ తో అమెజాన్ ప్రైమ్‌లో టాప్ రేంజ్‌లో కొనసాగుతుంది.తెలుగులో అవకాశాలు తగ్గినా, బాలీవుడ్ వైపు వెళ్లి అక్కడ వరసగా సినిమాలు చేస్తూ, మంచి గుర్తింపు తెచ్చుకుంటుంది. వరుణ్ ధావన్‌తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ, ఉప్పు కప్పురంబు మూవీ తో అమెజాన్ ప్రైమ్‌లో టాప్ రేంజ్‌లో కొనసాగుతుంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది. తాజాగా రెడ్ కలర్ చీరలో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. ఈ ఫొటోస్ నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది. తాజాగా రెడ్ కలర్ చీరలో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. ఈ ఫొటోస్ నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి.

# మహేష్ బాబును రెండుసార్లు రిజెక్ట్ చేసిన స్టార్ హీరోయిన్



సూపర్ స్టార్ మహేష్ బాబు అనేక మంది స్టార్ హీరోయిన్లతో కలిసి నటించినప్పటికీ, ఒక స్టార్ హీరోయిన్ మాత్రం ఆయనతో నటించేందుకు నో చెప్పేసింది. దీంతో సిల్వర్ స్క్రీన్‌పై ఒక అరుదైన జోడి మిస్ అయ్యింది. మహేష్ బాబుకు రెండు సార్లు నో చెప్పిన ఆ నటి ఎవరో కాదు, దివంగత నటి సౌందర్య. మహానటి సావిత్రి లాంటి నటనతో ఒకప్పుడు ఫ్యాన్స్‌ను అలరించింది సౌందర్య. గ్లామర్ అంటే ఎక్స్‌పోజింగ్ కాదని.. అందంగా ఉంటే సరిపోతుందని చెప్పి.. తనకంటూ మంచి ఫ్యాన్ బేస్ పెంచుకుంది ఈమె.మహేష్ బాబు హీరోగా రూపొందిన యువరాజ్ సినిమా కోసం మొదట సౌందర్యను హీరోయిన్‌గా ఎంపిక చేశారట. ఆ సమయంలో నిర్వహించిన ఫోటో షూట్‌లో, మహేష్ బాబు సౌందర్య పక్కన చిన్నగా, తమ్ముడిలా కనిపించాడట. ఈ కారణంతో సౌందర్య ఆ సినిమాలో నటించడానికి నిరాకరించింది. ఆ తర్వాత సిమ్రాన్ ఆ పాత్రలో నటించింది. ఇలాంటి అనుభవమే మరోసారి ఎదురైంది. గుణశేఖర్ దర్శకత్వంలో వచ్చిన అర్జున్ సినిమాకు కూడా ఇదే జరిగింది. ఈ చిత్రంలో మహేష్ బాబు జోడిగా శ్రియ నటించగా, ఆయనకు అక్క పాత్రలో కీర్తి రెడ్డి కనిపించారు. అయితే, ఈ అక్క పాత్ర కోసం ముందుగా సౌందర్యను సంప్రదించారట. మహేష్ బాబుకు అక్కగా చేయనని సౌందర్య ఆ పాత్రకు కూడా నో చెప్పినట్టు టాక్. ఈ విధంగా సౌందర్య రెండు సార్లు మహేష్ బాబుతో కలిసి నటించే అవకాశాలకు నో చెప్పేశారు. మొత్తంగా, ఈ అరుదైన కాంబినేషన్ సిల్వర్ స్క్రీన్‌పై సెట్ కాకుండానే పోయింది. ఇక అర్జున్ సినిమా విడుదలైన ఏడాదిలోనే సౌందర్య ఒక ప్రమాదంలో కన్నుమూశారు. ఇది మహేష్ బాబు అభిమానులకు ఒక తీరని కోరికగానే మిగిలిపోయింది.

# క్యూట్ క్యూట్ ఫొటోలతో మతిపోగొడుతున్న కృతి శెట్టి



ఉప్పెన సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ అయ్యింది అందాల భామ కృతిశెట్టి. తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకుంది. అలాగే తన నటనతో అందంతో ప్రేక్షకులను కవ్వించింది ఈ చిన్నది. ఆ తర్వాత వరుసగా ఆఫర్స్ అందుకుంది. ఉప్పెన సినిమా తర్వాత కృతిశెట్టి శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు చిత్రాలతో హిట్స్ అందుకుంది. దాంతో టాలీవుడ్ లో లక్కీ హీరోయిన్ గా మారిపోయింది ఈ చిన్నది. కానీ ఆ తర్వాత ఈ బ్యూటీ నటించిన సినిమాలన్నీ అట్టర్ ప్లాప్ అయ్యాయి.ఉప్పెన సినిమా తర్వాత కృతిశెట్టి శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు చిత్రాలతో హిట్స్ అందుకుంది. దాంతో టాలీవుడ్ లో లక్కీ హీరోయిన్ గా మారిపోయింది ఈ చిన్నది. కానీ ఆ తర్వాత ఈ బ్యూటీ నటించిన సినిమాలన్నీ అట్టర్ ప్లాప్ అయ్యాయి.దీంతో తెలుగులో ఆమెకు అవకాశాలు తగ్గిపోయాయి. ప్రస్తుతం తమిళంలో అవకాశాలు అందుకుంటుంది. ఈ ముద్దుగుమ్మ 2003 సెప్టెంబరు 21న కర్ణాటకలోని మంగళూరులో జన్మించింది, ముంబైలో పెరిగింది. ఆమె తండ్రి కృష్ణ శెట్టి వ్యాపారవేత్త, తల్లి నీతి శెట్టి ఫ్యాషన్ డిజైనర్దీంతో తెలుగులో ఆమెకు అవకాశాలు తగ్గిపోయాయి. ప్రస్తుతం తమిళంలో అవకాశాలు అందుకుంటుంది. ఈ ముద్దుగుమ్మ 2003 సెప్టెంబరు 21న కర్ణాటకలోని మంగళూరులో జన్మించింది, ముంబైలో పెరిగింది. ఆమె తండ్రి కృష్ణ శెట్టి వ్యాపారవేత్త, తల్లి నీతి శెట్టి ఫ్యాషన్ డిజైనర్.చిన్నతనం కృతి శెట్టి ఐడియా, షాపర్స్ స్టాప్, పార్లే, లైఫ్‌బాయ్ వంటి పలు బ్రాండ్‌ల వాణిజ్య ప్రకటనల్లో నటించింది. ఇక ఈ ముద్దుగుమ్మ తన కెరీర్ ను చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. కృతి 2019లో హిందీ చిత్రం సూపర్ 30లో చిన్న పాత్రతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది.చిన్నతనం కృతి శెట్టి ఐడియా, షాపర్స్ స్టాప్, పార్లే, లైఫ్‌బాయ్ వంటి పలు బ్రాండ్‌ల వాణిజ్య ప్రకటనల్లో నటించింది. ఇక ఈ ముద్దుగుమ్మ తన కెరీర్ ను చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. కృతి 2019లో హిందీ చిత్రం సూపర్ 30లో చిన్న పాత్రతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది.సోషల్ మీడియాలో ఈ బ్యూటీ షేర్ చేసే ఫోటోలకు నెట్టింట మంచి క్రేజ్ ఉంది. ఆమె ఫోటోలకు నెటిజన్స్ ఫిదా

# ఆ అందం వెనుక ఆవేదన తెలిస్తే కన్నీళ్లు ఆగవు



ముఖ్యంగా సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ అంటే ఇలాగే ఉండాలి అనే కొన్ని రూల్స్ తనను మానసికంగా చాలా ఇబ్బంది పెట్టాయని ఆమె చెబుతోంది. అందరూ తనను పొగుడుతున్నా.. తనలో మాత్రం 'నేను వీళ్లందరి కంటే తక్కువ' అనే భావన ఉండేదట. ఆ స్టార్ హీరోయిన్ మరెవరో కాదు.. మనందరి ఫేవరెట్ మృణాల్ ఠాకూర్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పర్సనల్ స్ట్రగుల్స్ గురించి పలు విషయాలు పంచుకుంది మృణాల్. సినిమా రంగంలో హీరోయిన్ అంటే ఒక నిర్దిష్టమైన ఆకృతిలో ఉండాలి, ఇలాగే కనిపించాలి అనే అలిఖిత నిబంధనలు ఉంటాయని మృణాల్ అభిప్రాయపడింది. "నేను హీరోయిన్ మెటీరియల్ కానేమో, లీడింగ్ లేడీగా ఉండటానికి నాకు తగిన అర్హతలు లేవేమో అని ఒకప్పుడు చాలా బాధపడ్డాను. మన చుట్టూ ఉన్న ప్రపంచం అందానికి ఒకే రకమైన డెఫినిషన్ ఇస్తుంది. ఆ చట్రంలో మనం ఇమడలేకపోతే మన మీద మనకే వ్యక్తం చేసింది. తనను తాను ఇతరులతో పోల్చుకోవడం వల్ల తనలోని ఆత్మవిశ్వాసం పూర్తిగా దెబ్బతిన్న రోజులను ఆమె గుర్తు చేసుకుంది.తెర వెనుక అసలు కథ.చాలామంది నటులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నా.. బయటకు మాత్రం ఎంతో కాన్ఫిడెంట్‌గా నటిస్తారని మృణాల్ చెప్పింది. "స్క్రీన్ మీద లేదా పబ్లిక్ ఈవెంట్లలో మేము ఎంతో ధైర్యంగా కనిపిస్తాం. కానీ ప్రైవేట్ లైఫ్ లో మాత్రం ఎన్నో ఇన్ సెక్యూరిటీస్ తో పోరాడుతుంటాం. చాలామంది నటులు తమ లోపల ఉన్న భయాలను బయటపెట్టరు" అని ఆమె పేర్కొంది.ఒక వ్యక్తి ఎంత సక్సెస్ లో ఉన్నా సరే, తన రూపం గురించి ఇతరులు ఏమనుకుంటారో అనే భయం వారిని వెంటాడుతూనే ఉంటుందని మృణాల్ స్పష్టం చేసింది. ఈ కాలంలో సోషల్ మీడియా వల్ల అందం మీద ఒత్తిడి మరింత పెరిగిందని మృణాల్ అభిప్రాయపడింది. ప్రతి ఒక్కరూ ఒకరి రూపాన్ని విశ్లేషించడం, కామెంట్లు చేయడం వల్ల 'పర్ఫెక్ట్' గా కనిపించాలనే తపన భారంగా మారుతోందని ఆమె చెప్పింది.ఆన్‌లైన్‌లో వచ్చే పోలికలు, విమర్శలు మనిషిలో ఉన్న సెల్ఫ్ డౌట్‌ను ఇంకా పెంచుతాయని మృణాల్? హెచ్చరించింది. ముఖ్యంగా యువత సోషల్ మీడియాలో చూసే అవాస్తవ అందాల వాటిని అందుకోవాలని ఒత్తిడికి గురికావద్దని మృణాల్ సూచించింది. మృణాల్ ఠాకూర్ మాటలు వింటుంటే.. సక్సెస్ లో ఉన్న వ్యక్తులు కూడా తమ జీవితంలో ఎన్నో మానసిక సంఘర్షణలను ఎదుర్కొంటారని అర్థమవుతుంది. అందం అనేది బాహ్య రూపంలో లేదు, అది మన మనసులో ఉండే ఆత్మవిశ్వాసంలో ఉందని మృణాల్ నిరూపించింది. తన బలహీనతలను ధైర్యంగా ఒప్పుకోవడం వల్లే మృణాల్? ఈరోజు ఇంతటి ఉన్నత స్థానంలో నిలబడింది.

# అవార్డ్స్ ఫంక్షన్‌లో రకుల్‌కు చేదు అనుభవం.




రకుల్ ప్రీత్ సింగ్.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. 2011లో కెరటం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత మొదటి సినిమాతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ సినిమాతో ఒక్కసారిగా ఆడియన్స్ దృష్టిని ఆకర్షించింది. తర్వాత తెలుగులో స్టార్ హీరోలతో నటించి స్టార్ డమ్ సంపాదించుకుంది. అల్లు అర్జున్, ఎన్టీఆర్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకుంది. గ్లామర్ తోపాటు నటనలో తనదైన ముద్ర వేసిన రకుల్.. ఇప్పుడు తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. పెళ్లి తర్వాత ఆమెకు అవకాశాలు తగ్గిపోయాయి. తాజాగా ఓ ప్రైవేట్ వేడుకలో ఆమెకు చేదు అనుభవం ఎదురైంది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలవుతుంది.ఏం పాట భయ్యా.. కుర్రాళ్లకుఒక ప్రైవేట్ అవార్డు వేడుకలో నటి రకుల్ ప్రీత్ సింగ్ వేదికపై అవార్డ్స్ ప్రదానం చేస్తున్నారు. ఈ సమయంలో ఫిట్నెస్ ఇన్ఫ్లుయెన్సర్ జగ్గీ అవార్డ్ తీసుకోవడానికి స్టేజ్ పైకి వచ్చారు. అవార్డ్ తీసుకుంటున్నప్పుడు కనీసం రకుల్ వైపు చూడకుండా.. షేక్ హ్యాండ్ ఇవ్వకుండా వెళ్లిపోయాడు. దీంతో అవాక్కైన రకుల్..మరోవైపు చూస్తూ ఉండిపోయింది. దీంతో జగ్గీ తీరుపై నెటిజన్స్ మండిపడుతున్నారు. కనీసం షేక్ హ్యాండ్ మాట్లాడుతూ.. తనకంటే ముందు అవార్డ్ తీసుకున్న మహిళకు రకుల్ షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడం గమనించానని.. అందుకే తాను కూడా సాధారణంగా అవార్డు తీసుకుని వెళ్లిపోయానని అన్నారు. ఇది వ్యక్తిగత అసహనం కాదని.. అక్కడ పరిస్థితిని చూసి అదే ఫాలో అయ్యానని చెప్పుకోచ్చారు. ఇది అవమానించడం కాదని స్పష్టం చేశారు. ఈ ఘనటపై రకుల్ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు.

# ఉదయ్ కిరణ్ ఆమెను పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదు



టాలీవుడ్ నటి సుధ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దశాబ్దాలుగా ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది. విభిన్నమైన పాత్రలతో సినీప్రియులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఆమె సినిమాల్లో అంతగా కనిపించడం లేదు. గతంలో ఓ ఇంటర్వ్యూలో నటి సుధ మాట్లాడుతూ తనతో హీరో ఉదయ్ కిరణ్ కు ఉన్న అనుబంధం గురించి వెల్లడించింది. దివంగత నటుడు ఉదయ్ కిరణ్ దత్తత తీసుకోవాలని అనుకున్నానని అన్నారు. గతం ఒక కరిగిపోయే మేఘం వంటిదని, వాటిని అనుభవాలుగా తీసుకుని ధైర్యంగా ముందుకు సాగుతున్నానని ఆమె అన్నారు. కళాకారులు ఎదుగుతున్నప్పుడు కొందరు వారి శ్రమని దుర్వినియోగం చేస్తుంటారని, అలాంటి పరిస్థితి తనకూ ఎదురైందని సుధ తెలిపారు. సుధ తన జీవితంలో డబ్బు కంటే మానవ సంబంధాలకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం అని ఆమె చూసేవారే నిజమైన బంధువులని తన తల్లి చెప్పిన మాటలను సుధ గుర్తుచేసుకున్నారు. దివంగత నటుడు ఉదయ్ కిరణ్‌ను దత్తత తీసుకోవాలని అనుకున్నారట. ఉదయ్ కిరణ్ తల్లిని కోల్పోవడం, తండ్రి దూరం కావడం, వైవాహిక జీవితంలో సమస్యలు వంటి అనేక ఒంటరి పరిస్థితులలో ఉన్నాడని, అది తనను తీవ్రంగా కలచివేసిందని సుధ అన్నారు. తన తల్లిని కోల్పోయి, కొన్ని విషయాలను పోగొట్టుకున్న తన జీవితానుభవాలకు, ఉదయ్ కిరణ్ పరిస్థితికి మధ్య పోలికలు ఉన్నాయని.."దేవుడు నాకు ఇచ్చిన బిడ్డేమో" అని అనిపించి, అతన్ని దత్తత తీసుకోవాలని నిర్ణయించుకున్నానని సుధ తెలిపారు. దత్తత ప్రక్రియ కోసం లాయర్ ద్వారా పేపర్లను సబ్మిట్ చేశామని, అఫిడవిట్ కూడా ఇచ్చామని, మరో మూడు, నాలుగు నెలల్లో కోర్టు నుండి ఆర్డర్ వస్తే దత్తత పూర్తవుతుందని ఆశించామని ఆమె వెల్లడించారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861